మాయిల్ - గత వారంలోజుల పై విశ్లేషణ
ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

మహబూబ్‌నగర్ fb.com/vaartha

Published from Mahabubnagar, Hyderabad, Vijayawada, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem,Srikakulam

15-7-2024 సోమవారం సంపుటి: 30 సంచిక: 166 పేజీలు: 10+4 వెల: 6.50

తెరుచుకున్న జగన్నాథుని రత్న భాండాగారం 3లో

నేపాల్ కొత్త ప్రధానిగా కెపి శర్మ ఓలి నియామకం 5లో



# ట్రంప్‌పై కాల్పులు

## చెవిని తాకి దూసుకెళ్లిన బుల్లెట్



ప్రచారంలో పేలిన అమెరి'గన్'

పెన్సిల్వేనియాలో దాడి అనంతరం అభివాదం చేస్తున్న ట్రంప్

**పెన్సిల్వేనియాలో ఎన్నికల ప్రచారం జరుపుతుండగా దాడి**

**తృటిలో తప్పిన ప్రాణాపాయం**

**దుండగుని కాల్చివేసిన భద్రతా సిబ్బంది**

**గాయపడిన మరో వ్యక్తి మృతి**

**అధ్యక్షుడు బైడెన్, ప్రధాని మోడీ సహా పలువురు ప్రపంచ నేతల దిగ్భ్రాంతి**

**ఘటనను ఖండించిన నాయకులు**

**పెన్సిల్వేనియా (యుఎస్ఎ), జులై14:** అమెరికా మాజీ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ర్యాలీలో కాల్పులు చోటుచేసుకున్నాయి. పెన్సిల్వేనియాలో ట్రంప్‌పై కాల్పులుజరిగాయి. ఈ ఘటనలో గాయపడిన ట్రంప్‌ని ఆసుపత్రికి తరలించారు. దుండుగడి కాల్పుల్లోట్రంప్ చెవికి గాయమైంది. ఈ కాల్పుల్లో ర్యాలీకి హాజరైన ఒక వ్యక్తిమరణించాడు.కాల్పులుజరిపిన దుండగుడిని భద్రతా బలగాలు హతమార్చాయి. ట్రంప్‌ప్రచారం నిర్వహిస్తుండగా దుండగుడు కాల్పులుజరిపాడు. దీనితో ఆయన ఒక్కసారిగా స్టేజిపైనుంచి కిందపడిపోయారు. భద్రతా సిబ్బంది వెంటనే ట్రంప్ చుట్టూ రక్షణగా చేరారు. మాజీ అధ్యక్షుడిని వేదికపైనుంచి దించివేసి ఆసుపత్రికి తరలించారు. ట్రంప్ సురక్షితంగానే ఉన్నట్లు భద్రతా అదికారులు తెలిపారు. ఈఘటనపై దర్యాప్తుచేపట్టినట్లు >>2

# పెన్షన్ల రికవరీ నిలిపివేత

## ఉత్తర్వులు జారీ చేసిన సిఎస్

**అనర్హులకు లబ్ధి, రికవరీలపై అసెంబ్లీలో చర్చించాకే నిర్ణయం**

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,జులై14:** సంక్షేమ పథకాల ద్వారా లబ్దిపొందుతున్న అనర్హులకు నోటీసులివ్వడంపై తెలంగాణ ప్రభుత్వం ఆదివారంనాడు స్పష్టతనిచ్చింది. సంక్షేమ పథకాలలో అనర్హులు లబ్ది పొందినట్లు ప్రభుత్వం దృష్టికి వచ్చిందని,త్వరలోనే అర్హులే లబ్ది పొందేలా స్పష్టమైన మార్గదర్శకాలు విడుదల చేస్తామని వెల్లడించింది. తదుపరి మార్గదర్శకాలు ఇచ్చే వరకు రికవరీ నోటీసులు ఇవ్వొద్దని తెలంగాణ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి అధికారులకు సూచించారు. అనర్హులకు లబ్ది,రికవరీలపై అసెంబ్లీ సమావేశాల్లో చర్చించాలని నిర్ణయించారని... అర్హులకు మాత్రమే సంక్షేమ పథకాలు అందేలా త్వరలో స్పష్టమైన మార్గదర్శకాలు విడుదల చేస్తామని జారీ చేసిన ఉత్తర్వుల్లో పేర్కొన్నారు తెలంగాణ సిఎస్ తెలిపారు. రాష్ట్రంలో దారిద్ర్యరేఖకు దిగువన ఉండే పేద కుటుంబాల వారికి అందాల్సిన ఆసరా పింఛన్లు దుర్వినియోగమవుతున్నట్లు రాష్ట్ర ప్రభుత్వం >>2

# కులవృత్తులకు గొడుగు పడతాం

## 'కాటమయ్య రక్షణ కవచం' ప్రారంభించిన సిఎం రేవంత్

**గౌడ కార్మికులకు పూర్తి భద్రత కల్పిస్తామని హామీ**

**తాటి, ఈత మొక్కలు విరివిగా నాటాలని సూచన**



ఆదివారం అబ్దుల్లాపూర్‌మెట్‌లో గీత కార్మికుడికి కిట్లు అందజేస్తున్న సిఎం రేవంత్. చిత్రంలో మంత్రులు

**అబ్దుల్లాపూర్‌మెట్, జులై 14 ప్రభాతవార్త:** కులవృత్తులను కాపాడేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం నిరంతరం కృషిచేస్తోందని... గౌడన్నల కుటుంబాలకు ప్రభుత్వం అండగా ఉంటుందని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. ముఖ్యమంత్రి ఆదివారం అబ్దుల్లాపూర్‌మెట్ మండలం లష్కర్‌గూడలో పర్యటించి కాటమయ్య రక్షణ కవచం పథకాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా >>2



# హైదరాబాద్‌లో కుండపోత

## కూలిన చెట్లు, కొట్టుకుపోయిన కార్లు

**మరో 5 రోజులు వానలే**

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,జులై14:** హైదరాబాద్ నగరంలో కుండపోత వర్షం బీభత్సం సృష్టించింది. ఆదివారం సాయంత్రం కురిసిన వర్షానికి నగరమంతా >>2

# త్వరలో మరో డిఎస్సీ

## 6 వేల పోస్టులతో నోటిఫికేషన్

**గత ప్రభుత్వం నోటిఫికేషన్లే ఇచ్చింది.. మేం నియామకాలు కూడా చేస్తున్నాం: డి. సిఎం భట్టి**



**హైదరాబాద్, జులై 14,ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రం తెచ్చుకొందే యువతకు ఉద్యోగాల కోసం, అధికారంలోకి రాగానే 16వేల ఉపాధ్యాయ ఖాళీలు ఉన్నట్లు గుర్తించాం ప్రస్తుతం 11062 టీచర్ల భర్తీకి నోటిఫికేషన్ ఇచ్చాం నిరుద్యోగులు బాగా ప్రిపేర్ కండి, పరీక్షలు బాగా రాయండి టీచర్ నియామక పరీక్షలు వాయిదా వేయమని డిమాండ్ చేయడం తగదు అని నిరుద్యోగులకు తెలంగాణ ఉపముఖ్యమంత్రి భటి విక్రమార్క హితవు చెప్పారు. గాంధీ భవన్‌లో విలేఖరులతో మాట్లాడుతూ త్వరలో ఆరువేల పోస్టుల భర్తీకి మరో డిఎస్‌సి కూడా వేస్తాం దీనివల్ల ఈ యేడు శిక్షణపొంది ఉత్తీర్ణులైన యువతకు కూడా పోటీ పడే అవకాశం లభిస్తుంది ఆయన తెలిపారు. తెలంగాణలో ఏర్పాటైన ఇందిరమ్మ ప్రభుత్వం నిరుద్యోగుల ఉపాధిపైనే పూర్తిగా దృష్టిని కేంద్రీకరించిందని ఇప్పటికే మూడు నెలలోనే 30వేల మందికి నియామక పత్రాలను అందించామని డిప్యూటీ సిఎం తెలిపారు. గత ప్రభుత్వం నోటిఫికేషన్‌లు >>2





న్యూఢిల్లీలో ఆదివారం నిర్వహించిన 'భారత్ ఒలింపిక్ అవేర్‌నెస్ రన్' దృశ్యం

# త్వరలో మరో డిఎస్సీ

>> విడుదలచేసేది పేపర్ లీకేజిలు చేసేది పేపర్ లీకేజీ అయిందని కూడా అదే ప్రభుత్వం బహిరగతం చేసినటుల నాటకాలు ఆడేది ఎందుకంటే నియామక ప్రక్రియ చేపట్టి నిరుద్యోగులకు ఉపాధి కల్పించడం ఆనాటి దొరల ప్రభుత్వంకు ఇష్టం లేకుండేది మాకు నిరుద్యోగులకు ఉపాధి కల్పించాలనే చిత్తశుద్ధి వుండటం వల్లే 16వేల ఉపాధ్యాయ పోస్టులు ఖాళీగా వున్నట్లు గుర్తించాం అని ఆయన వివరించారు. ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా ఉపాధ్యాయులను గత కెసిఆర్ ప్రభుత్వం నియమించలేదని దీనితో పేద విద్యార్థులు చదువుకోవడానికి ఇబ్బందులుపడుతున్నారని భట్టి ఆవేదన చెందారు.తెలంగాణలో ఉద్యోగాలు స్థానికులకే ఇవ్వడానికి కాంగ్రెస్ తెలంగాణ రాష్ట్రంఇచ్చిందని గుర్తుచేశారు. ఎన్నికల నోటిఫికేషన్ ముందు గత ప్రభుత్వం నియామకాలు చేయడం సాధ్యంకాదని కేవలం నిరుద్యోగులను మభ్యపెట్టి ఓట్లు వేయించుకోవడానికి డిఎస్‌సి నోటిఫికేషన్ వెలువరించిందిన ఆయన తెలిపారు. గత ప్రభుత్వం పది సంవత్సరాల పాలనలో గ్రూప్ వన్, గ్రూప్ 2 డిఎస్‌సి పరీక్షలు నిర్వహించకుండా నిరుద్యోగులను గాలికి వదిలి వేసిందని విక్రమార్క ఆరోపించారు. ఇందిరమ్మ రాజ్యం రాగానే మూడు నెలలలోనే 30వేల మందికి ఉద్యోగ నియామక పత్రాలు అందజేశాం అని మరో 13321 పోస్టుల ఉద్యోగనియామక ప్రక్రియ చివరి దశలో ఉందని ఇందులో గురుకుల పిఇటి,అసిస్టెంట్ ఇంజనీర్లు,జూనియర్‌లెక్చరర్లు, మెడికల్ ల్యాబ్ అసిస్టెంట్లు వంటిపోస్టులు ఉన్నాయని ఆయన తెలిపారు. జాబ్ క్యాలెండర్ విడుదల ప్రక్రియ వేగవంతం చేశాం అని ఆయన తెలిపారు. గత ప్రభుత్వం ఎన్నికల ముందుడిఎస్‌సి నోటిఫికేషన్‌విడుదల చేయగా 175527 మంది నిరుద్యోగులు దరఖాస్తుచేసుకున్నారని గత ప్రభుత్వంఐదేవేల ఖాళీలను భర్తీకి మాత్రమేనోటిఫికేషన్ ఇవ్వగా మేం వాటి సంఖ్యను11062కు పెంచామని గుర్తుచేశారు. తాజా నోటిఫికేషన్ ప్రకారం 2.79లక్ష మంది దరఖాస్తుచేసుకున్నారని రెండులక్షల ఐదువేల మంది హాల్‌టికెట్లు డౌన్ లోడ్ చేసుకున్నారని ఆయన గణాంకాలతో వివరించారు. మీకు ఏలాంటి ఇబ్బందులు కలగకుండా 24 గంటలు అందుబాటులో ఉండేలా గ్రీవెన్స్ సెల్ ఏర్పాటు చేశామని తెలిపారు. జూలై 18 నుంచి ఆగస్టు 5వరకు డిఎస్‌సి పరీక్షలు నిర్వహిస్తాం అని తెలిపారు. మా ప్రభుత్వం ఖాళీలు వెనువెంటనే భర్తీచేయాలని ప్రభుత్వపాఠశాల విద్యాబోధన మెరుగుపరచాలని అంకితభావంతో ఉన్నామని అన్నారు. ప్రభుత్వ విద్యబలోపేతంలో భాగంగా19వేల మందికిపైగా ఉపాధ్యాయులకు పదోన్నతులు కల్పించామని తెలిపారు. 34వేల మందిటీచర్లను ఏ చిన్న ఇబ్బంది లేకుండా బదిలీచేశాం అని భట్టీ స్వోత్కర్షలుచెప్పుకున్నారు. గత ప్రభుత్వం సిఎల్‌పినేతగా నేను పలుమార్లు డిమాండ్ చేస్తే ఒకేఒక్కనోటిఫికేషన్‌వేయగా అది కాస్తా పేపర్‌లీకేజితో రద్దు చేయబడింది అని ఆయన అన్నారు. మేం గ్రూప్ వన్ నోటిఫికేషన్ రీ షెడ్యూల్ చేయడంతో పోస్టులు పెరిగాయని 31382 మంది విద్యార్థులు మెయిన్స్‌కు ఎంపికైనారని ఆయన తెలిపారు.మెయిన్స్ పరీక్ష తేదిలు కూడా ఖరారు చేశాం అనితెలిపారు. గ్రూప్2 ఎగ్జాం గత ప్రభుత్వం మూడు సార్లు వాయిదా వేశారు 800పోస్టులకుగాను551943 మంది దరఖాస్తుచేసుకున్నారని తెలిపారు. గ్రూప్ 3 నియామక ప్రకనట 1380పోస్టులతో చేయగా 536477 మంది దరఖాస్తుచేసుకున్నారని ఆయన తెలిపారు. మా ప్రభుత్వం గ్రూప్ 3 కేటగిరిలో మూడు నియామక పరీక్షలు నిర్వహించేందుకు నవంబరు మాసం ఖరారుచేసిందని భట్టి విక్రమార్క తెలిపారు.తెలంగాణ బిడ్డల జీవితాల్లో వెలుగు చూడాలని వారు త్వరగా స్థిరపడాలని మా ప్రభుత్వం ఆశ మీరు మంచిగా చదివి ఉత్తీర్ణులై పేద విద్యార్థులకు పాఠాలు బోధించాలని ఆయన కోరారు.

## రికవరీ నిలిపివేత

>> గుర్తించింది. నిబంధనలకు విరుద్ధంగా ప్రభుత్వ ఉద్యోగులు,వారి కుటుంబ సభ్యులు,ప్రభుత్వ కుటంబ పింఛను పొందుతున్న వారు సైతం 'ఆసరా' పొందుతున్నట్లు వెల్లడైంది. దీనిపై ప్రభుత్వం విచారణకు ఆదేశించింది. విచారణలో బయటపడిన వారికి ఈ పింఛను రద్దు చేయడంతో పాటు గతంలో పొందిన రికవరీ చేయాలని ఆదేశించింది. అయితే, ఈ వ్యవహారంలో ప్రభుత్వంపై విమర్శలు వస్తున్న నేపథ్యంలో స్పష్టమైన మార్గదర్శకాలు విడుదల చేసే వరకు రికవరీ నోటీసులు ఇవ్వొద్దని సిఎస్ ఆదేశాలు జారీ చేశారు. కాగా, తెలంగాణలో అక్రమంగా రెండు పెన్షన్లు కలిగి ఉన్న వారి జాబితాను తీసుకుని వారి నుంచి పెన్షన్ల రికవరీ చేయాలని ప్రభుత్వం ఇటీవల నోటీసులు పంపింది. ఈ క్రమంలోనే దాసరి మల్లమ్మ అనే వృద్ధ మహిళ కూడా రెండు పెన్షన్లను పొందింది. దీంతో అక్రమంగా పొందిన రెండో పెన్షన్ డబ్బులు తిరిగి చెల్లించాలని నోటీసులు ఇచ్చారు. దీంతో ప్రతిపక్షాలు కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్ర స్థాయిలో విమర్శలు చేశారు. ఈ క్రమంలో దాసరి మల్లమ్మకు ఇచ్చిన నోటీసులపై మంత్రి సీతక్క క్లారిటీ ఇచ్చారు. దాసరి మల్లమ్మ కుమార్తె రాజేశ్వరి వైద్య ఆరోగ్య శాఖలో ఏఎన్ఎంగా పనిచేస్తూ... ఇటీవల మృతి చెందారు. దీంతో ఫ్యామిలి పెన్షన్ కింద దాసరి మల్లమ్మకు రూ.24,073 పెన్షన్ అందుతోందని మంత్రి పేర్కొన్నారు. మల్లమ్మ ఇద్దరు కుమారుల్లో ఒకరు ప్రభుత్వ ఉద్యోగం చేస్తుండగా, మరొకరు ప్రైవేటు ఉద్యోగం చేస్తున్నారన్నారు. కుమారుడితో పాటు సొంత పక్కా ఇంట్లో మల్లమ్మ నివసిస్తుందని, అలాగే,2014 నుంచి ఆసరా వృద్దాప్య పెన్షన్ కూడా ఆమె తీసుకుంటుంది. రూల్స్ ప్రకారం ఒకే వ్యక్తి రెండు పెన్షన్లు తీసుకోవడం నిబంధనలు అంగీకరించవని మంత్రి సీతక్క తెలిపారు. అక్రమంగా పెన్షన్లు పొందుతున్న వారిని గుర్తించి వారికి నోటీసులు ఇస్తున్నామని పేర్కొన్నారు. ఈ క్రమంలోనే రాష్ట్ర వ్యాప్తంగా వృద్దాప్య,ఫ్యామిలి పెన్షన్లను 1,826 మంది పొందుతున్నట్లు ట్రెజరీ శాఖ ఈ మధ్యనే గుర్తించి వారందరికీ రికవరీ నోటీసులు పంపింది. 2 పెన్షన్ పొందుతున్నట్లు గుర్తించిన వారికి నోటీసులు జారీ చేశామని ఇందులో భాగంగా దాసరి మల్లమ్మకు నోటీసులు వెళ్లాయని మంత్రి సీతక్క తెలిపారు. వాస్తవాలు ఈ రకంగా ఉంటే ప్రభుత్వం మీద బురద జల్లడమే పనిగా పెట్టుకున్న కొందరు ప్రభుత్వానికి దురుద్దేశాలను ఆపాదిస్తూ తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేస్తున్నారని మంత్రి పేర్కొన్నారు.

# ట్రంప్‌పై కాల్పులు

>> వెల్లడించారు. కాగా ముందస్తు ప్రణాళికతోనే దాడిజరిగిందని అనుమానాలున్నాయి. ముష్కరుడు దాడిచేయడానికి నక్కిన ఇంటిపైకి ఎక్కేందుకు నిచ్చెన ఉంది. ట్రంప్ వచ్చే సమయానికే ఆతడు పైకప్పు ఎక్కి సిద్ధంగా ఉన్నట్లు తెలుస్తోంది. దీనికితోడు సభాస్థలి గన్‌మెన్ పొజిషన్ తీసుకున్న ప్రదేశంనుంచి స్పష్టంగా కనిపిస్తోంది. ఈదాడికి పాల్పడిన నిందితుడి వయసు 20 ఏళ్లు. ఆతడిపేరు థామస్ మాథ్యూక్రూక్స్‌గా గుర్తించారు. స్థానికుడేనని అక్కడి నివాసితులు చెపుతున్నారు. దర్యాప్తు సంస్థలు నిందితుడి పేరు మాత్రం వెల్లడించలేదు. నిందితుడు ఏఆర్‌శ్రేణి సెమీ ఆటోమేటిక్ రైఫిల్‌తో ట్రంప్‌పై కాల్పులుజరిపాడు. ఆయుధం కూడా భద్రతా దళాలు స్వాధీనంచేసుకున్నాయి.
మరోవైపు ఎత్తయిన పొజిషన్‌లో సీక్రెట్ సర్వీస్ సిబ్బంది స్నిప్పర్ ష్పందించి ఆతడిపై ఎదురుదాడి చేసాడు. ఇందుకు సంబంధించిన విడియోఇ ంటర్నెట్‌లో వైరల్ అయింది. మరోవైపు గాయపడి కిందకు వంగిన ట్రంప్ పైకి లేవగానే నేనెప్పటికీ లొంగిపోను అని పిడిగిలి బిగించి నినాదంచేసారు. ట్రంప్‌పై కాల్పుల సంఘటనను హత్యాయత్నంగానే దర్యాప్తుచేపట్టారు. ఎఫ్‌బిఐ అధికారికంగా కూడా ప్రకటించింది. ట్రంప్‌పై దాడి జరగవచ్చన్న అనుమానంతోనే ఆయన సీక్రెట్ సర్వీస్ భద్రతను కొన్నాళ్లక్రితమే మరింత కట్టుదిట్టంచేసారు. ట్రంప్‌పై దాడిని అధ్యక్షుడు బైడెన్ తీవ్రంగా ఖండించారు. కాల్పులఘటనపై భద్రతా ఏజెన్సీలనుంచి వివరాలు అడిగి తెలుసుకున్నారు. అమెరికాలో హింసకు చోటులేదని అన్నారు. ట్రంప్‌తో అమెరికా అధ్య క్షుడు జోబైడెన్‌స్వయంగా మాట్లాడినట్లు శ్వేతసౌధం ప్రకటించింది. వారాంతంలో భాగంగా డెలావెర్‌లోని నివాసానికిబయలుదేరిన బైడెన్ తన ప్రయాణం రద్దుచేసుకున్నారని వివరించింది. వైట్‌హౌస్‌కు తిరిగొచ్చి నట్లుపేర్కొంది.కాల్పుల అనంతరపరిణామాలను అధ్యక్షుడుస్వయంగా పర్యవేక్షిస్తున్నట్లు సమాచారం. ట్రంప్‌పై కాల్పుల ఘటనను అమెరికా ఉపాధ్యక్షురాలు కమలా హారిస్ ఖండించారు. అమెరికాలో హింసకు తావులేదన్నారు. కాల్పుల్లో గాయపడిన ట్రంప్ త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఈ ఘటనలో తక్షణం స్పందించినయుఎస్ సీక్రెట్‌సర్వీస్ లోకల్ అథారిటీస్‌ను ఆమె అభినందించారు.

## ట్రంప్‌పై కాల్పులు జరిపిన దుండగుడి కాల్చివేత

**వాషింగ్టన్, జులై 14:** అమెరికా మాజీ అధ్యక్షుడు ట్రంప్‌పై హత్యాయత్నం యావత్‌ప్రపంచాన్ని ఉలిక్కిపడేలాచేసింది. ఆ దేశ రాజకీయ చరిత్రలో ఇదోమచ్చగా మిగిలిపోనున్నది. ఈ దుశ్చర్యకు పాల్పడిన వ్యక్తిని ఎఫ్‌బిఐ తాజాగా గుర్తించింది. ఆతడిని 20 ఏళ్ల థామస్ మాథ్యూక్రూక్స్‌గా ధృవీకరించారు. పెన్సిల్వేనియాలోని బెతెల్‌పార్క్ చెందిన వ్యక్తిగా తెలిపింది. ప్రభుత్వ ఓటింగ్ రికార్డులప్రకారం ఆతడు రిపబ్లికన్ పార్టీ మద్దతుదారుడిగా నమోదుచేసుకన్నాడు. కానీఆతడు 2021 సంవత్సరంలో 15 డాలర్లను డెమొక్రాట్లకు అనుబంధంగా పనిచేసే ప్రొగ్రెసివ్ టర్న్‌ఔట్‌ప్రాజెక్టుకు విరాళంగా ఇచ్చాడు. ప్రస్తుతంక్రూక్స్ ఇంటివద్ద భారీగా పోలీసులు మొహరించారు. ఆమార్గంలో ఎవరినీ రానీయడంలేదు. దుండగుడు క్రూక్స్‌కు సంబందించిన ఫోటోలో విడియోలుముందుగానే సామాజిక మాద్యమాల్లో వైరల్ అయ్యాయి. కొన్ని మీడియా సంస్థలుసైతం అనుమానితుడిగాపేర్కొంటూ ఆతడి ఫోటోలను ముందే ప్రసారం చేసాయి. మరోవైపు కాల్పులకు ముందు ఆతడు రికార్డుచేసినట్లుగా చెపుతున్న ఒక విడియోకూడా సామాజిక మాద్యమాల్లో చక్కర్లు కొడుతోంది. అందులో రిపబ్లికన్ పార్టీని ట్రంప్‌ను నేను ద్వేషిస్తున్నానని ఆతడు చెపుతున్నట్లుగా ఉంది. ట్రంప్‌ప్రసంగించడానికి ఏర్పాటుచేసిన వేదికకు 130 గజాల దూరం నుంచి దాడి జరిగినట్లు తెలుస్తోంది. ఓ తయారీ కేంద్రం పైకప్పున మాటువేసి ఈ కాల్పులకు తెగబడినట్లు స్పష్టం అవుతోంది. వెంటనే అప్రమత్తమైన సీక్రెట్ సర్వీస్ ఏజెంట్లు ఆతడిని మట్టుబెట్టారు. క్రూక్స్ 2022లో బెతెల్‌పార్క్ హైస్కూలు నుంచి గ్రాడ్యుయేట్ అయినట్లు స్థానిక మీడియా ప్రచురించింది. నేషనల్ మ్యాత్స్ అండ్ సైన్స్ ఇనీషియేటివ్‌నుంచి ఆతడు 500డాలర్లస్టార్ అవార్డుకూడా అందుకున్నట్లు తెలిపింది. స్కూలులో ఉండగా గణితంలో ఆతడు చురుగ్గా ఉండేవాడని సమాచారం. ఈఘటనపై పూర్తి విచారణ జరుపుతామని ఎఫ్‌బిఐ ప్రకటించింది. కొన్ని నెలల సమయం పట్టవచ్చని వెల్లడించింది. ఏదయినా సమాచారం ఉంటే తమతో పంచుకోవాలని ర్యాలీకి హాజరైనవారిని ఎఫ్‌బిఐ కోరింది.



థానేలో ఆదివారం కురిసిన భారీ వర్షాలకు పొంగిపొర్లుతున్న కాలువలు

## వారం - వర్జ్యం

తేది : 15-07-2024, సోమవారం,
శ్రీ క్రోధి నామ సంవత్సరం,
ఆషాఢమాసం, ఉత్తరాయనం,
గ్రీష్మ ఋతువు, శుక్లపక్షం,
నవమి రా.7.19,
స్వాతి రా.12.29
వర్జ్యం ఉ.4.15-6.01
దు.మ.12.48-1.40
2) మ.3.25-4.17
రాహుకాలం - ఉ.7.30-9.00

## వార్తాఫలం

**మేషం :** ఆర్థిక ఇబ్బందుల నుండి బయటపడతారు. రుణాలు తీరి ఊరట చెందుతారు.

**వృషభం :** పనులలో ఆటంకాలు ఎదురైన అధిగమిస్తారు. ఆరోగ్యం, వాహనాల విషయాలలో నిర్లక్ష్యం తగదు.

**మిథునం:** విద్యార్థులకు అనుకూల ఫలితాలు పొందుతారు. సంఘ సేవా కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొంటారు.

**కర్కాటకం:** కొత్త విషయాలు గ్రహిస్తారు. సంఘంలో పరపతి పెరుగుతుంది.

**సింహం:** నూతన వ్యక్తులు పరిచయమై సాయం అందిస్తారు. దీర్ఘ సమస్యల నుండి బయటపడతారు.

**కన్య :** దూరపు బంధువులను కలిసి ఉత్సాహంగా గడుపుతారు. వ్యవహారాలలో విజయం సాధిస్తారు.

**తుల :** ఆర్థిక పరిస్థితి అనుకూలంగా వుండును. ఆకస్మిక ప్రయాణాలు లాభిస్తాయి.

**వృశ్చికం:** ప్రయాణాలలో నూతన మిత్రుల పరిచయాలు. బంధువులతో ఏర్పడిన వివాదాలు పరిష్కరించుకొంటారు.

**ధనుస్సు:** ఇంటిలో శుభకార్యాల ప్రస్తావన వుంటుంది. ఆర్థిక పరిస్థితి మెరుగుపడుతుంది.

**మకరం:** పనుల్లో విజయం సాధిస్తారు. ఆప్తులను కలిసి ఆనందంగా గడుపుతారు.

**కుంభం:** పనుల్లో జాప్యం జరిగిన చివరికి పూర్తి చేస్తారు. ఆర్థిక పరిస్థితి కొంత అనుకూలంగా వుండును.

**మీనం :** ఆర్థిక లావాదేవీలు లాభిస్తాయి. ఆరోగ్య సమస్యల నుండి బయటపడతారు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

## హైదరాబాద్‌లో కుండపోత

>> జలమయమైంది. రోడ్లు,రహదారులు చెరువులను తలపించాయి. గాలివానకు పెదపెద్ద చెట్లు విరిగిపడ్డాయి. సిటీలోని పలు ప్రాంతాల్లో డ్రైనేజీ ఉప్పొంగింది. రోడ్లపై నీరు ప్రవహిస్తుండటంతో ట్రాఫిక్ అంతరాయం ఏర్పడి ఇబ్బందులు పడ్డారు. ట్రాఫిక్ క్లియర్ చేసేందుకు ట్రాఫిక్ పోలీసులు వర్షంలోనూ డ్యూటీలు చేశారు. కొన్ని చోట్ల షార్ట్ సర్క్యూట్ కారణంగా కరెంట్ అంతరాయం ఏర్పడింది. ముషీరాబాద్‌లో వరదల కారణంగా కారు చిక్కుకుపోవడంతో స్థానిక యువకులు కారు అద్దాలు పగులగొట్టి కారులో ఉన్నవారిని రక్షించారు. వరదలో కారు కొట్టుకుపోయింది. నగరంలో వర్ష ప్రభావ ప్రాంతాల్లో మున్సిపల్ శాఖ ముఖ్యకార్యదర్శి దానకిషోర్ పర్యటించారు. శేరిలింగంపల్లి,ఖైరతాబాద్‌తో పాటు వరద ప్రభావిత ప్రాంతాలైన దుర్గం చెరువు,నెక్టర్ గార్డెన్‌కు వెళ్లారు. జిహెచ్ఎంసీ కమిషనర్ ఆమ్రపాలి,జలమండలి ఉన్నతాధికారులతో ఫోన్‌లో మాట్లాడి క్షేత్ర స్థాయిలో పరిస్థితుల్ని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ సెక్రటరీ దాన కిషోర్ మాట్లాడుతూ భారీ వర్షం నేపథ్యంలో జిహెచ్ఎంసీ,జలమండలి అధికారులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఉన్నతాధికారులు ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉంటూ క్షేత్ర స్థాయిలో పరిస్థితులు తెలుసుకోవాలన్నారు. కాగా,తెలంగాణ రాష్ట్రంలో ఐదు రోజుల పాటు వర్షాలు కురుస్తాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం అధికారులు హెచ్చరించారు. నైరుతి రుతుపవనాల విస్తరణకు తోడు,ద్రోణి ప్రభావంతో రాష్ట్ర వ్యాప్తంగా ఐదు రోజుల పాటు వర్షాలు కురుస్తాయని చెప్పారు. జూలై 18 వరకు వర్షాలకు చాన్స్ ఉందని చెప్పారు. కొన్ని జిల్లాల్లో భారీ వర్షాలు కురిసే వకాశం ఉందన్నారు. తెలంగాణ వ్యాప్తంగా సోమవారం భారీ నుంచి అతి భారీ వర్షాలు కురుస్తాయని భారత వాతావరణ శాఖ(ఐఎండి తెలంగాణలోని పలు జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్ జారీ చేసింది. గురువారం వరకు భారీ వర్షాలు కురుస్తాయని వాతావరన శాఖ తెలిపింది. గంటకు 30 నుంచి 40 కి.మీ. వేగంతో ఈదురు గాలులు వీస్తాయన్నారు. ఉరుములు,మెరుపులకు తోడు పిడిగులు పడే చాన్స్ ఉందని అప్రమత్తంగా ఉండాలని,పొలం పనులకు వెళ్లేవారు చెట్ల కింద ఉండకూడదని సూచించారు. ఐఎండి తెలిపిన ప్రకారం భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం,సూర్యపేట, మహబూబాబాద్ జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్ జారీ చేయబడింది. ఆదిలాబాద్,కుమురం భీమ్ ఆసిఫాబాద్,మంచిర్యాల, నిర్మల్,నిజామాబాద్,పెద్దపల్లి,జయశంకర్ భూపాలపల్లి, ములుగు, నల్లగొండ,వరంగల్,హన్మకొండ,జనగాం,సిద్దిపేట, సంగారెడ్డి,మెదక్,కామారెడ్డి జిల్లాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని ఎల్లో అలర్ట్ ప్రకటించారు.ఇదిలా ఉండగా,

# కులవృత్తులకు గొడుగు పడతాం

>> ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్ అధికారంలోకి వస్తేనే బలహీనవర్గాల గౌరవం పెరుగుతుందని గౌడన్నలు ప్రచారం చేసినట్లు తెలిపారు. కులవృత్తిలో భాగంగా తాటిచెట్లు ఎక్కే సమయంలో గౌడకార్మికులు ఎంతోమంది ప్రమాదాలకు గురై ప్రాణాలు కోల్పోయారని తెలిపారు. అలాంటి ప్రమాదాలను నివారించడం కోసమే కాటమయ్య రక్షణ కవచాలను అందిస్తున్నట్లు వివరించారు. ప్రభుత్వ భూములు, రోడ్లవెంట తాటి, ఈతచెట్లను పెంచేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. ఈమేరకు వనమహోత్సవంలో తాటి, ఈత మొక్కలను నాటేందుకు చర్యలు చేపట్టాలని మంత్రి జూపల్లికి, చెరువుగట్లపై మొక్కలు నాటాలని మంత్రి శ్రీధర్‌బాబుకు సూచించారు. కులవృత్తులపై ఆధారపడి జీవనం సాగిస్తున్న సోదరులు పిల్లలను ఉన్నతాధికారులుగా తీర్చిదిద్దాలన్నారు. బలహీనవర్గాలు పాలకులుగా మారాలంటే చదువు ఒక్కటే చక్కని మార్గమని, చట్టాలు రూపొందించే స్థాయికి పిల్లలను తీర్చిదిద్దాలన్నారు. తెలంగాణ అభివృద్ధి ఎజెండాగా కాంగ్రెస్ ప్రభుత్వం పాలన కొనసాగిస్తోందన్నారు. రంగారెడ్డి జిల్లాకు మహర్ధశ రాబోతోందని, ఎల్.బి.నగర్ నుంచి హయత్‌నగర్ వరకు మెట్రో పొడిగింపు పనులు త్వరలోనే ప్రారంభం అవుతాయన్నారు. ఫార్మా కంపెనీల కోసం సేకరించిన భూమిలో యూనివర్సిటీలు, మెడికల్ టూరిజం, పరిశ్రమల ఏర్పాటుకు ప్రణాళికలు రూపొందిస్తున్నట్లు వివరించారు. న్యూయార్క్ నగరంతో పోటీపడేలా మహేశ్వరంలో అద్భుతమైన నగరాన్ని నిర్మిస్తున్నట్లు తెలిపారు. ఊటికంటే చక్కనైనా రాచకొండ ప్రాంతాన్ని ఫిల్మ్ ఇండస్ట్రీకి అనువుగా మార్చబోతున్నట్లు తెలిపారు.

**అచ్చోసిన ఆంబోతుల్లా మాట్లాడుతున్నారు...**

ఓడిపోయి ఫాహౌజ్‌లో ఉన్నవాల్లు అచ్చోసిన ఆంబోతుల్లా మాట్లాడుతున్నారని రేవంత్‌రెడ్డి సీఎం కేసీఆర్‌ను ఉద్దేశించి మండిపడ్డారు. కాంగ్రెస్ పని అయిపోయింది అన్న వాళ్లు ఇప్పుడు వారివైపు ఎంతమంది ఉన్నారన్న విషయంపై స్పష్టత తెచ్చుకోవాలని ఎద్దేవ చేశారు. టీఆర్ఎస్, బీజేపీ నాయకులు సోయి తెచ్చుకుని మాట్లాడాలన్నారు. తెలంగాణకు ఔటర్‌రింగురోడ్డు, ఫార్మా ఇండస్ట్రీ, అంతర్జాతీయ విమానాశ్రయం తీసుకువచ్చింది కాంగ్రెస్ పార్టీయేనన్న విషయాన్ని విస్మరించరాదన్నారు. తెలంగాణలో అభివృద్ధి కోసమే బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నారని వివరించారు. టీఆర్ఎస్ అధినేత, ఆయన బంధుగణం కాంగ్రెస్ ప్రభుత్వాన్ని కూలగొట్టాలన్న కుట్రలు చేస్తుంటే వారి ఎమ్మెల్యేలు ప్రభుత్వానికి మద్ధతుగా నిలబడ్డారని తెలిపారు. పదేళ్లుగా రాష్ట్రంలో అధికారంలో ఉన్న బీఆర్ఎస్ పాలకులు రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చారని..తాము ఒక్కొక్కటిగావాటిని సరిదిద్దుకుంటూ వస్తున్నామని వివరించారు.

**సమస్యలపై చర్చించి వాటిని పరిష్కరించుకోవాలి**

డీఎస్సీ పరీక్షల నిర్వహణ, వాయిదాపై రెండురకాల ఆందోళనలు కొనసాగుతున్నాయని రేవంత్‌రెడ్డి అన్నారు. గతంలో ఇచ్చిన నోటిఫికేషన్ ప్రకారం డీఎస్సీ పరీక్షల నిర్వహణకు ప్రభుత్వం సుముఖంగా ఉండగా... కొంత మంది పరీక్షలను వాయిదా వేయాలని ఆందోళనలు చేస్తున్నారని తెలిపారు. పరీక్షలను వాయిదా వేయాలని ఆందోళన చేస్తున్న వారు మంత్రుల వద్దకు వచ్చి చర్చిస్తే ఫలితం ఉంటుందన్నారు. అలా కాకుండా ఆందోళన చేయడం ద్వారా ఉపయోగం లేదన్నారు. ఆందోళన చేస్తున్న వారివెనుక ఎవరున్నారు. ఎందుకు చేయిస్తున్నారనే విషయాలను తెలుసుకోవాలన్నారు. సీఎం సమావేశంలో ఆయనను కలవడానికి మధ్యాహ్న భోజన కార్మికుల ప్రతినిధులు రాగా... వారితో ఆయన మాట్లాడారు. ఎంపీ, ఎమ్మెల్యేలు సమస్యలను తెలుసుకుని వాటిపై నివేదిక ఇస్తారని తెలిపారు. ఇదిలా ఉండగా... ముఖ్యమంత్రి కార్యక్రమం నేపథ్యంలో పోలీసులు సీపీఐ, టీఆర్ఎస్వీ నాయకులను ముందస్తు అరెస్టులు చేయడం గమనార్హం.

**వనం అంతరించిపోతోంది... తాటి, ఈతమొక్కలను పెంచాలి: పొన్నం ప్రభాకర్**

తాను గీతకార్మికుడిగా ఇదే వృత్తినుంచి వచ్చానని, ముఖ్యమంత్రి చేతుల మీదుగా కాటమయ్య రక్షణ కవచం కార్యక్రమాన్ని రూపొందించడం సంతోషంగా ఉందని మంత్రి పొన్న ప్రభాకర్ అన్నారు. గీత కార్మికులు ప్రమాదాలకు లోనై చనిపోవడం, అంగవైకల్యానికి గురికావడం వారి కుటుంబాలను అస్తవ్యస్తం చేస్తుందన్నారు. ప్రభుత్వం కుల వృత్తులకు ఎంతో ప్రాధాన్యం ఇస్తుందన్నారు. ప్రమాద వశాత్తు చనిపోయిన గీతకార్మికుల కుటుంబాలకు ఇచ్చే ఎక్స్‌గ్రేషియ బకాయిలు 7 కోట్లను వెంటనే విడుదల చేయాలని ముఖ్యమంత్రిని కోరారు.
గీత కార్మిక సొసైటీల ఏర్పాటుకోసం గ్రామాల్లో 5 ఎకరాలను కేటాయించేలా చూడాలన్నారు. పట్టణాలు, హైవేలు, మున్సిపాలిటీలలో కల్లుకేఫ్, బార్‌లు ఏర్పాటుకు అనుమతులు ఇవ్వాలన్నారు. కులగణన కోసం అసెంబ్లీలో తీర్మాణ చేశామని, అందుకోసం 150 కోట్లు కేటాయించినట్లు వివరించారు. కార్యక్రమంలో స్పీకర్ గడ్డం ప్రసాద్, మంత్రులు శ్రీధర్‌బాబు, జూపల్లి కృష్ణారావు, భువనగిరి ఎంపీ చామల కిరణ్‌కుమార్‌రెడ్డి, ఎమ్మెల్సీలు పట్నం మహేందర్‌రెడ్డి, ఏవిఎన్‌రెడ్డి, యగ్గెమల్లేష్, బుగ్గారపు దయానంద్ తదితరులు పాల్గొన్నారు.

THE GOVERNMENT OF BODOLAND
Results of 14/07/2024
M.R.P. ₹.10/-

DrawDate on:14/07/24

NAGARAJA SERIES Dr No:2
1st Prize Rs.5000/- NA 770254
2nd Prize Rs.1000000/- 963218
3rd Prize Rs.7000/- 36513
4th Prize Rs.3500/-
22038 56585 62183 70380 73367
77025 81432 94556 95160 96761
5th Prize Rs.200/-
0291 1667 3486 4384 4651
4799 5080 5178 5383 9541
6th Prize Rs.100/-
0149 1142 1852 2450 3190
4065 5776 5842 7887 8077
7th Prize Rs.50/-
043 176 200 312 425
596 636 777 831 980
8st Prize Rs.100000/- 770254
9st Prize Rs. 50000/- 70254
10st Prize Rs. 30000/- 0254
11st Prize Rs. 1000/- 254
12st Prize Rs. 100/- 54
13st Prize Rs. 10/- 4

SINGAM SERIES Dr No:2
1st Prize Rs.5000/- SL 402005
2nd Prize Rs.1000000/- 517336
3rd Prize Rs.7000/- 53414
4th Prize Rs.3500/-
38783 43656 45576 59927 62790
65380 71965 73232 95492 96761
5th Prize Rs.200/-
1066 1118 3186 4275 5944
6011 6061 9055 9243 9493
6th Prize Rs.100/-
0081 1313 4171 5513 6792
7128 7461 8602 8996 9461
7th Prize Rs.50/-
049 121 285 312 474
534 677 701 885 953
8st Prize Rs.100000/- 402005
9st Prize Rs. 50000/- 02005
10st Prize Rs. 30000/- 2005
11st Prize Rs. 1000/- 005
12st Prize Rs. 100/- 05
13st Prize Rs. 10/- 5

DrawDate on:14/07/24

KUIL SERIES Dr No:2
1st Prize Rs.5000/- LE 317832
2nd Prize Rs.1000000/- 751187
3rd Prize Rs.7000/- 46112
4th Prize Rs.3500/-
02600 06974 16780 17816 26658
33391 54243 63036 67429 86024
5th Prize Rs.200/-
1105 1998 2463 2552 2734
4604 4817 7404 7726 8473
6th Prize Rs.100/-
1909 3654 5763 5767 6336
6350 6452 8063 9212 9967
7th Prize Rs.50/-
047 160 242 351 477
563 655 733 850 936
8st Prize Rs.100000/- 317832
9st Prize Rs. 50000/- 17832
10st Prize Rs. 30000/- 7832
11st Prize Rs. 1000/- 832
12st Prize Rs. 100/- 32
13st Prize Rs. 10/- 2

ROSA SERIES Dr No:2
1st Prize Rs.5000/- TE 449655
2nd Prize Rs.1000000/- 864854
3rd Prize Rs.7000/- 77677
4th Prize Rs.3500/-
11323 15760 23293 36802 39406
48965 50557 62745 70496 73878
5th Prize Rs.200/-
0740 1290 2325 4349 5002
5080 7125 7203 8232 9608
6th Prize Rs.100/-
0291 2590 4126 4752 5905
7026 7380 8063 8910 9868
7th Prize Rs.50/-
013 147 298 333 464
526 665 728 898 945
8st Prize Rs.100000/- 449655
9st Prize Rs. 50000/- 49655
10st Prize Rs. 30000/- 9655
11st Prize Rs. 1000/- 655
12st Prize Rs. 100/- 55
13st Prize Rs. 10/- 5

DrawDate on:14/07/24

DEAR SERIES Dr No:2
1st Prize Rs.5000/- AL 396300
2nd Prize Rs.1000000/- 627198
3rd Prize Rs.7000/- 58591
4th Prize Rs.3500/-
19267 27881 28451 30016 31979
35636 41087 52378 82755 98895
5th Prize Rs.200/-
0391 2405 2505 2732 3650
5647 7117 7477 7869 8055
6th Prize Rs.100/-
0461 0479 1132 2323 3674
5768 6893 7209 7809 8130
7th Prize Rs.50/-
035 185 215 356 498
538 675 738 842 925
8st Prize Rs.100000/- 396300
9st Prize Rs. 50000/- 96300
10st Prize Rs. 30000/- 6300
11st Prize Rs. 1000/- 300
12st Prize Rs. 100/- 00
13st Prize Rs. 10/- 0

ABBLE SERIES Dr No:2
1st Prize Rs.5000/- GG 770973
2nd Prize Rs.1000000/- 435306
3rd Prize Rs.7000/- 69170
4th Prize Rs.3500/-
10120 13164 19921 22817 32677
38412 58939 65610 90399 90806
5th Prize Rs.200/-
0679 1991 2322 4803 5449
5653 6018 6598 7258 7650
6th Prize Rs.100/-
0698 0742 1204 1776 3144
5963 6740 7475 8395 9895
7th Prize Rs.50/-
070 187 231 370 471
527 659 719 893 938
8st Prize Rs.100000/- 770973
9st Prize Rs. 50000/- 70973
10st Prize Rs. 30000/- 0973
11st Prize Rs. 1000/- 973
12st Prize Rs. 100/- 73
13st Prize Rs. 10/- 3

THE GOVERNMENT OF BODOLAND
Results of 14/07/2024
M.R.P. ₹.2/-

DrawDate on:14/07/24

THANGAM SERIES Dr No:2
1st Prize Rs.100000/- 316382
2nd Prize Rs.7000/- 74761
3rd Prize Rs.3500/-
05649 23015 29363 36154 57287
86386 89048 92386 92621 96450
4th Prize Rs.200/-
0701 0830 1072 1365 1439
2936 5177 5619 5943 7028
5th Prize Rs.100/-
0899 2075 2130 3892 4767
4837 5392 7449 8448 8888
6th Prize Rs.50/-
035 167 259 311 447
548 660 733 836 979

NALLANERAM SERIES Dr No:2
1st Prize Rs.100000/- 984828
2nd Prize Rs.7000/- 50023
3rd Prize Rs.3500/-
15097 32242 39052 51269 52190
53001 71939 84752 95872 99261
4th Prize Rs.200/-
0683 1135 2249 3364 3808
3911 5214 6594 7904 8757
5th Prize Rs.100/-
1588 4616 4640 6037 6445
6543 7876 9284 9377 9793
6th Prize Rs.50/-
085 118 237 307 498
593 619 706 821 910

DrawDate on:14/07/24

KUMARAN SERIES Dr No:2
1st Prize Rs.100000/- 544481
2nd Prize Rs.7000/- 57435
3rd Prize Rs.3500/-
03087 03693 11193 25658 29033
45166 45453 70920 84349 84368
4th Prize Rs.200/-
1913 1949 3727 4192 4902
5303 5461 6741 8382 9932
5th Prize Rs.100/-
0256 0732 1888 3951 4119
4276 5074 5729 9224 9801
6th Prize Rs.50/-
075 116 277 357 480
573 618 704 865 990

VISHNU SERIES Dr No:2
1st Prize Rs.100000/- 168519
2nd Prize Rs.7000/- 42949
3rd Prize Rs.3500/-
04123 19084 27152 37260 40784
69611 74472 78393 83169 88610
4th Prize Rs.200/-
0591 0672 2095 2588 2806
3777 4271 4318 6966 7164
5th Prize Rs.100/-
0655 1782 2148 2557 3574
3978 5153 5220 6761 9604
6th Prize Rs.50/-
047 131 294 328 422
511 691 779 847 979

DrawDate on:14/07/24

SWARNALAXMI SERIES Dr No:2
1st Prize Rs.100000/- 454260
2nd Prize Rs.7000/- 65991
3rd Prize Rs.3500/-
19523 21313 21800 32918 43353
54960 76470 87213 87833 98590
4th Prize Rs.200/-
1255 1913 5226 5354 6057
6197 7687 7819 8145 9942
5th Prize Rs.100/-
0215 1177 1680 1848 3832
4349 4926 5076 5887 9712
6th Prize Rs.50/-
064 188 244 315 405
538 645 777 869 970

LION SERIES Dr No:2
1st Prize Rs.100000/- 386975
2nd Prize Rs.7000/- 42923
3rd Prize Rs.3500/-
18403 29622 31884 42297 53644
64707 75159 86396 97312 97749
4th Prize Rs.200/-
0192 0404 2637 3308 3403
3925 3955 6923 7867 8515
5th Prize Rs.100/-
1242 3311 3559 3645 4021
4861 5144 6291 7425 9186
6th Prize Rs.50/-
044 182 205 395 412
543 699 758 809 950

# తెరుచుకున్న జగన్నాథుని రత్నభాండాగార్

## మధ్యాహ్నం 1.28 గంటలకు తెరిచిన ప్రత్యేక కమిటీ

## సొమ్మసిల్లి పడిపోయిన పూరీ ఎస్పీ

## జీర్ణావస్థకు చేరిన బాక్సుల స్థానంలో కొత్తవి ఏర్పాటు

## పొద్దుపోవడంతో లెక్కింపును నిలిపివేసిన కమిటీ బృందం



**పూరి, జులై 14:** జగన్నాథ రథయాత్ర అనంతరం పూరిలో ఇపుడు రత్న భాండాగారంపైనే దేశం నలుమూలల ప్రజలు ఆసక్తితో చూస్తున్నారు. అధికారుల బృందం ఎట్టకేలకు ఆదివారం మధ్యాహ్నం 1.28 గంటలకు భాండాగారాన్ని తెరిచింది. రత్నభాండాగారం తెరవనున్న క్రమంలో ఉదయాన్నే శ్రీక్షేత్రంలోప్రత్యేక పూజలు నిర్వహించారు. గుండిచా మందిరానికివెళ్లి జగన్నాథుడి అనుమతులు తీసుకున్నారు. లోకనాథ ఆలయానికి చేరుకుని అక్కడ పూజలుచేసారు. ఆజ్ఞమాల తీసుకుని శ్రీచక్రం అంటే ఖజానా గదివద్దకు చేరారు. అంతకుముందు శ్రీచక్రానికి రక్షణగా ఉన్న విమలాదేవి, మహాలక్షిన సన్నిధిలో పూజలు నిర్వహించారు. ఆ తల్లుల అనుమతిలోర త్నభాండాగారం తెరిచారు. గదిలో సర్పాలు ఉన్నాయన్న అనుమానంతో ముందు జాగ్రత్తచర్యలుగా స్నేక్ హెల్ప్‌లైన్, 40 మందితో కూడి ఒడిఆర్ఎఫ్ బృందాలను ఆలయం వెలుపల సిద్ధంచేసారు. రత్నభాండాగారంపై ఒడిశా ప్రభుత్వం నియమించిన కమిటీ ఛైర్మన్‌జస్టిస్ బిశ్వనాథ్ రథ్, ఆకమిటీ సభ్యుడు సిబికె మహంతి, ఆలయ పాలనాధికారి అరవిందపాడి, పూరీజిల్లా కలెక్టర్ సిద్ధార్థ శంకర్ స్వైన్, పురావస్తుశాఖ ఇంజనీర్ ఎస్సీ పాల్,పూరీ రాజప్రతినిధితోపాటు ఐదుగురు ఆలయ సేవాయత్‌లు రత్నభాండాగారంలోపలికి వెళ్లారు. కాగా మధ్యాహ్నం 1.28 గంటలకు రహస్యగది తలుపులు తెరిచారు. అయితే సాయంత్రం చీకటి పడుతుండటంతో భాండాగారంలో లెక్కింపు, పరిశీలన కార్యక్రమాలను నిలిపివేసి బృందాలు వెనక్కి వచ్చేసాయి. తిరిగి మళ్లీ లెక్కింపు, తరలింపునకు ప్రత్యేక తేదీ ప్రకటిస్తామని ఈ కమిటీప్రతినిధులు వెల్లడించారు. సంపద ఉన్న పెట్టెలు జీర్ణావస్థకు చేరితే వాటిని మార్చేందుకు 15 చెక్కపెట్టెలను కూడా సిద్ధంచేసారు. వాటిలో ఆరింటిని రహస్యగదివద్దకు ఆదివారం ఉదయమే తరలించారు. శ్రీక్షేత్రంలో జగన్నాథుడికి నిత్యం 119 మూలికాసేవలు జరుగుతాయి. వీటిని నిర్ణీత వేళల్లో సేవాయత్‌లు చేస్తారు. సేవలకు అంతరాయం లేకుండా భాండాగారం తెరిచేందుకు అధికారులు ముందే ఏర్పాట్లుచేసారు. రత్నభాండాగారం సంపదను మరోచోటికి తరలించి పూర్తి పటిష్టమైన భద్రతమధ్యనే లెక్కిస్తారని తెలుస్తోంది. ఆభరణాల లెక్కింపు తదితరప్రక్రియనంతా ఒడిశా ప్రభుత్వం డిజిటైజేషన్‌చేస్తోంది. ప్రస్తుతం పూరీలో రథయాత్ర ఉన్నందున 19వరకూ జగన్నాథ, బలభద్ర, సుభద్రలు ఆలయం వెలుపలే ఉంటారు. అందువల్ల లెక్కింపునకు ఎన్నిరోజులు పడుతుందనేది అధికారులు చెప్పలేకపోతున్నారు. 11 మందితోకూడిన ప్రత్యేకబృందం కొత్తగా తయారుచేసిన బాక్స్‌ల్లో వాటిని తరలించినట్లు ఆలయం చీఫ్ అరబింద పథే వెల్లడించారు. లోపలి ఛాంబర్ తెరిచే ఉంటుందని, పూర్తిప్రక్రియ ముగించేందుకు తేదీలుప్రకటిస్తామన్నారు. పొద్దుపోవడంతో ఆదివారం నగల విలువ లెక్కింపును అధికారులు నిలిపివేసారు.

పూరీ జగన్నాథుడి రత్నభాండాగారాన్ని 1978లో లెక్కించారు. ఆనాడు లెక్కింపు పూర్తిచేయడానికి 70 రోజులుపట్టింది. అప్పట్లో కొన్నింటిని వదిలేయడంతో లెక్కలపై సందేహాలు వెల్లువెత్తాయి. హైకోర్టులో దాఖలైన వ్యాజ్యంపై విచారణచేసినన్యాయస్థానం భాండాగారం తెరిచి సంపద లెక్కించాలని ఆదేశించింది. సుప్రీంకోర్టు కూడా దీన్ని సమర్థించింది. రహస్య గదులు జీర్ణావస్థకు చేరి వర్షపునీరు లీకై గోడలు బీటలు వారుతునానయి. వాటిని మరమ్మతులు చేయాలని 2018లోనే కోర్టులు పురావస్తుశాఖకు ఆదేశాలిచ్చాయి. మళ్లీ 2019 ఏప్రిల్ ఆరోతేదీ నవీన్ సర్కారు 13 మంది అధ్యయనసంఘం తలుపులు తెరిచేందుకువెళితే రహస్యగది తాళం చెవి కనిపించలేదు. దీనితో ఆనాడు వెనక్కి వచ్చేసారు. రెండో తాళం చెవి పూరి కలెక్టరేట్ ట్రెజరీలో ఉన్నట్లుగుర్తించారు. అయితే బిజెపి అధికారంలోకి వచ్చాక రత్నభాండాగారం తెరిపిస్తామని బిజెపి ప్రచారం చేసుకుంది. విశ్రాంత న్యాయమూర్తి జస్టిస్ విశ్వనాథ్‌రథ్ అధ్యక్షతన 16 మందితో కమిటీవేసింది.

### సొమ్మసిల్లి పడిపోయిన ఎస్పీ

పూరి జగన్నాథుని రత్నభాండాగారం తలుపులు మధ్యాహ్నం తెరుచుకోగానే అక్కడి బృందంలో ఉన్న పూరి జిల్లా ఎస్పీ పినాక్‌మిశ్రా గదిలో సొమ్మసిల్లిపడిపోయారు. దానితో ఆయన్ను ఆలయ పరిసరాల్లో ఏర్పాటుచేసిన వైద్యశిబిరానికి తరలించారు. డాక్టర్ సిబికె మహంతి ఆయనకు చికిత్స అందిస్తున్నారు. ఎస్పీ ఆరోగ్యపరిస్థితికి సంబంధించిన వివరాలు తెలియాల్సి ఉంది. కేరళలోని పద్మనాభ ఆలయం తరహాలోనే రత్నభాండాగారానికి కాలసర్పాలు కాపలా ఉంటాయన్న ప్రచారంపై అధికారులు కూడా పాములు పట్టే ప్రత్యేక బృందాలను కూడా సిద్ధంచేసారు.



## ఇంటర్నేషనల్ చెస్ చాంపియన్‌షిప్‌లో రజత పతకం గెలిచిన రాజారిత్విక్

### అతడు మనవాడు కావడం ఆనందంగా ఉంది: ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి స్పెషల్ ట్వీట్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరా బాద్, జులై 14:** తెలంగాణకు చెందిన రాజారిత్విక్ ఇంటర్నేషనల్ చెస్ చాంపియన్‌షిప్‌లో రజత పతకం గెలిచాడు. ఈ నేపథ్యంలో రాజా రిత్విక్‌కు అభినందనలు తెలియజేస్తూ సిఎం రేవంత్‌రెడ్డి స్పెషల్ ట్వీట్ చేశారు. ఫ్రాన్స్‌లో జరుగుతున్న ఇంటర్నేషనల్ చెస్ టోర్నమెంట్‌లో రిత్విక్ సిల్వర్ మెడల్ సాధించారని ఓ ప్రముఖ డిజిటల్ మీడియా ప్రచురించిన కథనాన్ని ట్విట్టర్‌లో పోస్ట్ చేసిన రేవంత్‌రెడ్డి పలు కీలక వ్యాఖ్యలు చేశారు. ఫ్రాన్స్‌లో జరిగిన లాప్లాగ్నే ఇంటర్నేషనల్ చెస్ ఛాంపియన్‌షిప్‌లో తొమ్మిది రౌండ్లలో ఏడు పాయింట్లు సాధించి రజత పతకాన్ని గెలుపొందిన రాజరిత్విక్ మన స్వంత యువ చెస్ స్టార్ అవ్వడం ఆనందంగా ఉందన్నారు. గ్రాండ్‌మాస్టర్ రాజా రిత్విక్ పెద్దపల్లి జిల్లా మంథనికి చెందినవారు. అతను టోర్నీలో అజేయదంగా నిలిచాడు. ఛాంపియన్‌షిప్ టైటిల్‌ను కేవలం ఆఫ్ పాయింట్‌తో కోల్పోయాడు. కాగా, అతడు ఇక ముందు మరింతగా రాణించాలని కోరుకుంటూ,.. అతని ముందున్న ప్రయాణంలో అన్నివిధాల సహాయ సహకారాలు అంది స్తామని హామీ ఇస్తున్నానని సిఎం ఎక్స్ వేదికగా వెల్లడించారు.

# గ్రూప్స్, డిఎస్సీ అభ్యర్థులు, నిరుద్యోగుల సమస్యలు పరిష్కరించండి

## ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి మాజీమంత్రి హరీశ్‌రావు బహిరంగ లేఖ



**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జులై 14:** గ్రూప్స్, డిఎస్సీ అభ్యర్థులు, నిరుద్యోగుల సమస్యలు పరిష్కరించాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి మాజీమంత్రి హరీశ్‌రావు ఆదివారం బహిరంగ లేఖ రాశారు. గత కొన్ని రోజులుగా రాష్ట్రంలో గ్రూప్స్, డిఎస్సీ అభ్యర్థులు, నిరుద్యోగులు వారి న్యాయమైన డిమాండ్ల సాధించుకు నేందుకు రోడ్ల మీదకు వచ్చి నిరసనలు తెలియజేస్తుంటే, ప్రభుత్వానికి చీమకుట్టి నట్లయినా లేకపోవడం శోచనీయ మన్నారు. పెద్ద మనసుతో వారి సమస్యలు పరిష్కారం చూపాల్సింది పోయి, రెచ్చగొట్టే విధంగా వ్యాఖ్యలు చేయడం దుర్మార్గం అన్నారు. గ్రూప్1 మెయిన్స్‌కు 1:100, గ్రూప్ 2, గ్రూప్3 పోస్టుల సంఖ్య పెంపుతో పాటు డిఎస్సీని మూడు నెలల పాటు వాయిదా వేయాలని తన లేఖలో పేర్కొన్నారు. ఎన్నికల ప్రచార సమయలో హామీలు ఇచ్చి, అధికారంలోకి వచ్చాక మాట తప్పడం వల్లనే నిరుద్యోగుల పోరాటం మొదలైందన్న విషయాన్ని మీరు ఇప్పటికైనా గుర్తించుకోవాలని హరీశ్‌రావు సూచించారు. తమవి కొత్త డిమాండ్లు కావని, కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో చెప్పినవే అన్నారు. రాహుల్‌గాంధీ సహా ఇతర కాంగ్రెస్ నాయకులు గ్రంథాలయాలకు, కోచింగ్ సెంటర్లకు వచ్చి ఇచ్చిన హామీలే అని గుర్తు చేశారు. అభ్యర్థులు, నిరుద్యోగులు నెత్తి నోరు కొట్టుకుంటుంటే ప్రభుత్వం ఎందుకు పరిష్కారం దిశగా ఆలోచన చేయడం లేదని మండిపడ్డారు.

సిఎం, మంత్రులు, అధికారం యంత్రాంగం మొత్తం ఉద్యోగ సమస్యల పరిష్కారం కోసం పోరాటం చేస్తున్న విద్యార్థులను సంఘ విద్రోహ శక్తులుగా చిత్రకరించే ప్రయత్నం చేస్తుండటం దౌర్భాగ్యం అని మండిపడ్డారు. ఓయు సహా అభ్యర్థులు ఎక్కువగా ఉండే ప్రాంతాల్లో పోలీసు బలగాలను మోహరించడం, ఇనుపకంచెలు వేయడం, మందస్తు అరెస్టులు చేయడం, ఎక్కడిక్కడ నిర్బంధించడం వంటి చర్యలు అప్రజాస్వామికం అన్నారు. నిరుద్యోగుల బాధలను ప్రపంచానికి చూపించే జర్నలిస్టులను సైతం బెదిరించడం, అరెస్టులు చేయడం, వారిపై దాడులు చేయడం హేయమైన చర్యగా హరీశ్‌రావు అభివర్ణించారు. గతంలో బిఆర్ఎస్ ప్రభుత్వం ఉన్నప్పుడు 503 ఉద్యోగాల భర్తీ కోసం గ్రూప్ 1 నోటిఫికేషన్ ఇచ్చిందన్నారు. మీరు వాటికి మరో 60 ఉద్యోగాలు చేర్చి మొత్తం 563 ఉద్యోగాలతో కొత్త నోటిఫికేషన్ వేశారని, అభ్యర్థులు పెద్ద సంఖ్యలో దరఖాస్తు చేసుకున్నారని గుర్తు చేశారు. ఈ పరిస్థితిని దృష్టిలో పెట్టుకుని మెయిన్స్‌కు 1:50 నిష్పత్తిలో కాకుండా 1:100 నిష్పత్తిలో అభ్యర్థులను అనుమతించాలని కోరారు. గతంలో వైఎస్ రాజశేఖర్‌రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు గ్రూప్1 మెయిన్స్ పరీక్షకు 1:100 నిష్పత్తిలో ఎంపిక చేశారు. ఇటీవల ఆంధ్రప్రదేశ్‌లో నిర్వహించిన గ్రూప్2 నోటిఫికేషన్‌లో 1:15గా పేర్కొన్నప్పటికీ తదనంతరం అభ్యర్థుల కోరిక మేరకు 1:100 నిష్పత్తిలో మెయిన్స్‌కి ఎంపిక చేశారని గుర్తు చేశారు. గ్రూప్2కు 2వేల ఉద్యోగాలు, గ్రూప్3కి 3వేల ఉద్యోగాలు అదనంగా కలుపుతామని ఇచ్చిన మాటను నిలుపుకోవాల్సిన బాధ్యత రేవంత్ ప్రభుత్వం మీద ఉందన్నారు. జీవో 46 ద్వారా ఏర్పడ్డ సమస్యలను పరిష్కరించి నిరుద్యోగులకు న్యాయం చేయాలని కోరుతున్నామన్నారు.

## నేడు కెసిఆర్ పిటిషన్‌పై విచారణ చేపట్టనున్న సుప్రీంకోర్టు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జులై 14:** విద్యుత్ కొనుగోలు వ్యవహారంలో విచారణ కమిషన్ ఏర్పాటు అక్రమమని, దానిని రద్దు చేయాలని పెట్టుకున్న పిటీషన్‌ను తెలంగాణ హైకోర్టు కొట్టివేయడంతో బిఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు సుప్రీంకోర్టును ఆశ్రయించారు. ఆ పిటిషన్ విచారణ జులై 15(సోమవారం)న జరుగనున్నది. ప్రధాన న్యాయమూర్తి డివై చంద్రచూడ్, న్యాయమూర్తులు జెబి పార్థివాలా, మనోజ్ మిశ్రాతో కూడిన ధర్మాసనం సోమవారం కేసు విచారణ చేపట్టనున్నది. తెలంగాణ ప్రభుత్వం ఏర్పాటు చేసిన విచారణ కమిషన్ అక్రమమని ప్రకటించాలని కోరుతూ మాజీ సిఎం కెసిఆర్ పిటిషన్ దాఖలు చేశారు. తెలంగాణకు చత్తీస్‌గఢ్ నుంచి విద్యుత్‌ను కొనుగోలు చేయడం, మణుగురులో భద్రాద్రి థర్మల్ పవర్ ప్లాంట్ నిర్మాణం, దామరచర్లలో యాదగిరి థర్మల్ ప్లాంట్ నిర్మించడం వంటి విషయాలలో విచారణ చేపట్టేందుకు తెలంగాణ ప్రభుత్వం ఏర్పాటు చేసిన విచారణ కమిషన్ సరైనది కాదని ఆయన తన పిటీషన్‌లో పేర్కొన్నారు.

## ఎన్పీడిసిఎల్‌లో కొత్తగా అసెట్ మ్యాపింగ్ ట్రాపింగ్ : సిఎండి వరుణ్‌రెడ్డి

**హైదరాబాద్, జులై 14, ప్రభాతవార్త :** వినియోగదారులకు మరింత మెరుగైన, నాణ్యమైన విద్యుత్‌ను అందించేందుకు ఉత్తర తెలంగాణ విద్యుత్ పంపిణీ సంస్థ (ఎన్పీడీసీఎల్) పరిధిలో కొత్త సాంకేతిక పద్దతులకు శ్రీకారం చుట్టినట్లు ఆ సంస్థ సిఎండి కె వరుణ్‌రెడ్డి వెల్లడించారు. ఇందులో భాగంగా అసెట్ మ్యాపింగ్ ట్రాకింగ్ సిస్టంను ప్రారంభించినట్లు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ మ్యాపింగ్ వల్ల 33కెవి, 11 కెవి స్థంభాలకు యూనిక్ పోల్ నెంబరు ప్రక్రియను మొదలు పెట్టామని, ఇందువల్ల పోల్ వారీగా పెట్రోలింగ్ సులభంగా చేపట్టవచ్చన్నారు. వాటి నిర్వహణను కూడా ట్రాక్ చేసే వీలుంటుందని చెప్పారు. అలాగే ట్రాన్స్‌ఫర్మర్ల వైఫల్యాలను కూడా ట్రాక్ చేసుకునే సౌలభ్యం ఉందన్నారు. ఇందులో బాగంగా ఇప్పటి వరకూ తమ సంస్థ పరిధిలో దాదాపు 1,826 ఫీడర్లకు నంబరింగ్, డిజిటలైజేషన్, ప్రి మాన్సూన్ ఇన్స్పెక్షన్ పూర్తి చేయడం జరిగిందని పేర్కొన్నారు.

## అరుణాచలగిరి ప్రదక్షిణకు ఆర్టీసీ ప్రత్యేక బస్సులు

**హైదరాబాద్, జులై 14, ప్రభాతవార్త :** తమిళనాడులోని అరుణాచలేశ్వరుడి గిరి ప్రదక్షిణ చేయాలనుకునే భక్తులకు శుభవార్త. గురుపౌర్ణమి సందర్భంగా భక్తుల సౌకర్యార్థం తెలంగాణలోని హైదరాబాద్, ఆదిలాబాద్, నిజామాబాద్, మెదక్, నల్లగొండ, వరంగల్, కరీంనగర్, ఖమ్మం, మహబూబ్‌నగర్ తదితర ప్రాంతాల నుంచి ప్రత్యేక బస్సులను టీజీఆర్టీసీ ఏర్పాటు చేసింది. ఈనెల 21న గురుపౌర్ణమి కాగా 19 వ తేదీ నుంచి 22వ తేదీ వరకు ఈ ప్రత్యేక బస్సులను సంస్థ నడుపుతోంది. ఈ ప్యాకేజీలో కాణిపాక వరసిద్ధి వినాయకస్వామితోపాటు శ్రీపురంలోని గోల్డెన్ టెంపుల్‌ను సందర్శించే సౌకర్యాన్ని కల్పించడం జరిగింది. అరుణాచల గిరి ప్రదక్షిణ ప్యాకేజీ బుకింగ్ కోసం టీజీఆర్టీసీ వెబ్‌సైట్‌ను సందర్శించాలని సంస్థ విడుదల చేసిన ప్రకటనలో పేర్కొంది.

# గ్రూప్-2, 3 పరీక్షలను నెల రోజులు వాయిదా వేయాలి

## నిరుద్యోగుల అరెస్టు సరైంది కాదు : ఎస్ఎఫ్ఐ, డివైఎఫ్ఐ

**హైదరాబాద్, జులై 14, ప్రభాతవార్త :** రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే ప్రకటించిన గ్రూప్-2, 3 పరీక్షలను వాయిదా వేయాలని భారత విద్యార్థి ఫెడరేషన్(ఎస్ఎఫ్ఐ), భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య(డివైఎఫ్ఐ) తెలంగాణ రాష్ట్ర కమిటీలు డిమాండ్ చేశాయి. పరీక్షలను వాయిదా వేయాలని ఆందోళన చేస్తున్న నిరుద్యోగులను అరెస్టు చేయడం సరైన చర్య కాదని ఎస్ఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షులు ఆర్ఎల్ మూర్తి, రాష్ట్ర కార్యదర్శి టి నాగరాజు, డివైఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షులు కోట రమేష్, రాష్ట్ర కార్యదర్శి వెంకటేష్ అన్నారు. రాష్ట్రంలో గ్రూప్-2, 3 పరీక్షలను వాయిదా వేయాలని నిరుద్యోగులు ఆందోళన చేస్తున్నారని వారిపట్ల ప్రభుత్వం సానుకూలంగా వ్యవహరించాలని.. వారితో చర్చించి ప్రభుత్వం సరైన నిర్ణయం తీసుకోవాలని డిమాండ్ చేశారు. డీఎస్సీ పరీక్షలను ఈ నెల 18 నుంచి ఆగస్టు 5 వరకు నిర్వహించనున్నారని.. ఇప్పటికే ఇందుకు సంబంధించిన హాల్ టికెట్లు జారీ అయ్యాయని గుర్తు చేశారు. గ్రూప్-2, గ్రూప్-3 పరీక్షలను రాసే అభ్యర్థుల్లో డీఎస్సీ అభ్యర్థులు కూడా ఎక్కువగా ఉన్నారని ఆగస్టు 5 వరకు డీఎస్సీ పరీక్షలు రాసి.. వెంటనే ఆగస్టు 7,8 తేదిల్లోనే గ్రూప్-2 పరీక్షలకి హాజరు కావడమంటే కష్టంగా ఉంటుందని .. పరీక్షలకి సిద్ధం కావడానికి సమయం లేదని అన్నారు. ఈ నేపథ్యంలోనే గ్రూప్-2, గ్రూప్-3 పరీక్షలను నెల రోజులపాటు వాయిదా వేయాలని ఎస్ఎఫ్ఐ, డివైఎఫ్ఐ నాయకులు డిమాండ్ చేశారు. డిఎస్సీ సిలబస్ వేరు.. గ్రూప్స్ సిలబస్ వేరు కాబట్టి కాబట్టి ప్రభుత్వం ఈ సున్నితమైన సమస్యపై అభ్యర్థులతో చర్చించి సానుకూలంగా పరిష్కారం చేయాలని డిమాండ్ చేశారు. సమస్యను పరిష్కారం చేయాలని ఆందోళన చేస్తున్న నిరుద్యోగులను అరెస్టు చేయడం సరైంది కాదన్నారు. గత ప్రభుత్వం జారీ చేసిన గ్రూప్-1 పోస్టుల కంటే అదనంగా 63 పోస్టులను పెంచి మళ్లీ గ్రూప్-1 నిర్వహించిన రాష్ట్ర ప్రభుత్వం గ్రూప్-2, గ్రూప్-3లలో పోస్టులను పెంచే ఆలోచనను పరిశీలించి రాష్ట్రంలో పోటీ పరీక్షలను నిర్వహించాలన్నారు. అరెస్టు చేసిన నిరుద్యోగులను విడుదల చేయాలని, గ్రూప్స్ పరీక్షలను నెల రోజులు వాయిదా వేయాలని ఎస్ఎఫ్ఐ, డివైఎఫ్ఐ నాయకులు డిమాండ్ చేశారు.

# మరో రూ.2 వేల కోట్ల అప్పు!

## ఆర్బీఐకి ఆర్థిక శాఖచే బాండ్ల జారీ

## రూ.32 వేల కోట్లకు చేరిన కొత్త సర్కార్ అప్పు

## గత ప్రభుత్వ అప్పుల కోసం రూ.38 వేల కోట్లు చెల్లింపు

**హైదరాబాద్, జులై 14, ప్రభాతవార్త :** తెలంగాణ సర్కార్‌పై అప్పుల భారం పెరుగుతోంది. పాత ప్రభుత్వ హయంలో చేసిన అప్పులకు ఇప్పుడు వస్తున్న కిస్తీలు, వాటి వడ్డీలను చెల్లించాల్సి వస్తోంది. ఇదే సమయంలో ఖజానా నిర్వహణ కోసం ప్రస్తుత సర్కార్ కొత్తగా మరిన్ని అప్పులు చేయాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఇటీవలే 2 వేల కోట్ల రూపాయల మేర రుణం చేసిన ప్రభుత్వం తాజాగా మరో 2 వేల రూపాయలను తీసుకోనుంది. ఇందులో భాగంగా ఈ నెల 16వ తేదీన మరో 2 వేల కోట్ల రూపాయల అప్పులను తీసుకోవడానికి రాష్ట్ర ఆర్థిక శాఖ ఏర్పాట్లు చేసింది. ఇందుకు ఆర్థిక శాఖ ప్రభుత్వ బాండ్లను రిజర్వ్ బ్యాంక్‌కు జారీ చేసింది. ఇందులో 1.000 కోట్ల రూపాయల విలువైన బాండ్లను 12 ఏండ్ల కాలానికి, మరో 1,000 కోట్ల రూపాయల విలువైన బాండ్లను 16 సంవత్సరాల కాలానికి ఈ నెల 16వ తేదీన రిజర్వ్ బ్యాంక్ బహిరంగ మార్కెట్‌లో వేలం వేయనుంది. దీంతో కాంగ్రెస్ సర్కార్ బాధ్యతలు చేపట్టినప్పటి నుండి ఈ 2 వేల కోట్ల రూపాయలతో కలిపి ఇప్పటి వరకూ చేసిన అప్పులు 32 వేల కోట్ల రూపాయలకు చేరనున్నాయి. మరోపక్క ప్రభుత్వం ఇప్పటికే తీసుకుంటున్న రుణాలకు అదనంగా వివిధ కార్పొరేషన్ల ద్వారా మరింత అప్పులను సేకరించాలని నిర్ణయించింది. ఈ నేపథ్యంలోనే తెలంగాణ ఇండస్ట్రియల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ కార్పొరేషన్ ద్వారా 5 వేలు నుండి 10 వేల కోట్ల రూపాయల వరకూ రుణాలు సేకరించాలని ఆర్థిక శాఖ ఇప్పటికే టెండర్లన అహ్వానించి, వాటిని ఫైనల్ చేసే పనిలో నిమగ్నమైంది. ప్రస్తుత 2024-25 ఆర్థిక సంవత్సరంలో మొత్తం అప్పు 59,625.21 కోట్ల రూపాయల మేర తీసుకోనున్నట్లు రాష్ట్ర ప్రభుత్వం ఓటాన్ అకౌంట్ బడ్జెట్ అంచనాల్లో వెల్లడించింది. ఇదే సమయంలో గత బిఆర్ఎస్ ప్రభుత్వం చేసిన అప్పుల భారం ఇప్పుడు కాంగ్రెస్ సర్కార్‌కు భరించాల్సి వస్తోంది. అప్పుడు చేసిన అప్పుల కిస్తీలు, వాటికి వడ్డీల చెల్లింపులు ప్రస్తుత ప్రభుత్వ హయం నుండి ప్రారంభం కావడంతో రాష్ట్ర ఖజనాకు పెద్ద భారంగా తయారైంది. ప్రస్తుత రాష్ట్ర ప్రభుత్వం కొత్త అప్పులు చేస్తున్నా, పాత అప్పుల కోసం క్రమం తప్పకుండా చెల్లించేందుకే ఎక్కువ ఖర్చు చేయాల్సి వస్తోంది. ఆర్థిక శాఖ అధికారవర్గాల వివరాల ప్రకారం రిజర్వు బ్యాంకు నుంచి రాష్ట్ర ప్రభుత్వం ఇప్పుడు తీసుకుంటున్న రుణాల కంటే గత బిఆర్ఎస్ ప్రభుత్వ హయంలో తీసుకున్న అప్పుల అసలు, వాటికి వడ్డీల కోసం అధిక మొత్తంలో చెల్లించాల్సి వస్తోంది. గత ఏడాది డిసెంబరుల కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుండి ఈ ఏడాది గత నెల 17వ తేదీ వరకూ పాత అప్పుల అసలు, వడ్డీ చెల్లింపుల కోసం చేసిన ఖర్చు ఎక్కువగా ఉంది. ఈ ఆరున్నర నెల కాలంలో పాత అప్పులు, వడ్డీల చెల్లింపు కోసం 38,040 కోట్ల రూపాయలను ప్రస్తుత ప్రభుత్వం చెల్లించింది. ఇదే సమయంలో కొత్తగా తీసుకున్న అప్పు 25,118 కోట్ల రూపాయలుగా తేలింది. మొత్తంగా పాత, కొత్త అప్పులు వెరసి రాష్ట్ర ప్రభుత్వంపై రుణ భారం క్రమేపీ పెరుగుతోంది.

# కేంద్ర పథకాలతో ఎక్కువ నిధులు

**హైదరాబాద్, జులై 14, ప్రభాతవార్త:** తెలంగాణలో కేంద్రం అమలు చేస్తున్న ప్రాయోజిత పథకాలను అమలు చేయడం ద్వారా ఎక్కువ నిధులను రాబట్టాలనే ప్లాన్‌లో రాష్ట్ర సర్కార్ ప్రయత్నాలు చేస్తోంది. ఇందుకు అనుగుణంగా కేంద్రం నుండి వీలైనన్ని గ్రాంట్లు రాష్ట్రానికి అందేలా ఆర్థిక శాఖ ప్రణాళికలు రూపొందిస్తున్నట్లు తెలిసింది. ఇప్పటి వరకూ కేంద్ర ప్రాయోజిత పథకాను రాష్ట్రంలో సక్రమంగా అమలు చేయకపోవడంతో పాటు, వాటికి రాష్ట్ర వాటాగా కేటాయించాల్సిన నిధులు జత చేయకపోవడంతో పలు సందర్భాలో కేంద్ర నిధులు మంజూరు కావడం లేదు. దీన్ని దృష్టిలో ఉంచుకుని ఇక నుండి అటువంటి నిర్లక్ష్యం జరగకుండా సకాలంలో కేంద్ర నిధులకు రాష్ట్ర మ్యాచింగ్ గ్రాంట్లు కలిపి ప్రాయోజిత పథకాల నిధులు సకాలంలో విడుదలయ్యేలా చర్యలు తీసుకోనుంది.

ఇందుకు కేంద్రం సింగిల్ నోడలన ఏజెన్సీ ద్వారా సిస్టమ్ ఆఫ్ ఇంటిగ్రేటెడ్ క్విక్ ట్రాన్స్‌ఫర్ విధానాన్ని తీసుకొచ్చింది. ఇందులో కేంద్ర, రాష్ట్ర ఆర్థిక శాఖలు, రిజర్వ్ బ్యాంక్‌కు చెందిన ఈ కుబేర్ వ్యవస్థలు కలిసి పనిచేయనున్నాయి. ఆయా ప్రాయోజిత పథకలను అమలు చేసే కేంద్ర శాఖలతో పాటు, రాష్ట్ర శాఖలు ప్రత్యేక ఖతాలను తెరచి వాటి ద్వారా లావాదేవీలు నిర్వహిస్తాయి. ఈ విధానం అమలు కోసం రాష్ట్రంలో ఖజానా శాఖలో ప్రత్యేక యూనిట్‌ను ఏర్పాటు చేశారు. కేంద్ర ప్రాయోజిత పథకాల నిధుల పర్యవేక్షణ కోసం అకౌంట్ రెండరింగ్ యూనిట్‌ను కూడా అందుబాటులోకి తెచ్చారు.

## సినీ తారలపై అసభ్యకర వ్యాఖ్యలు

### ఐదు యూట్యూబ్ చానళ్లు రద్దు చేయించిన 'మా'

**హైదరాబాద్, జులై 14, ప్రభాతవార్త:** సినీ తారలపై అసభ్యకర వ్యాఖ్యలు చేస్తూ, వారి కుటుంబ, వ్యక్తిగత విషయాలపై దుష్ప్రచారం చేస్తున్న ఐదు యూ ట్యూబ్ ఛానళ్లపై చర్యలు తీసుకున్నట్లు మూవీ ఆర్టిస్ట్స్ అసోసియేషన్ అధ్యక్షుడు మంచు విష్ణువర్ధన్ వెల్లడించారు. ఈ మేరకు ఒక ప్రకటనలో నటీనటులపై అసభ్యంగా కామెంట్లతో మనశిక క్షోభకు గురిచేస్తున్న ఐదు యూ ట్యూబ్ ఛానళ్లను రద్దు చేయించినట్లు చెప్పారు. వీటిలో జస్ట్ వాచ్ బీబీసీ, ట్రోల్స్ రాజా, బచిన లలిత్, హైదరాబాద్ కుర్రాడు, ఎక్స్‌వైజెడ్ఎడిటెజెడ్007 యూ ట్యూబ్ ఛానళ్లు ఉన్నాయి. వీటిపై యూ ట్యూబ్ సంస్థకు మూవీ అర్టిస్ట్స్ అసోసియేషన్ లేఖ రాసింది. సినీ తారలపై అభ్యంతరకరంగా ప్రచారం చేస్తున్న యూ ట్యూబ్ చానల్స్ వైఖరిపై ఆ లేఖలో వివరించారు.

కాగా నటీ నటులపై అసభ్యకర, అశ్లీల వీడియోలు చేస్తున్న యూ ట్యూబర్లకు మంచు విష్ణువర్ధన్ వార్నింగ్ ఇచ్చి రెండు రోజులు కాకముందే చర్యలు తీసుకున్నారు. యూ ట్యూబర్లు నటీ నటులు, వారి కుటుంబీకులపై పెట్టిన వీడియోలు, పోస్టులను 48 గంటల్లో తొలగించాలని రెండు రోజుల క్రితం హెచ్చరించారు. అలా తొలగించని పక్షంలో అటువంటి యూ ట్యూబర్లపై క్రిమినల్ కేసులు పెట్టి వాటిని మూసివేయిస్తామని స్పష్టం చేసినా, దానిపై స్పందించక పోవడంతో పూర్తిగా రద్దు చేయించినట్లు వెల్లడించారు.

# మేడిగడ్డ ఆర్థిక లోటుపాట్లపై పిసి ఘోష్ దృష్టి

## సబ్‌కాంట్రాక్టర్లు అంతా గత ప్రభుత్వం ఆశ్రితులే

**హైదరాబాద్, జులై 14, ప్రభాతవార్త:** కాళేశ్వరం లిఫ్ట్ ఇరిగేషన్ పథకంలో చోటు చేసుకున్న ఆర్థికపరమైన లోటుపాట్లను విచారణ చేయడానికి జస్టిస్ పిసి ఘోస్ దృష్టి సారించింది. సాంకేతికపరమైన అంశాలపై దాదాపు విచారణపూర్తి అయింది. విద్యుత్ వినియోగం వంటి అంశంపై విద్యుత్‌శాఖ అధికారి రఘు, సాంకేతిక ఆర్థిక లోపాలపై వివరాలు తెలుపాలని ఇప్పటికే వెదిర శ్రీరాంకు జస్టిస్ ఘోష్ సమన్ చేశారు. కాగ్, విజిలెన్స్ నివేదిక ఆధారంగా ఆర్థికపరమైన అంశాలపై విచారణ చేయనుంది. గతంలో బాధ్యతలు నిర్వర్తించిన వారందరి నుంచి పూర్తి వివరాలు తీసుకున్న తరువాత తదుపరిచర్యలు చేపట్టాని కమీషన్ యోచిస్తున్నదని తెలిసింది. కాళేశ్వరం స్కీంలోని మేడిగడ్డ, అన్నారం సుందిళ్ళ ఆనకట్టలపై జస్టిస్ పిసి ఘోష్ కమీషన్ విచారణ కొనసాగుతోంది. మూడు బ్యారేజిల్లో లోపాలకు సంబంధించిన అంశాలపై కమీషన్ తొలుత ఇంజనీర్లతో, కాంట్రాక్టర్లతో, విజిల్‌బ్లోయర్స్ వాగ్మూలంను అఫిడవిట్‌ల రూపంలో తీసుకొంది. సాంకేతిక అంశాలపైఐ



కమీషన్‌కు సహకరించేందుకు ఏర్పాటు చేసిన నిపుణుల కమిటీ ఇప్పటికే వాటిని అధ్యయనం చేసి నివేదికనుకూడా సిద్ధపరిచే పనిలో నిమగ్నమైనట్లు తెలిసింది. కొన్ని సాంకేతిక విషయాలు చట్టపరమైన లొసుగులు లేకుండా వివరించడానికి జస్టిస్ మరింత పూర్తి సమాచారంతో వివరణ ఇవ్వాలని కూడా కోరినట్లు తెలిసింది. మూడు ఆనకట్టలకు అత్యంత ప్రధాన వెన్నెముక పంపుహౌజ్‌లు వాటి నిర్మాణం కొనసాగిత తీరును ఇంజనీర్లను నిర్మాణ సంస్థల ప్రతినిధులను కమిషన్ విచారణచేసింది. అఫిడవిట్ల రూపంలో వాటి సమాచారంకూడా ఇవ్వాలనికోరారు. జాతీయ ఆనకట్టల భద్రత ప్రాధికార సంస్థ నిపుణుల కమిటి ఇచ్చిన మధ్యంతర నివేదిక విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఇచ్చిన మధ్యంతర నివేదకి పరిశీలించారు. తుది నివేదిక ఇవ్వాలని కూడా న్యాయవిచారణ కమీషన్‌కోరింది. అఫిడవిట్ల ఆధారంగా సాక్ష్యాలు నమోదు బహిరంగ విచారణకు కూడా సిద్ధం అవుతున్నారు. కాగ్ వంటి ఆర్థికపరమైన అంశాలు జస్టిస్ దృష్టిసారించనున్నారు. కాస్ట్‌బెనిఫిట్ రేషియో ఇప్పటికే ప్రాజెక్టు లాభరహిత తెల్లఏనుగులా చూపుతున్నది. మరోవైపు పబ్లిక్ రంగసంస్థలో బాహుబలి మోటార్లు తయారించినా అందులో మతలబు వుందని విమర్శలు వస్తుండటంతో ఆదిశగా కూడా జస్టిస్ విచారణఅడుగులు వేసే అవకాశం ఉంది. నీటిపారుదల అకౌంట్స్ వర్క్స్ అండ్ అకౌంట్ అధికారులను కూడా విచారించి వారి నుంచి అఫిడవిట్ల రూపంలో వాగ్మూలంసేకరిస్తున్నది. ఇక మూడు ఆనకట్టల నిర్మాణంలో పాల్గొన్న సబ్‌కాంట్రాక్టర్లు అనేక మంది గత అధికార పార్టీకి చెందిన ఆశ్రితులుగా ఉన్నవారే అని కొంత మంది విజిల్‌బ్లోయర్స్ వెల్లడించారు, ఆ సబ్‌కాంట్రాక్టర్ల అకౌంట్లు కూడా ఇతర లావాదేవిలు కూడా లోతుగా పరిశీలించేందుకు ఘోష్ సన్నద్ధం అవుతున్నారు.

## అధికారంలోకి రాకముందు ఒకలా, వచ్చాక మరోలా వ్యవహరిస్తోన్న కాంగ్రెస్

### బిజెపి ఎమ్మెల్యే పాయల్ శంకర్

**హైదరాబాద్, జులై 14, ప్రభాతవార్త:** కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాకముందు ఒక విధంగా ఇప్పుడు మరొక విధంగా వ్యవహరిస్తోందని బిజెపి ఎమ్మెల్యే పాయల్ శంకర్ మండిపడ్డారు. ఆదివారం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. పారీన ఫిరాయిస్తే సభ్యత్వం రద్దు చేస్తామని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ చెప్పారని, ఇప్పుడు ఏ విధంగా బిఆర్ఎస్ ఎమ్మెల్యేలను చేర్చుకుంటున్నారని ప్రశ్నించారు. బిఆర్ఎస్ ఎమ్మెల్యేలు రాజీనామా చేయకుండా ఎలా చేర్చుకుంటున్నారన్నారు. ప్రభుత్వ ఉద్యోగాల కోసంన పరీక్షలు రాయని వారి కూడా ధర్నాలు చేస్తున్నారంటూ సిఎం రేవంత్‌రెడ్డి వ్యాఖ్యానించడం సరైంది కాదన్నారు. పిసిసి అధ్యక్షుడిగా ఉన్నప్పుడు మీరు నిరుద్యోగులకు మద్దతు ఇచ్చారు కదా, అప్పుడు మీరు పరీక్షలు రాశారా? అంటూ ప్రశ్నించారు. నిరుద్యోగులకు ప్రతిపక్ష పార్టీలు మద్దతు ఇస్తే తప్పేమిటన్నారు. వారి సమస్యలు ఎమిటో వారితోనే మాట్లాడి పరిష్కరించాలి. కెసిఆర్ మాదిరి అహంకారంగా రాష్ట్రప్రభుత్వం ప్రవర్తిస్తే మాజీ ముఖ్యమంత్రికి పట్టిన గతే రేవంత్‌రెడ్డికి పడుతుందని అన్నారు. కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి, కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్‌కుమార్‌పై ఎంపి చామల కిరణ్‌కుమార్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలను ఖండించారు.

వార్త

కొంత మంది గొప్పవారుగా పుడతారు.
కొంత మంది గొప్పతనాన్ని సాధిస్తారు.

-షేక్‌స్పియర్

# ట్రంప్‌పై కాల్పులు..


కాల్పుల మోతతో మరోసారి అగ్రరాజ్యం అమెరికా వణికిపోయింది. సాక్షాత్తూ అమెరికా మాజీ అధ్యక్షుడు డొనాల్డ్‌ట్రంప్‌పైనే ఈ కాల్పులు జరిగాయి. రాజకీయ కుట్రలోభాగమా?లేక ఆగంతకుల దుశ్చర్యలా? సొంతపార్టీలోనే చాపకింద నీరులా అమలు చేసిన వ్యూహమా అనేది పక్కనపెడితే ముప్పిరిగొంటున్న సందేహాలకు ఇప్పటికిప్పుడు అమెరికా నిఘా వేగులవద్ద కూడా సమాచారంలేదు. అగ్రరాజ్యంలో తుపాకీ సంస్కృతి పేట్రేగిపోతున్నదనడానికి ట్రంప్‌పై జరిగిన కాల్పులు ప్రత్యక్ష ఉదాహరణ. పైగా కాల్పులకు తెగబడింది 24ఏళ్ల కుర్రాడు. పెన్సిల్వేనియాలోని బట్లర్‌లో జరిగిన ఎన్నికల ర్యాలీలో ప్రసంగిస్తున్న సమయంలోనే వేదికకు ఎదురుగా ఉన్న భవనం పైనుంచి గురిపెట్టి ఆగంతకుడు కాల్పులు జరిపాడు. అయితే సీక్రెట్ సర్వీస్ ఆపరేషన్‌లో దుండగుడు హతం అయ్యాడు. అసలు అధ్యక్ష ఎన్నికల్లోనే ఈ కాల్పుల ఘటనలు ఎందుకు వస్తున్నాయనేందుకు ఎఫ్‌బిఐ ఇపుడు రాజకీయ కోణం నుంచి కూడా దర్యాప్తు చేపడుతోంది. ప్రపంచదేశాలను తీవ్ర కలవరపాటుకు గురిచేసిన ఈఘటనలో ట్రంప్ చెవిమీదుగా దూసుకుపోవడంతో రక్తస్రావంతో మాజీ అధ్యక్షుడు ప్రాణాపాయం నుంచి తప్పించుకోగలిగారు. వాస్తవానికి అమెరికాలో ఈ కాల్పుల ఘటనలు కొత్తేమీ కాదు అమెరికాకు స్వాతంత్ర్యం వచ్చినప్పటినుంచి కూడా ఈ కాల్పులు జరుగుతూనే ఉన్నాయి. అందులోనూ అధ్యక్ష అభ్యర్థులు,మాజీలు, గవర్నర్లు వంటి ప్రముఖులే టార్గెట్‌గా జరిగాయి. 1776లో అమెరికాకు స్వాతంత్ర్యం లభించింది. అప్పటినుంచి నేటివరకూ కూడా ఈ కాల్పుల ముప్పునుంచి నేతలు అధిగమించలేకపోతున్నారు. ప్రైవేటు సైన్యం కట్టుదిట్టంగా ఏర్పాటు చేసుకుంటున్నప్పటికీ సైలన్సర్ గనల్‌లతో దుండగులు తమ ఆపరేషన్ కానిచ్చేస్తున్నారు. అమెరికా తొలిఅధ్యక్షుడు అబ్రహాం లింకన్ 1865లో రాజకీయ హింసకు బలైన అధ్యక్షుల్లో మొదటివారు. నల్లజాతీయుల హక్కులకోసం మద్దతుగా నిలవడం వల్లనే ఆయన్ను శ్వేతజాతీయులు హత్యచేసారని ఇప్పటికీ చెపుతారు. అదేవిధంగా అధ్యక్షుడిగా బాధ్యతలు స్వీకరించిన ఆరునెలల్లోనే గార్ఫీల్డ్ హత్యకు లోనయ్యారు. అమెరికా 20వ అధ్యక్షుడుగా ఆయన శ్వేతసౌధంలోకి ప్రవేశించిన స్వల్పకాలంలనే అంటే 1881 జులై 2న రైల్వేస్టేషన్‌కు వెళుతున్న సమయంలో దుండగులు కాల్పులు జరిపాడు. వైట్‌హౌస్‌లో చికిత్సలో ఉండగానే ఆయన కన్నుమూసారు. అదేవిధంగా 25వ అధ్యక్షుడు మెక్‌కిన్లే కూడా తుపాకీ గుళ్లకే బలైపోయారు. సామాన్యులతో కర చాలనం చేస్తున్న సమయంలో జరిగిన కాల్పుల్లో రెండు బుల్లెట్లు ఆయన ఛాతిలోకి దూసుకుపోవడంతో ఆయన చనిపోయారు. ఇక 35వ అధ్యక్షుడుగా వచ్చిన జాన్ ఎఫ్ కెన్నడీ కూడా బుల్లెట్లకే నేలకొరిగారు. డెమొక్రటిక్ అధ్యక్ష అభ్యర్థిగా తన అభ్యర్థిత్వం ప్రకటన జరగ్గానే ఆయన ఉత్సాహపూరిత ప్రచారంతోప్రజలను ఆకర్షించారు. దీనితో ఆయనపై అమెరికన్లకు నమ్మకం పెరిగింది. కాలిఫోర్నియాలోని అంబాసిడర్ హోటల్‌లో కెన్నడీపై కాల్పులు జరపడంతో ఆయన చనిపోయారు. శ్వేతజాతీయుల దురహంకారమని కొందరు, రాజకీయ హింసలో భాగంగానే ప్రత్యర్థులు అమలుచేసిన కుట్రలుగా అమెరికా చరిత్రలో నిలిచిపోయాయి. అంతేకాకుండా అలబామా గవర్నర్ జార్జ్‌వాలెస్ పైనా కాల్పులు జరిపారు. అధ్యక్ష అభ్యర్థిగా వచ్చిన కొద్దిరోజులకే మేరీలాండ్ షాపింగ్ సెంటర్‌లో ప్రచారంలో ఉండగానే జరిగిన కాల్పుల్లో గాయపడ్డారు. అయితే జీవితాంతం పక్షవాతంతోనే సతమతం అయ్యారు. అమెరికా మాజీ అధ్యక్షుడు రొనాల్డ్ రీగన్ కూడా కాల్పులకు గురయినవారే. వాషింగ్టన్ హిల్టన్‌లో బసచేసి ఆ తర్వాత తన లిమోసిన్ ప్రాంతానికి తిరిగి వస్తుండగా దుండగులు కాల్పులుజరిపారు. తీవ్రంగా గాయపడినప్పటికీ రీగన్ బయటపడగలిగారు. అమెరికాలో విచ్చల విడిగా పెరిగిపోతున్న తుపాకీ సంస్కృతి కూడా ఈ సంఘటనలకు మూలం అనే చెప్పాలి. వ్యక్తిగత రక్షణ, ఆత్మరక్షణకోసం అమెరికాలో గన్‌లైసెన్సులు విశృంఖలంగా జారీ అయ్యాయి. ఈ గన్‌కల్చర్‌కు అమెరికాలో పలువురు ప్రవాస భారతీయులు కూడా బలయ్యారు. బైడెన్ హయాంలో కొంతవరకూ ఈ విచ్చలవిడిగా లైసెన్సులు జారీచేయడంపై సమీక్ష జరిగినా సంస్కృతిని మాత్రం కట్టడి చేయలేకపోయారు. కీలకమైన అధ్యక్ష ఎన్నికల బరిలో కూడా తుపాకీ మోతలు వినిపిస్తుండటం ప్రజలను ఆందోళనకు గురిచేసింది. ట్రంప్ ఘటనలో అమాయక పౌరులు కూడా బాధితులయ్యారు. అసలు ఇప్పటికీఅమెరికాలో ఎక్కడో ఒకచోట తుపాకుల మోత వినిపిస్తూనే ఉంటుంది. ఆత్మరక్షణ కోసం తీసుకుంటున్న గన్ లైసెన్సులు వ్యక్తిగత ఆయుధాలు ఇపుడు తమ కక్షలు కార్పణ్యాలు తీర్చుకునేందుకు ఉపకరిస్తున్నాయని ఈ సంఘటనలు రుజువు చేస్తున్నాయి. ఈ ఉపద్రవాలనుంచి గట్టెక్కేందుకు ముందు అగ్రరాజ్యంలో తుపాకీ లైసెన్సుల జారీని కట్టడిచేయాలి. అత్యం కఠినతరమైన నిబంధనలు అమలుచేసి సమగ్ర సమీక్ష తర్వాతనే లైసెన్సులు జారీచేయాలన్న డిమాండ్ ఎప్పటినుంచో ఉంది. కానీ ఇప్పటికీ అమలులోకి రాలేదు. అందులోనూ 30ఏళ్లకుపైబడిన వారికే మంజూరు చేయాలని, మైనర్లకు అసలు గన్ లైసెన్సులు ఇవ్వకూడదన్న డిమాండ్లు కూడా వచ్చాయి. అసలు మైనర్ల చేతికి మారణాయుధాలు చేరకుండా తల్లితండ్రులే జాగ్రత్తలు తీసుకోవాలన్న వాదనలు కూడా వచ్చాయి. ఎందుకంటే పాఠశాల్లో చదువుకునే పిల్లలుసైతం విచక్షణారహితంగా కాల్పులు జరిపి పలువురు చిన్నారుల మరణానికి కారణం అయిన సంఘటనలు కోకొల్లలు అమెరికా చరిత్రలో నమోదయ్యాయి. ఏదిఏలా ఉన్నా నవంబరులో ఎన్నికలు జరగనున్న క్రమంలో రిపబ్లికన్ నేత ట్రంప్‌పై జరిగిన ఈ హత్యాయత్నం కేసు ఇపుడు అమెరికా రాజకీయాలను కుదిపేసిందనడంలో ఎలాంటి సందేహంలేదు.

> ధైర్యం, పట్టుదల ఆత్మవిశ్వాసం ఈ మూడింటితోనే చాలా మంది సామాన్యులు నాయకులైనారు.



మహాత్మాగాంధీ

> ఈ ప్రపంచంలో సాధ్యం కానిదంటూ ఏదీ ఉండదు. అయితే అందుకు అవలంబించే విధానం లోపభూయిష్టంగా ఉండరాదు.



ఎల్లెన్ గ్లాస్గో

# ఆయారాం,గయారాంలు ఇంకెంతమంది?

*గతంలో తెలంగాణ రాష్ట్ర శాసనసభలో అధికార పార్టీకి చాలినంత బలం ఉన్నా ప్రతిపక్ష పార్టీ సభ్యులను పార్టీ ఫిరాయించేలా ప్రోత్సహించింది. రోజుకు ఒకరు చొప్పున కాంగ్రెస్ నుండి టిఆర్‌ఎస్‌లోకి జారుకున్నారు. దీనివెనుకాల ఆర్థిక, అధికార కాంక్ష మూలం అనేది కాదనలేని సత్యం. ఇప్పుడు ధనప్రభావంతో గెలిచిన సభ్యులు తిరిగి ఆ ధనం కోసమే అమ్ముడుపోతున్నారు. తమను ప్రశ్నించేవారు ఉండకూడదు అనే కాంక్షతో అధికారపక్షం ఈ చట్టవ్యతిరేక చర్యలను ప్రోత్సహిస్తున్నది. చట్టాలను రూపకల్పన చేయాల్సిన వాళ్లు చట్టాలను కాపాడుతామని ప్రమాణం చేసి అధికారంలోకి వచ్చిన వాళ్లు చట్టాలను తుంగలో తొక్కడం హాస్యాస్పదం.*

**మన్నారం నాగరాజు**

చరిత్ర దానికదే పునావృతం అవుతుందని పెద్దలు చెప్పిన మాట నిజం అవుతున్న సందర్భమిది. మనం రాజులు, రాచరికాలు వద్దు, నిరంకుశలు వద్దనుకున్నాము. నియంతృత్వ రాజ్యాలను పాతరేశాం. సొంత రాజ్యాంగాన్ని రాసుకున్నాం. ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్యాన్ని ప్రతిష్టించుకొన్నాం. ఇప్పుడు మన పాలన మనదే. నేడు నిరంకుశం, నియంతృత్వ పెరిగిపోయి మానవాళ్లే మనల్ని అణచివేస్తుంటే, మనవాళ్లే మనల్ని దోపిడీ చేస్తుంటే, ఉపాధి గల్లంతు చేసి, ధరలు పెంచి జీవితం దుర్భరం చేస్తుంటే, కులం, మతం మత్తులో ముంచుతుంటే, మనం నిర్మించుకున్న అతిపెద్ద ప్రజాస్వామ్యానికి ఉరిబిగిస్తుంటే, రాజ్యాంగాన్ని కాలరాస్తుంటే ఇప్పుడు ఎవరిని నిందించాలి? ఎవరిని బాధ్యులు చేయాలి? ప్రజాస్వామ్యంపై విశ్వసనీయత అనేది నాయకులకు ఉండాలి. కానీ మనదేశంలో రాజకీయ నాయకులకు ఆ విశ్వసనీయత అనేది లేకుండా పోయింది. ప్రజాస్వామ్య సమగ్రతను దెబ్బతీస్తూ, ప్రజలు వేసిన ఓట్ల తీర్పును ఎగతాళి చేస్తూ ఒకపార్టీ టికెట్టుపై గెలిచి మరో పార్టీలోకి దూకే నాయకులను అంగట్లో సరుకుగా మారిపోయిన పరిస్థితి కనిపిస్తుంది. ఇక ప్రజాస్వామ్యదేశంలో చట్ట సభల ద్వారా చట్టాల రూపకల్పన చేయబడతాయి. ఆ చట్టసభల సభ్యులే ఆ చట్టాలను ఉల్లంఘించడం అందుకు శాసన సభలు, పార్లమెంటు వేదికలవడం హాస్యాస్పదం. ఆ కోవలోనిదే పార్టీ ఫిరాయింపుల తతంగం. ఒకపార్టీ అభ్యర్థిగా ఒక ఎన్నికల చిహ్నంపై గెలుపొంది అనంతరం ఇతరపార్టీల్లోకి మారడం చట్టవ్యతిరేకం. చరిత్ర గమనిస్తే స్వతంత్రం కంటేముందే మనదేశంలో పార్టీ ఫిరాయింపులు చూడవచ్చు. కాంగ్రెస్‌పార్టీ తరపున సెంట్రల్ లెజిస్లేటివ్ అసెంబ్లీకి ఎన్నికైన శ్యామ్లాల్ నెహ్రూ దేశంలో ప్రవేశపెట్టిన మౌంట్‌ఫోర్ట్ సంస్కరణల సందర్భంగా ఆనాటి ఓటింగ్లో కాంగ్రెస్ నుండి బ్రిటిష్‌వారి పక్షం చేరాడు. ఇది మనదేశ ప్రజాస్వామ్య రాజకీయ చరిత్రలో మొదటి ఫిరాయింపుగా గమనించవచ్చు. స్వాతంత్ర్యం అనంతరం ఈపార్టీ ఫిరాయింపులు దేశంలోని అన్ని రాష్ట్ర శాసన సభలు,పార్లమెంట్లో కూడా సర్వసాధారణ అయినవి. 1953లో ప్రకాశం పంతులు ప్రజాపార్టీ నుండి కాంగ్రెస్‌లోకి మారి ఆంధ్రరాష్ట్ర ముఖ్యమంత్రి అయ్యారు. ఆక్రమంలోనే 1967లో హర్యానా రాష్ట్రంలో అసెంబ్లీ బలనిరూపణలోగయలాల్చంద్ అనే శాసనసభ్యుడు ఒకే రోజు మూడుపార్టీలు మారాడు. ఆ సంఘటన ద్వారానే 'ఆయారాం గయారాం' అనే నానుడి రాజకీయ పరిభాషగా మారింది. దేశంలోని యాభై శాతం నాయకులు అధికారంకోసం పార్టీలు మారి అధికారం చేజిక్కించుకున్నారు. ఈ విధానం దేశ ప్రజాస్వామ్యానికి నష్టం చేస్తుందని భావించి పార్లమెంట్ ఆగస్టు 11, 1967లో పార్టీ ఫిరాయింపుల నిరోధానికి చేపట్టినచర్యల గురించి ఒకకమిటీ ఏర్పాటు చేసింది. ఆనాటి కేంద్ర హోంమంత్రి ఎస్.బి చవాన్ నాయకత్వంలో కమిటీ పార్టీ ఫిరాయింపుల నిరోధానికి చర్యల రీత్యా చట్టరూప కల్పనకొరకు సూచించింది. పంతొమ్మిది వందల అరవై ఎనిమిదిలో సూచించిన ఆకమిటీ సిఫార్సులు 1985లో చట్టంగా రూపుదిద్దుకుంది. భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 102,109లను యాభై రెండవ సవరణ చేసి పదవ షెడ్యూల్డున్ చేర్చడం ద్వారా పార్టీ ఫిరాయింపుల నిరోధక చట్టం అమలులోకి వచ్చింది. భారత రాజకీయ వ్యవస్థ పార్లమెంట్ విధాన సభల ఫిరాయింపుల ద్వారా ప్రభావితమవుతోంది. ఈ పరిస్థితి రాజకీయ వ్యవస్థలో ఎక్కువ అస్థిరతను, గందరగోళాన్ని తెచ్చిపెట్టింది. 1985లో రాజీవ్ గాంధీ ప్రభుత్వం రాజకీయ ఫిరాయింపులను అరికట్టడానికి ఫిరాయింపుల వ్యతిరేకతపై 52వ రాజ్యాంగ సవరణ చట్టాన్ని చేసింది. దీనిని రాజ్యాంగంలో 10వ షెడ్యూల్లో చేర్చారు. రాజ్యాంగంలోని ఆర్టికల్స్ 101, 102, 190,191లు కూడా పార్టీ ఫిరాయింపుల గురించి తెలుపుతాయి. ఈచట్టప్రకారం ఒక రాజకీయ పార్టీ ఎన్నికల చిహ్నంపై ప్రజలు ఓటు వేసి గెలిపించిన వ్యక్తి వేరే ఇతర పార్టీలోకి మారడం నిషేధం. అలా పార్టీ మారిన వ్యక్తిని ఆ పదవినుండి తొలగించే అధికారం శాసనసభ, పార్లమెంట్‌స్థాయిలో ఆయా సభాధిపతులకు చట్టంకల్పించి స్పీకర్ నిర్ణయం మేరకు గవర్నర్ ఆమోదంతో ఆ వ్యక్తిని పదవీచ్యుత్యున్ని చేయమని చట్టం చెబుతుంది. ఒకవేళ ఒక పార్టీలోని 2/3 మెజార్టీ సభ్యులు తమ పార్టీ మార్పుకు సిద్ధపడితే ఆ తీర్మానం మేరకు ఆపార్టీ శాసనసభ పక్షాన్ని విలీనం చేయడం చట్టబద్ధం అవుతుంది. అయితే మనం చూస్తున్న పార్టీఫిరాయింపులు వ్యక్తుల ప్రాతిపదికన చూస్తున్నాం. 2014లో గతంలో తెలంగాణలో ఎన్నికలు జరిగి ఫలితాలు వెలువడిన నెలరోజులలోపే రాష్ట్రంలో ఫిరాయింపుల పర్వంమొదలైంది. ఒక మాటలో చెప్పాలంటే పార్టీ ఫిరాయింపులలో లేదా పార్టీ ఫిరాయింపుల నిరోధక చట్టాన్ని ధిక్కరించడంలో తెలుగు రాష్ట్రాలది అగ్రస్థానం. ఒక పార్టీ నుండి గెలుపొందిన అభ్యర్థులు ముఖ్యంగా ప్రతిపక్ష పార్టీ సభ్యులు అధికారపక్షంవైపు వెళ్తున్నారు. అందుకు వారు ఇచ్చే వివరణ ప్రజల అభివృద్ధి కోసం అనేమాట అయినా పదవుల కోసమో లేదా డబ్బులకోసమో ఆకర్షించబడుతున్నారనేది జగమెరిగిన సత్యం. అధికారపక్షం తమ ప్రభుత్వానికి సరిపడ సభ్యులసంఖ్య ఉన్నప్పటికీ ప్రతిపక్షపార్టీల సభ్యులను ప్రలోభాలతో ఆకర్షించి ఫిరాయింపులకు పాల్పడడం అప్రజాస్వామిక చర్య. అధికార, ప్రతిపక్షాల పనితీరే ప్రజాస్వామ్యాన్ని బలోపేతం చేస్తుంది. కానీ అధికారపక్షం ప్రతిపక్షమే లేకుండా చేయాలనే ప్రయత్నాలు నిర్వీర్యంచేస్తుంది. ప్రతిపక్షం లేని పాలనలో నియంతృత్వం బలపడుతుంది. గతంలో తెలంగాణ రాష్ట్ర శాసనసభలో అధికార పార్టీకి చాలినంత బలం ఉన్నా ప్రతిపక్ష పార్టీ సభ్యులను పార్టీ ఫిరాయించేలా ప్రోత్సహించింది. రోజుకు ఒకరు చొప్పున కాంగ్రెస్ నుండి టిఆర్‌ఎస్‌లోకి జారుకున్నారు. దీనివెనుకాల ఆర్థిక, అధికార కాంక్ష మూలం అనేది కాదనలేని సత్యం. ధనప్రభావంతో గెలిచిన సభ్యులు తిరిగి ఆ ధనం కోసమే అమ్ముడుపోతున్నారు. తమను ప్రశ్నించేవారు ఉండకూడదు అనే కాంక్షతో అధికారపక్షం ఈచట్టవ్యతిరేక చర్యలనుప్రోత్సహిస్తున్నది. చట్టాలను రూపకల్పన చేయాల్సిన వాళ్లు చట్టాలను కాపాడుతామని ప్రమాణం చేసి అధికారంలోకి వచ్చిన వాళ్లు చట్టాలను తుంగలో తొక్కడం హాస్యాస్పదం. పార్టీ ఫిరాయింపు నిరోధక చట్టాన్ని అమలు చేయాల్సిన లేదా అందులో తీర్పు చెప్పాల్సిన స్పీకర్ పార్టీ మారిన వారితో మంత్రులుగా మాట్లాడిస్తున్న పరిస్థితి మనం చూస్తున్నాం. చట్టంలోని లొసుగులు ముఖ్యంగా ఫిరాయింపులపై చర్య తీసుకోవాల్సిన స్పీకర్ ఎంతగడువులో తీర్పు వెలువరించాలనే నిబంధన లేకపోవడం మరీముఖ్యంగా ఆ స్పీకర్ అధికార పార్టీ సభ్యుడై ఉండడం వలన ఈ చట్టం కాగితాలకే పరిమితం అవుతుంది. నిజాయితీతో నడిచే, విలువలతో కూడిన రాజకీయ నాయకులు లేకపోవడం ప్రస్తుత పరిస్థితిలో చూస్తున్నాం. ఇక భావి భారత రాజకీయాలను శాసిస్తాం, దేశ రాజకీయాలలో చక్రం తిప్పుతామనే మన నాయకులు ఫిరాయింపులను ప్రోత్సహించి ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తున్నవారు మనకు ఏమేరకు అవసరమో ఆలోచించాలి. ఏదిఏమైనా పార్టీ ఫిరాయింపుల చట్టాన్ని సవరించి స్పీకర్ అధికారాన్ని న్యాయవ్యవస్థకు బదలీ చేస్తూ ప్రజాస్వామ్యాన్నికాపాడి ప్రజాభిష్టాన్ని గౌరవించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ఇప్పుడు కాంగ్రెస్‌పార్టీ అధికారంలో ఉన్నా యధేచ్ఛగా పార్టీఫిరాయింపులకు తెరతీసినట్లు కనిపిస్తుంది. ఎన్నికల కమిషన్ పార్టీ ఫిరాయింపుదారులపై విప్లవాత్మక ఎన్నికల సంస్కరణ చేస్తూ రీకాల్ హక్కులు కల్పించాల్సిన బాధ్యత ఎన్నికల కమిషన్‌కు ఉండాల్సిన అవసరం ఉంది. ●



# భాషలను బతికించుకోవడం మన బాధ్యత

**గుర్రం రామోహన్‌రెడ్డి**

ఏ జీవన వ్యవస్థకు అయినా భాష కీలకం. తెలుగు వెలుగులైన తమిళ భాషకు, ప్రాచీన కళ వచ్చిన మరాఠికి మకుటం లేకుండా వెలిగిన బంగ్లా భాష వర్ధిల్లినా, హింది వికసించిన ఆయా రాష్ట్రాల భాష ప్రేమికుల ప్రజల ఆకాంక్ష గీటురాయి. తెలుగు వెలుగు నుంచి కొంకణి వరకు భాషకు బాటలు వేసే కన్నడీలు, మళయాళీలు ఇలా ఏబాష గురించి చెప్పినా భావాలు గుండెలోతుల్లో నుంచి జాలువారుతాయి. జన చైతన్యానికి నడకలు నేర్పి బాటలు వేస్తాయి. అందుకే భాషలను బతికించుకుందాం. హింది రాజా భాష చాలా రాష్ట్రాల్లో హిందికి ప్రామాణికంగా తీసుకొని ప్రజలు మాట్లాడుతున్నారు. ఇక్కడ ఇంకో మాట ఉటకించాలి. అన్ని భాషలకు మూలం సంస్కృతమని చెప్పాలి. ఆంగ్ల భాషల్లో జనం పరితపిస్తున్నారు. ఆంగ్ల భాష రాకుంటే మనుషులంకానట్టు, ఆంగ్ల భాష వస్తే మానవాళి మన చుట్టూ ప్రదక్షిణం చేస్తున్నట్టు జనం భావిస్తున్నారు. విశ్వభాష ఆంగ్లాన్ని నేర్చుకోవాలి. విస్మరించకూడదు. కాని ఆ భాష మోజులో పడి మాతృభాషను విస్మరించకూడదు. దేశభాషలందు తెలుగు లెస్స 16 శతాబ్దంలో శ్రీకృష్ణదేవరాయులు ఉటకించారు. భాష రాకుంటే భావం తెలియదు. ఆలోచన రాదు. అవగాహన పెరగదు. తమిళ భాషను టచ్ చేసినా కన్నడను కించపర్చినా రాష్ట్ర ప్రజలు అగ్ని కణాలై ఎగసిపడుతారు. వారికున్న భాష ప్రేమ అంత గొప్పది. అత్యధికంగా దేశంలో హిందీ మాట్లాడే రాష్ట్రాలే ఎక్కువ అయినప్పటికీ హింది భాష ప్రేమికులు ఇతర భాషలను కించపరచిన దాఖలాలు లేవు. భాష వ్యక్తీకరణ ఆచరణ అనుసరణ, ప్రజల జీవన విధానం, వైవిధ్యత, నాగరికత, భౌగోళిక పరిస్థితులు, జీవన సరళి, గమ్యం, గమనం, నిర్దేశిత భాష పరిజ్ఞానం తప్పనిసరిగా ఆవిష్కరించవలసిన అవసరం ఉంది. భారత నేలలో సెలేరుల భాషల గమనంసాగుతుంది. దేశంలోని ఒక్కొక్కభాషకు ఒక్కొక్క ప్రాచుర్యం,ప్రాధాన్యతఉంది. ప్రజల మదిలో మేదిలే భావాలు ఆవిష్కరణకు రూపమే భాషలు. దేశంలో దక్షణాది రాష్ట్రాల్లో తెలుగు తమిళం, మళయాళి, కన్నడ, భాష ప్రేమికులు భాష రక్షణ కోసం నిరంతరం పెద్దపీట వేయడంతోపాటు, భాషను కించపరిచిన, ఆయా రాష్ట్ర ప్రజలు, నిరసన ప్రతిధ్వని వినిపిస్తారు. అక్షరాలు అగ్నిపర్వతాలు అవుతాయని శ్రీశ్రీ ఉపదేశించారు. విశ్వభాష ఆంగ్లం నేర్చుకోవడం ఎవరు తప్పు పట్టడం లేదు. కాని మాతృభాష ప్రాంతీయ భాషను మరిస్తే ఆ సమాజం సాంస్కృతిక, ఆర్థిక, సామాజిక చరిత్ర అంశాలను విస్మరించినట్టు అవుతుంది. ఆయారాష్ట్రాల ప్రగతిలో మాతృభాషలు ప్రధాన భూమిక పోషిస్తాయి. పండితులు చెప్పినట్టుగా ప్రతి రాష్ట్రానికి భాష కొలమానంగా నిలుస్తోందని చెప్పాలి. దాదాపు 11 రాష్ట్రాల్లో హిందీ భాషను మాట్లాడుతారు. ఆయా మాతృభాషల్లో పరిశోధనలు, అధ్యయన పత్రాలు సాహిత్యం, పాటలు, కళారూపాలు, భరతనాట్యం, కూచిపూడి, కథక్, కథక్‌కలి ఇలా అనేక అంశాలతో భాష ముడిపడి ఉంది. జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో పరిశోధనపత్రాలు ఆంగ్ల మాధ్యంలో సమర్పించి దేశం నుంచి ఆయా రాష్ట్రాల శాస్త్రవేత్తలు, కవులు ఖ్యాతి గడించారు. కాని మాతృభాషను విస్మరించకుండా అంతర్జాతీయ, జాతీయ వేదికల మీద భాష పరిమళాలు వెదజల్లుతున్నారు. చాలామంది కవులు, రచయితలు, కళాకారులు, మాతృభాషలో రచనలు చేసి జాతీయ అంతర్జాతీయ స్థాయిలో పేరు గడించారు. ప్రపంచ భాష చిత్రపటంలో భారతదేశంలోని ప్రాంతీయ భాషలకు ప్రాచీన హోదాకూడా దక్కింది. తమిళ, తెలుగు భాషలకు కేంద్ర ప్రభుత్వం ప్రాచీనహోదా కల్పించింది. మొత్తంగా తెలుగు వెలుగులు హిందీ కాంతులు, తమిళ, మళయాలి, కన్నడి, కొంకణి, పంజాబీ, అస్సామీ, గోచిపూడి, ఒరియా, మాతృ భాషల వెలుగులు చరిత్రలో చరగని ముద్ర వేసుకుంటాయి. అందుకే మాతృభాషలను పరిరక్షించుకుందాం. ●

# బడ్జెట్ సమావేశాల్లో పెన్షన్ అంశానికి ప్రాధాన్యం

**జి.కిషోర్ కుమార్**

వివిధ రాష్ట్రాల, పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా పెద్దఎత్తున చర్చనీయాంశంగా మారిన పెన్షన్ అంశం ఎన్నికల ఫలితాలలో నిర్ణయాత్మకమైన భూమికను పోషించిన నేపథ్యంలో జులై 22, 2024 నుంచి ప్రారంభమవుతున్న పార్లమెంట్ బడ్జెట్ సమావేశాలలో పెన్షన్ విధాన నిర్ణయం కీలకం కానున్నది. పెన్షన్ సంస్కరణల పేరుతో జరిగిన ముఖ్య పరిణామం 'డిఫైన్డ్ బెనిఫిట్ పెన్షన్ పథకం' నుండి 'డిఫైన్డ్ కంట్రిబ్యూషన్ పథకం'గా మారుస్తూ నూతన పెన్షన్ విధానాన్ని ప్రవేశపెట్టడమే. డిఫైన్డ్ బెనిఫిట్ పెన్షన్ స్కీమ్ అంటే రిటైర్‌మెంట్ తేదీ, చేసిన సర్వీసు, క్యాడర్ వంటి అంశాల ప్రాతిపదికన పెన్షన్‌ను నిర్ణయించి రిటైర్ అయిన తర్వాత ఉద్యోగికి గ్యారంటీగా పెన్షన్‌ను చెల్లించే విధానం. డిఫైన్డ్ కంట్రిబ్యూషన్ పెన్షన్ పథకం అంటే పెన్షన్ కంట్రిబ్యూషన్‌ను ఇన్వెస్ట్‌చేసి దాని మీదవచ్చే ఆదాయం ప్రాతిపదికన పెన్షన్ ఎంత ఇవ్వాలని నిర్ణయించడం. 'ఎవర్టింగ్ ది ఓల్డేజ్ క్రైసిస్' పేరుతో ప్రపంచ బ్యాంకు ఇచ్చిన నివేదిక సారాంశమే ప్రస్తుత పెన్షన్ సంస్కరణలకు నేపథ్యం. 1999లో ఓయాసిస్ కమిటీ ఇచ్చిన నివేదిక ప్రకారం కోట్ల మంది ఉద్యోగులు, కార్మికులు ఏ విధమైన పెన్షన్ స్కీమ్‌లో లేరు. దేశంలో పెన్షన్ ఫండ్ నియంత్రించడానికి ప్రత్యేకంగా ఒక కమిటీ ఉండాలని కూడా ఇది పేర్కొంది. ఐఆర్‌డిఎ ఆధ్వర్యంలో మరొక కమిటీ అసంఘటిత రంగ పెన్షన్ సంస్కరణలకు సంబంధించి నివేదికను రూపొందించి 2001లో ప్రభుత్వానికి అందచేసింది. నూతన పెన్షన్ పథకం ఉండాలనే ప్రతిపాదనను ఈ కమిటీ నివేదికలో పొందుపరిచింది. నూతన పెన్షన్ పథకానికి సంబంధించి శ్రీ భట్టాచార్య ఆధ్వర్యంలో కేంద్రప్రభుత్వం హైలెవల్ కమిటీ వేసింది. డిఫైన్డ్ బెనిఫిట్ పెన్షన్ స్కీంను డిఫైన్డ్ కంట్రిబ్యూషన్ పెన్షన్ స్కీంగా మార్చాలని ఈ కమిటీ సిఫార్సు చేసింది. విస్తారమైన భారతదేశ పెన్షన్ మార్కెట్‌ను కైవసం చేసుకునేందుకు అనేక విదేశీసంస్థలు పెన్షన్ సంస్కరణల కోసం మన ప్రభుత్వాలపై తీవ్రఒత్తిడిని తీసుకువచ్చాయి. యునైటెడ్ నేషన్స్ పాపులేషన్ ఫండ్‌నివేదిక, ఇండియా ఏజింగ్ రిపోర్ట్ 2023ప్రకారం 60 సంవత్సరాలు పైబడిన జనాభా భారతదేశంలో 14.9 కోట్లు పైబడి ఉన్నారు. ఇది మొత్తం జనాభాలో 10.5శాతానికి సమానం. 2036 నాటికి ఇది 22.7 కోట్లకి పెరిగి మొత్తం జనాభాలో 15 శాతానికి చేరుతుందని, 2050 నాటికి 34.7 కోట్లకి చేరి మొత్తం జనాభాలో 36 శాతంగా ఉంటుందని అంచనా. మరోపక్క 2024-25 సంవత్సరంలో పెన్షన్ చెల్లింపు కోసం కేంద్ర ప్రభుత్వ ఖర్చు 2.40కోట్లు అంటే జిడిపిలో 0.7 శాతం అంచనా వ్యయంగా ఉందని ప్రభుత్వం పేర్కొంటోంది. 2022-23 సంవత్సరంలో 2.30 లక్షల కోట్లు పెన్షన్ చెల్లింపులకు కేటాయించామని కూడా పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో ప్రపంచ బ్యాంకు నివేదికల దిశా నిర్దేశంకానీ, పెన్షన్ చెల్లింపుపట్ల కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు అవలంభిస్తున్న విధానాలు కానీ, పెరుగుతున్న వృద్ధులకు పెన్షన్ ఎలా ఇవ్వాలన్న సమస్య కన్నా, ప్రభుత్వాలపై పడుతున్న




భారాన్ని ఎలా తగ్గించుకోవాలన్న అంశానికే ప్రాధాన్యత నివ్వడం పెన్షన్ సంస్కరణలలో ఇమిడి ఉన్న సారాంశం. కానీ భారతదేశంలో పెన్షన్ చెల్లింపు విధానం చాలా పురాతనమైన చరిత్ర కలిగి ఉంది. సుప్రీంకోర్టు న్యాయమూర్తి పి.ఎన్. సింఘాల్ నేతృత్వంలో 4వ పే కమిషన్‌లో పెన్షన్ చెల్లించడం న్యాయమైన విధానమని, సూత్రబద్ధంగా దీనిని రూపొందించడం జరిగిందని, సివిల్ సర్వీసెస్‌లో, ఆర్మ్‌డ్ ఫోర్స్‌ల్లో పనిచేస్తున్న ఉద్యోగులను ఉదహరిస్తూ, ఇటువంటి వారికి సంబంధించి పెన్షన్ చందాకాదని, దయతో చేసే చెల్లింపు కాదని,సామాజిక బాధ్యతగా తీసుకున్న చర్య కాదని, నిజంగా చెప్పాలంటే పెన్షన్ సహజసిద్ధంగా వారికి ఉన్న హక్కు అని, అది చట్టబద్ధమైనదని ఈ రిపోర్టులో పేర్కొన్నారు. 4వ పే కమిషన్ రిపోర్టులో పెన్షన్‌కు సంబంధించి పేర్కొన్న అంశాలు సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు సారాంశాన్ని బట్టి క్రోడీకరించినవే. ప్రసాద్ వర్సెస్ స్టేట్‌ఆఫ్ బీహార్, పంజాబ్ స్టేట్ వర్సెస్ ఇక్బాల్ సింగ్, డిఎస్‌నకారా వంటి కేసులు, తీర్పులు రిటైర్మెంట్ తేదీ ప్రాతిపదికగా పెన్షన్ చెల్లించాలని, పెన్షన్ అనేది దయతో చేసే చెల్లింపు కాదని, పెన్షన్ చెల్లింపు నైతికంగా, న్యాయపరంగా, సామాజికంగా ప్రభుత్వ బాధ్యతఅని, ప్రభుత్వాలు పెన్షన్ సదుపాయాన్ని విస్తరించాలేకానీ, కుదించకూడదని, వృద్ధాప్యంలో తగినంత తప్పనిసరి ఆదాయాన్ని అందించడమనేది పెన్షన్ చెల్లింపులలో ఇమిడిఉన్న మూలసూత్రమనేది పెన్షన్ చరిత్ర చెబుతున్న చారిత్రాత్మక వాస్తవం. డిసెంబరు 30,2004 పెన్షన్ ఫండ్ రెగ్యులేటరీ అండ్ డెవలప్‌మెంట్ ఆథారిటీకి సంబంధించిన ఆర్డినెన్స్‌ను ప్రభుత్వం జారీచేసింది. అనంతరం అనేక అభ్యంతరాలు,పోరాటాల నడుమ 2013లో ఆర్డినెన్స్‌ను బిల్లుగా ఆమోదింపచేసుకుంది. ఫలితంగా భార తదేశ పెన్షన్ మార్కెట్‌లోకి వివిధ పెన్షన్ ఫండ్ మేనేజర్లు, పెన్షన్ రంగంలోకి విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులు రావడానికి మార్గం సుగమమైనది. జనవరి 1,2004 నుంచి సర్వీసులో చేరిన ఉద్యోగులకి డిఫైన్డ్ బెనిఫిట్ పెన్షన్ పథకం కాకుండా డిఫైన్డ్ కంట్రిబ్యూషన్ పెన్షన్ పథకాన్ని అమలుచేస్తున్నారు. డిఫైన్డ్ బెనిఫిట్ పెన్షన్‌పథకాన్ని మార్పుచేసి నూతనపెన్షన్‌పథకాన్ని అమలు చేయడమంటే ప్రభుత్వం తన బాధ్యతనుండి పక్కకు తప్పుకోవడమే. ప్రభుత్వాలకు తద్వారా ప్రజలకు ఉపయోగపడే పెన్షన్ నిధులను ప్రైవేట్‌వారి చేతులలోకి చేర్చేందుకు ఈ పెన్షన్ సంస్కరణలు దారితీసాయి. పెన్షన్ నిధులలో కమ్యూటేషన్ విలువమీద పన్నులు, పెన్షన్ నిధులలో పెట్టుబడులు పెట్టే అనారోగ్యపోటీ పద్ధతులు, పెన్షన్ నిధులలో పెట్టుబడులపై రాయితీలు, పెన్షన్ ఫండ్ మేనేజర్ల విషయంలో నియంత్రణాసంస్థల బాధ్యతారాహిత్యం, సంస్కరణలకు తగినట్టుగా అకౌంటింగ్ విధానాలు లేకపోవడం, వ్యక్తిగత పెన్షన్ ఖాతాదారుల రికార్డు కీపింగ్‌కు కావలసిన మౌలిక సదుపాయాల అభివృద్ధిలేమి, పెన్షన్ నిధులను ఇన్వెస్ట్‌మెంట్ చేసే విధివిధానాలపైన సమగ్రమైన అవగాహనారాహిత్యం వంటి అనేకఅంశాలతో కూడిన పెన్షన్‌సంస్కరణలు ఉద్యోగ, కార్మికవర్గ కష్టార్జితానికి ఉపయుక్తంగా లేవు. ఐదు శాతంగా ఉన్న ప్రభుత్వఉద్యోగుల సంఘటిత శక్తినితక్కువగాఅంచనా వేసిన ప్రభుత్వాలు, ఎన్నికలవేళపాత పెన్షన్‌స్కీమ్ పునరుద్ధరణ అనే అంశం అనేకరాష్ట్రాల్లో రాజకీయ పార్టీల భవితవ్యాన్ని నిర్ణయాత్మక స్థాయికి తీసుకువెళ్లిన నేపథ్యంలో నూతన పెన్షన్‌స్కీమ్‌ను రద్దుపరిచి,ఓల్డ్‌పెన్షన్ స్కీమ్‌ను పునరుద్ధరించడం ఎన్‌డియే 3.0ప్రభుత్వం ముందున్నకర్తవ్యం. ●

# ప్రజావాక్కు



## ఆగినపోయిన పింఛన్లమాటేమిటి?

**ముందుగా** ఆంధ్రప్రదేశ్‌ప్రభుత్వానికి అభినందనలు. ఏడు వేలు పింఛన్ అందించడం అపూర్వం. దేశంలో ఏ రాష్ట్రంలోను ఇంతపెద్ద ఎత్తున చేయలేదు. ఇది ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారికే సాధ్యం అయింది. ప్రభుత్వంఅర్హులైన అందరికీ పింఛన్ అందిస్తోంది బాగానే ఉంది. మరి పింఛన్ అర్హతఉండి గతంలో కొన్ని నెలల పాటు తీసుకోకపోయిన వారిపింఛన్ ఆగిపోయింది. అటువంటివారికి ఏనిబంధనలేకుండా పునరుద్ధరించాలి. చాలా మంది అనారోగ్యంతో, లేకపోతే ఊర్లో ఉండకపోవడంతో వారి పింఛన్లు బ్లాక్ అయ్యాయి. ఇది చాలా బాధాకరమైన విషయం. పింఛన్ ఐడిఉన్న వాళ్లను అర్హులుగా చేయాలి. మేము అడిగేది కొత్త పింఛన్ కాదు. పాతదే గతంలో అందుకుంటున్న పింఛన్ కొన్నికారణాల వల్ల అందుకోలేకపోయాయి. వాటి గురించి ప్రభుత్వం ఒకప్రకటన చేయాలి.

-కనుమ ఎల్లారెడ్డి, తాడిపత్రి

## పెద్దలు, పిన్నలు

**ఆర్థిక స్తోమత** లేకపోయినా ఎక్కువ మంది పిల్లల్ని కన్నేసి వారిలో ఏఒక్కటిపైనా ఏకాగ్రతచూపలేక ప్రేమను అందించలేక వారి కనీస అవసరాలను తీర్చలేక వారిని అసలు పట్టించుకోకుండా వదిలేసే తండ్రులు, రోజూ తప్పతాగి వచ్చి పిల్లలముందే భార్యను చావగొట్టేప్రబుద్ధులు,పిల్లల ముందు కీచులాడుకుంటూ పరస్పరంధూషించుకుంటూ సంసారాన్ని నరకంలా మార్చుకుంటున్న భార్యభర్తలు ప్రతి చిన్న విషయానికి పిల్లలపై కోపం తెచ్చుకుంటూ వారిని తిట్టడం, కొట్టడం ఇతరులతో పోలుస్తూ కించపరచటం చేసేవారు సమాజంలో చాలా మంది కాకపోయినా కొంత మందయినా కచ్చితంగా ఉండి తీరుతారు. ఇలాంటి వారి పెంపకంలో పెరిగిన పిల్లలు సమాజంపై ద్వేషం పెంచుకుంటారు.

-మిథునం, హైదరాబాద్

## ప్రైవేట్ పాఠశాలలపై చర్యలేవి?

**ఉభయతెలుగు** రాష్ట్రాలలో బడులు ప్రారంభమయ్యాయి. కొన్నిచోట్ల ప్రభుత్వ అనుమతి లేకుండా పాఠశాలలు నడుస్తున్నాయి. గ్రౌండ్‌లుకూడా ఉండవు. ఫీజులువేలకు వేలు వసూలుచేస్తున్నారు. ఉపాధ్యాయులకు జీతాలుకూడా అంతంత మాత్రమే ఇస్తున్నారు. అధికారులకు ఈ విషయాలను తెలిపినా చూసిచూడనట్లుగా వ్యవహరిస్తున్నారు.

-ఎన్.నాగరాజు, నల్గొండజిల్లా

## పవన్ ప్రకటన అభినందనీయం

వచ్చే వినాయక చవితికి మట్టి గణపతి విగ్రహాలు వినియోగించేలాప్రజలను ప్రోత్సహించాలని ఆంధ్రప్రదేశ్‌రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్ అధికారులకు సూచించడం అభినందించదగ్గ విషయం. పవన్‌కళ్యాణ్ ప్రముఖ సినీ నటుడు కూడా కావడంతో ఆయన చేసిన ప్రకటన కచ్చితంగా యువత మీద ప్రభావం చూపుతుంది. మట్టి గణపతిని పూజించి, పర్యావరణాన్ని కాపాడాలని ప్రభుత్వాలు, జన విజ్ఞాన వేదిక, పలు స్వచ్ఛంద సంస్థలు కూడా చైతన్యం తీసుకురావడానికి తీవ్రంగా కృషి చేస్తున్నాయి. దీన్ని మరో జాతీయ ఉద్యమంలా ఉరుకులు పెట్టాల్సిన తరుణం ఆసన్నమైంది. వివిధ రకాల రసాయనాలు, ప్లాస్టర్ ఆఫ్ పారిస్‌తో తయారు చేసే విగ్రహాల వల్ల ఏర్పడిన కాలుష్యంతో పర్యావరణానికి ముప్పు వాటిల్లుతోంది. మన భక్తి వల్ల మరొకరికి ముప్పు వాటిల్లడం మంచిదికాదు.

-యం.రాంప్రదీప్, తిరువూరు

## ప్రమాదంలో జీవజాతి మనుగడ

ప్రపంచవ్యాప్తంగా పలు జీవరాసులు మనుగడ ప్రమాదాన్ని ఎదుర్కొంటున్నాయి. జనాభాపెరుగుదల,కాలుష్యం, వాతావరణ మార్పులు, మానవజాతి వినాశకర చర్యలు జీవరాశుల మనుగడను ప్రశ్నార్థకం చేస్తున్నాయి. గడిచిన అర్ధశతాబ్దం నుంచి మానవ మనుగడలో వచ్చిన విపరీత పోకడలు జీవ, జంతుజాలం మీద విపరీత ప్రభావాన్ని చూపిస్తున్నాయి. ఇప్పటికే కొన్ని జాతులు అంతరించిపోగా లక్షలాది జాతులు ప్రమాదపు అంచున ఉన్నాయని పలుసంస్థలు నివేదికలరూపంలో వెల్లడిస్తున్నాయి. రాబోయే కొన్నేళ్లలో ప్రపంచవ్యాప్తంగా 40వేలకుపైగా జంతు జాతులు అంతరించే ప్రమాదం ఉందని అంతర్జాతీయ ప్రకృతి సంరక్షణ సంఘం హెచ్చరించింది.

-చల్లా చంద్రశేఖర్‌రెడ్డి, కలువాయి,నెల్లూరుజిల్లా

## గృహజ్యోతి పథకంలో తప్పులు

**గృహజ్యోతి** పథకానికి అర్హులై ఉండి వివరాల నమోదులో తప్పులు దొర్లినవారికి శుక్రవారం నుంచి ప్రభుత్వం ఎడిట్ ఆప్షన్లను వచ్చి రానిదైయ్ నట్ అప్లై అని చూపుతున్నది. నెలకు రెండువందల యూనిట్లు వాడుతూ తెల్లరేషన్ కార్డు గల వారికి ఉచిత విద్యుత్ ఇస్తున్న రాష్ట్రప్రభుత్వం గతంలో గృహజ్యోతికి దరఖాస్తు చేసుకుని వారిని నేడు నట్ అప్లై అని విద్యుత్ యూఎస్సి నెండర్ తప్పుగా పడి జీరోబిల్ రాని వారు ఎంపిడివో, మున్సిపల్ ఆఫీసుల్లో సరిచేసుకోవచ్చు

-సింగు లక్ష్మీనారాయణ, చింతకుంట, కరీంనగర్

**ఎడిట్ పేజీకి..**

ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail: editpage@vaartha.com

# చెవి మీదుగా దూసుకెళ్లిన బుల్లెట్

## మీడియాతో అమెరికా మాజీ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్

**చికాగో, జులై 14:** పెన్సిల్వేనియా ర్యాలీలో జరిగిన కాల్పుల్లో ఓ బుల్లెట్ తన కుడిచెవి పైభాగంనుంచి వెళ్లిందని అమెరికా మాజీ అధ్యక్షుడు డొనాల్డ్‌ట్రంప్ వెల్లడించారు. ట్రూత్ సోషల్‌మీడియాలో ఆయన స్పందించారు. సీక్రెట్ సర్వీస్ సిబ్బంది తన ప్రాణాలు కాపాడారన్నారు. వారికి ధన్యవాదాలు తెలిపారు. పెన్సిల్వేనియాలోని బట్లర్‌లో జరిగిన కాల్పుల్లో వేగంగా స్పందించినందుకు అమెరికా సీక్రెట్ సర్వీస్ సహా ఇతర సిబ్బందికి ధన్యవాదాలు తెలిపారు. ఈ ఘటనలో మరణించిన వ్యక్తి కుటుం బానికి తీవ్రంగా గాయపడిన మరొక వ్యక్తికి నా సానుభూతిని తెలియజేస్తున్నానని అన్నారు. ఇలాంటి చర్య మన దేశంలో జరగడం నమ్మశక్యంగా లేదని, కాల్పులు జరిపిన వ్యక్తి గురించి ప్రస్తుతం ఏమీ తెలియదని, నా కుడిచెవి పైభాగంలోనుంచి బుల్లెట్ వెళ్లిందని కాల్పుల శబ్దాలు వినగానే ఏదో జరుగుతున్నదని అర్థం అయిందని, అంతలోనే బుల్లెట్ నాచెవిపైనుంచి



దూసుకెళ్లినట్లు అనిపించిందన్నారు. చాలా రక్తస్రావం జరిగిందని, ఏంజరుగుతుందో గ్రహించానని గాడ్‌బ్లెస్ అమెరికా అని ట్రంప్ పోస్టు చేసారు. పెన్సిల్వేనియాలోని బట్లర్‌ప్రాంతంలో రిపబ్లికన్ పార్టీ ఎన్నికలప్రచారం నిర్వహిస్తుండగా గుర్తు తెలియని దుండగుడు కాల్పులుజరిపాడు. ట్రంప్‌నే లక్ష్యంగాచేసుకుని ఈ దాడిచేసాడు. బుల్లెట్‌ట్రంప్ చెవిపైనుంచి దూసుకెళ్లడంతో ఈఘటనను ఆయనపై జరిగిన హత్యాయత్నంగానే అమెరికా మీడియా విశ్లేషించింది. అమెరికా కాలమానం ప్రకారం శనివారం సాయంత్రం 6.15 గంటలకు జరిగింది. ఈ ర్యాలీకి వేలాదిగా తరలిరాగా,అ మెరికా మీడియా ఈ కార్యక్రమం ప్రత్యక్షప్రసారంచేసింది. దీనితో కాల్పుల దృశ్యాలు, తర్వాత జరిగిన పరిణామాలన్నీ విడియోల్లో రికార్డయ్యాయి. బుల్లెట్ ట్రంప్‌చెవినైనుంచి దూసుకెళ్లడం, ఆయనకు రక్తస్రావం కావడం అన్ని దృశ్యాలు టివిలో ప్రత్యక్షప్రసారంలో కనిపించాయి. కాల్పుల శబ్దం విన్న ట్రంప్ అప్రమత్తం అయి పోడియం కింద చేరి తనను తాను రక్షించుకునే ప్రయత్నం చేసారు.

అప్పటికే సీక్రెట్‌సర్వీస్ ఏజెంట్లు ఆయనకు రక్షణగాచేరి బయటకు తీసుకెళ్లారు. కట్టుదిట్టమైన భద్రత మధ్య కారులో సమీప ఆసుపత్రికి తీసుకెళ్లారు. ప్రస్తుతం ఆయన క్షేమంగా ఉన్నట్లు అధికారులు వెల్లడించారు.

## లింకన్ నుంచి కెనెడీ దాకా..
## అమెరికా 'గన్స్'కు బలైనవారే



### అధ్యక్షులు, మాజీలపై కాల్పులు అనేకమార్లు

**వాషింగ్టన్, జులై 14:** అమెరికా మాజీ అధ్యక్షుడు డొనాల్డ్‌ట్రంప్‌పై జరిగిన హత్యాయత్నం యావత్ ప్రపంచాన్ని ఉలిక్కిపడేలాచేసింది. అధ్యక్షుడు బైడెన్‌తోపాటు ప్రపంచదేశాధినేతలు ఈ ఘటనను తీవ్రంగా ఖండించారు. అయితే రాజకీయ హింసకు సంబంధించిన ఇటువంటి ఘటనలు అగ్రరాజ్యానికి కొత్తేమీకాదు. గతంలో పలువురు అధ్యక్షులు, మాజీలు పలు పార్టీలకు చెందిన అధ్యక్ష అభ్యర్థులు కూడా ఈ తరహా ప్రమాదాలు చవిచూసారు. 1776లో అమెరికా స్వాతంత్ర్యం వచ్చినప్పటినుంచి నేటివరకూ కొన్ని సంఘటనలు పరికిస్తే ఇదే అర్థం అవుతుంది. అమెరికాలో రాజకీయ హింసకు బలైన వ్యక్తుల్లో మొదటి నేత అబ్రహం లింకన్; 1865 ఏప్రిల్ 14న జాన్ విల్కెస్ బూత్ అనే దుండగుడు ఆయనపై కాల్పులు జరిపాడు. దాంతో లింకన్ తల వెనక భాగంలో తీవ్ర గాయమైంది. ఆసుపత్రిలో చికిత్స పొందుతూ అధ్యక్షుడుప్రాణాలు కోల్పోయారు. నల్లజాతీయుల హక్కులకోసం మద్దతుగా నిలవడమే ఆయనహత్యవెనుక ప్రధాన కారణమని తేల్చారు. ఇక అమెరికా 20వ అధ్యక్షుడు జేమ్స్ గ్యార్ఫీల్డ్ అధ్యక్షుడిగా బాధ్యతలు స్వీకరించిన ఆరునెల ల్లోనే గార్ఫీల్డ్ హత్యకు లోనయ్యారు. 1881 జులై 2వ తేదీ ఇఆంగ్లండ్ వెళ్లేందుకు వాషింగ్టన్‌లోని ఓ రైల్వేస్టేషన్‌కు వెళుతున్న సమయంలో ఛార్లెస్‌గిటౌ అనే దుండగుడు కాల్పులు జరిపాడు. తీవ్రంగా గాయపడిన ఆయన వైట్‌హౌస్‌లో అనేక వారాలపాటు చికిత్స పొందారు. చివరకు సెప్టెంబరులో కన్నుమూసారు. ఇక అమెరికా 25వ అధ్యక్షుడు విలియం మెక్‌కిన్లే 1901 సెప్టెంబరు ఆరోతేదీ సామాన్యులతో కరచాలనం చేస్తున్న సమయంలో కాల్పులు జరిగాయి. రెండు బుల్లెట్లు ఆయన ఛాతీలోకి చొచ్చుకుపోయాయి. దాదాపు వారంపాటు మృత్యువుతో పోరాడిన ఆయన సెప్టెంబరు 14న తుదిశ్వాస విడిచారు. రెండోసారి అధ్యక్షబాధ్యతలు చేపట్టిన ఆరునెలల్లోనే ప్రాణాలుకోల్పోయారు. ఇక అమెరికా 35వ అధ్యక్షుడు జాన్ ఎఫ్ కెన్నడీ 1963 నవంబరులో డల్లాస్ సందర్శన సమయంలో జాన్‌ఎఫ్ కెన్నడీపై కాల్పులుజరిగాయి. అధ్యక్షుడి కాన్వాయ్‌పై అత్యంతశక్తివంతమైన రైఫిల్‌తో దుండగులు కాల్పులకు పాల్ప డ్డారు. వెంటనే కెన్నడీని పార్క్‌ల్యాండ్ మెమో రియల్ ఆసుపత్రికి తరలించగా అక్కడే ఆయన ప్రాణాలు కోల్పోయారు.

## కాల్పులు జరిపిన ప్రాంతంలో బాంబ్ క్లియరెన్స్ స్క్వాడ్ గాలింపు

### మరికొన్ని అనుమానిత పేలుడు సామాగ్రి లభ్యం



**వాషింగ్టన్, జులై 14:** ట్రంప్‌పై దుండగుడు కాల్పులుజరిపిన ప్రాంతాన్ని ఇంకా అనుమానిత స్థలంగానే పరిగణిస్తున్నట్లు ఫెడరల్ బ్యూరో ఆఫ్ ఇన్వెస్టిగేషన్‌ప్రకటించింది. దుండగుడు కాల్పులు జరిపిన ప్రదేశంలో ఇంకా కొన్ని అనుమానిత ప్యాకేజిలను గుర్తించామని తెలిపింది. అవన్నీ పేలుడు పదార్థాలుగానే తాము భావిస్తూ దర్యాప్తు కొనసాగిస్తున్నట్లు తెలిపింది. ఈ నేపథ్యంలో అసలు కాల్పులుజరిపింది ఎవరనే విషయాన్ని ధృవీకరించేపరిస్థితి లేదని ఎఫ్‌బిఐ ప్రత్యేకప్రతినిధి కెవిన్ రోజెక్ అన్నారు. దుండగుడి లక్ష్యం ఏమిటనేది ఇంకా తెలియడంలేదన్నారు. కాల్పుల ఘటనకు సంబంధించిన సమాచారం ఉంటే తమకు తెలియజేయాలని ఎఫ్‌బిఐ కోరింది. అందుకోసం ప్రత్యేక వెబ్‌సైట్‌ను ఏర్పాటుచేసామని తెలిపారు. విడియోలు ఫోటోలు సహా ఇతర ఏ సమాచారం అయినా సరే తమతో పంచుకోవాలని విజ్ఞప్తి చేసింది. ట్రంప్‌ప్రచార బృందం తమను ఎలాంటి అదనపు భద్రతను కోరలేదన్నారు. కాల్పులు జరిగేవరకూ సీక్రెట్ సర్వీస్ ఇంకా పూర్తిస్థాయిలో దర్యాప్తు జరపాల్సిన అవసరం ఉందని దానికి కొన్ని నెలలు పడుతుందని అన్నారు. ఈప్రాంతానికి దుండగుడు ఎలా చేరాడు. ఏ ఆయుధం వాడాడు ఇవన్నీ తెలియాల్సి ఉందని ముందస్తు జాగ్రత్తగా ఘటనా స్థలంలో బాంబ్ క్లియరింగ్ వ్యవస్థను ఏర్పాటుచేసినట్లు తెలిపారు. ట్రంప్‌పై కాల్పులను ఆయనపై హత్యాయత్నంగానే భావిస్తున్నామని ఆకోణంనుంచే దర్యాప్తు జరుగుతున్నదన్నారు. సీక్రెట్ సర్వీస్ డైరెక్టర్ కింబర్లీకి అమెరికాప్రతినిధుల సభకు చెందిన ఒక కమిటీ సమన్లు జారీచేసింది. దీనిపై విచారణకు రావాలని ఆదేశించింది.

## నేపాల్ కొత్త ప్రధానిగా కెపి శర్మ ఓలి

**కాఠ్‌మండూ, జులై 14:** నేపాల్ నూతన ప్రధానమంత్రిగా కెపి శర్మ ఓలి నియమితులయ్యారు. అంతకుముందు ప్రధానిగా ఉన్న పుష్పకమల్ దహాల్ అలియాస్ ప్రచండ (69) నేతృత్వంలోని సంకీర్ణ ప్రభుత్వం ఇటీవల కుప్పకూలిన విషయం విదితమే. పార్లమెంట్‌లోని ప్రతినిధుల సభలో శుక్రవారం నిర్వహించిన విశ్వాస పరీక్షలో ప్రచండ ఓడిపోయారు. ఈ క్రమంలోనే కెపి శర్మ ఓలి (72) నేతృత్వంలోని సిపిఎన్-యుఎంఎల్, మరో మాజీ ప్రధాని షేర్ బహదూర్ దేవ్‌బా సారథ్యంలోని నేపాలీ కాంగ్రెస్ (ఎన్‌సి)ల కూటమి కొత్త ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసింది. ఇప్పటికే 165 మంది సభ్యుల (సిపిఎన్-యుఎంఎల్-77, ఎన్‌సి-88) సంతకాలను ఓలి సమర్పించారు. 275 సీట్లున్న సభలో విశ్వాస తీర్మానం నెగ్గడానికి 138 ఓట్లు కావాల్సి ఉండగా, ప్రచండకు అనుకూలంగా 63 ఓట్లు మాత్రమే వచ్చాయి. 194 ఓట్లు వ్యతిరేకంగా పడ్డాయి. దీంతో ప్రచండ ప్రధాని పదవి నుంచి వైదొలగారు. కొత్త ప్రధానిగా ఓలిని దేశ అధ్య



క్షుడు రామచంద్ర పౌడెల్ నియమించారు. ఓలితోపాటు కొత్త మంత్రివర్గం సోమవారం ప్రమాణస్వీకారం చేయనుంది. కొన్ని రోజుల క్రితమే ఓలి, దేవ్‌బాల మధ్య అధికారాన్ని పంచుకోవడంపై ఒప్పందం కుదిరింది. దీని ప్రకారం తొలి 18 నెలలు ఓలి ప్రధానిగా ఉంటారు. ఆయన ఇదివరకు రెండుసార్లు ప్రధానిగా పని చేశారు. ఆ తర్వాత పార్లమెంటు గడువు ముగిసే వరకూ దేవ్‌బా ప్రధానిగా కొనసాగుతారు.

## ఉన్నతాధికారులపై ఉత్తర కొరియా అధినేత వేటు

**ప్యాంగాంగ్, (ఉత్తరకొరియా) ,జులై 14:** ఉత్తర కొరియా నియంత కిమ్‌జోంగ్ ఉన్ తాజాగా పలువురు ఉన్నతాధికారులను డిస్మిస్ చేశారు. ఉత్తర కొరియా నియంత కిమ్‌జోంగ్ ఉన్ తాజాగా పలువురు ఉన్నతాధికారులను విధుల నుంచి తొలగించినట్లుగా అంతర్జాతీయ మీడి యా వెల్లడించింది. తమ దేశంలో నిర్మిస్తున్న కొత్త నగర నిర్మాణంలో బాధ్యతా రాహిత్యంగా వ్యవహరించినందుకు కిమ్ వారిపై వేటు వేసినట్లు మీడియా వర్గాలు పేర్కొన్నాయి. అంతర్జాతీయ మీడియా వివరాల ప్రకారం కొత్త అపార్ట్‌మెంట్‌లు, హోటళ్లు, స్కీరిసార్ట్, వాణిజ్య, సాంస్కృతిక, వైద్యసదుపాయాలతో సామ్‌జియోన్‌లో 'సోషల్ ధామం' నిర్మాణం చేపట్టారు. తాజాగా ఈ ప్రాజెక్ట్‌ను సందర్శించిన సందర్భంగా కిమ్ మాట్లాడుతూ అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. సీనియర్ అధికారుల బాధ్యాతా రాహిత్యం వల్లే పనులు నాసిరంగా జరుగుతు న్నాయని, ఆర్థికంగా నష్టం వాటిల్లిం దని పేర్కొంటూ పలువురు ఉన్నతాధికారులను విధుల



నుంచి తొలగిస్తున్నట్లు ఆయన ప్రకటించారు. రాష్ట్ర నిర్మాణ నియంత్రణ మంత్రిగా నియమించిన రి సన్ చోల్ డిసెంబర్ నుంచి ఒక్కసారి కూడా ఈ పనులను పర్యవేక్షించ లేదన్నారు. హాజరు కావాల్సిందిగా ఆయన్ను ఆదేశించారు. ప్రాజెక్ట్ నిర్మాణ తనిఖీ కమిటీ సభ్యులందరినీ కిమ్ సస్పెండ్‌చేశారు. దేశీయ పర్యాటకుల కోసం కొత్తగా నిర్మించిన హోటళ్లను సందర్శించిన కిమ్ వాటి నిర్మాణంలో ఆధునిక లేదని, పాత పద్ధతిలో, నాసిరకంగా నిర్మాణాలు చేపడతున్నారని అసంతృప్తి వ్యక్తం చేశారు. వాటిని పునర్మించాలని అధికారులను ఆదేశించారు.

## లోక్‌సభలో కాంగ్రెస్ డిప్యూటీ నేతగా గౌరవ్ గొగోయ్

**న్యూఢిల్లీ,జులై 15:** కాంగ్రెస్ సీనియర్ నాయకుడు అస్సాంలో ముఖ్య నేత అయిన గౌరవ్ గొగోయ్‌ను లోక్‌సభలో డిప్యూటి నాయకుడిగా కాంగ్రెస్ పార్టీ నియమించింది. ఈ నిర్ణయానికి సంబంధించిన లేఖను లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లాకు కాంగ్రెస్ పంపింది. లోక్‌సభలో కాంగ్రెస్ పార్టీ డిప్యూటిలీడర్, చీఫ్ విప్, ఇదనదరు విప్‌లను కాంగ్రెస్ పార్లీమెంటరీపార్టీచైర్‌పర్సన్ సోనియా గాంధీ నియమించారని ఎఐసిసి ప్రధాన కార్యదర్శి కెసి వేణుగోపాల్ తెలిపారు. లోక్‌సభ స్పీకర్ ఓంబిర్లాకు ఈ మేరకు లేఖను సోనియా గాంధీ పంపించారన్నారు. కాగా కేరళ నుంచి ఎనిమిదిసార్లు ఎన్నికైన కొడికున్నిల్ సురేష్ లోక్‌సభలో పార్టీచీఫ్ విప్‌గా వ్యవహరిస్తారని కేసి వేనుగోపాల్ తెలిపారు. విరుద్‌నగర్



ఎంపి మాణికం ఠాగూర్, కిషన్‌గంజ్ ఎంపి మహ్మద్‌జావేద్ లోక్‌సభలో పార్టీ విప్‌లుగా ఉంటారన్నారు. లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్‌గాంధీ మార్గనిర్దేశంలో కాంగ్రెస్, ఇం డియాకూటమి పార్టీలుప్రజల సమస్యలపై శక్తివంతంగా పనిచేస్తాయని వేణుగోపాల్ తెలిపారు.

## నా స్నేహితుడిపై కాల్పులను తీవ్రంగా ఖండిస్తున్నా : ప్రధాని మోడీ

**న్యూఢిల్లీ, జులై 14:** అమెరికా మాజీ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌పై కాల్పుల ఘటన ప్రధాని నరేంద్ర మోడీ తీవ్రంగా ఖండించారు. దీనిపై ఆయన తీవ్రంగా విచారం వ్యక్తం చేశారు. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌పై జరిగిన కాల్పుల ఘటనను యావత్ సమాజం తీవ్రంగా ఖండించింది. ప్రధాన మంత్రి మోడీ సహా అమెరికా మాజీ అధ్యక్షులు, వ్యాపారవేత్తలు ఈ ఘటనపై తీవ్ర విచారం వ్యక్తం చేశారు. ఇలాంటి హింసాయుత ఘటనలకు తీవులేదని ముక్తకంఠంతో ఉద్ఘాటించారు. 'నా స్నేహితుడు డొనాల్డ్ ట్రంప్‌పై దాడిని తీవ్రంగా ఖండిస్తున్నా. ఆయన త్వరగా కోలుకోవాలని ఆకాంక్షిస్తున్నా. ప్రజాస్వామ్య వ్యవస్థ, రాజకీయాల్లో హింసకు తావు లేదు. ఈ ఘటనలో గాయపడివారు త్వరగా కోలుకోవాలని ప్రార్థిస్తున్నానని మోడీ పేర్కొన్నారు.

**ఇలాంటి హింసాయుత ఘటనలకు తావులేదు: - బైడెన్. అమెరికా అధ్యక్షుడు:** అమెరికాలో ఇలాంటి దాడులకు చోటులేదని బైడెన్ అన్నారు.' ఎన్సిల్వేనియాలోని ట్రంప్ ర్యాలీలో జరిగిన కాల్పులు ఘటనపై నాకు సమాచారం వచ్చింది. ఆయన సురక్షితంగా ఉన్నారని తెలిసి నా మనసు కుదుటపడింది. ఆయన్ని కాపాడిన సీక్రెట్ సర్వీస్‌కి నా ధన్యవాదాలు. ఆయనతో పాటు ఆయన కుటుంబ సభ్యులు, ర్యాలీలో ఉన్నవారంతా క్షేమంగా ఉండాలని ప్రార్థిస్తున్నా. ఇలాంటి ఘటనల్ని ఖండించటంలో యావత్



దేశం ఏకతాటిపై నిలవాల్సిన అవసరం ఉంది' 'ట్రంప్‌పై జరిగిన కాల్పుల్లో ఆయనకు పెద్దగా ప్రమాదమేమీ జరగలేదని తెలిసి ఊరట చెందాను. ఆయనతోపాటు ఈ కాల్పుల్లో గాయపడిన వారందరి క్షేమం కోసం ప్రార్థిస్తున్నాం. ఆయనతోపాటు కాల్పుల్లో గాయపడిన వారంది క్షేమం కోసం ప్రార్థిస్తున్నాను. ట్రంప్‌ను కాపాడిన సీక్రెట్ సర్వీస్ సహా ఇతర సిబ్బందికి కృతజ్ఞతలు. ఇలాంటి హింసకు అమెరికాలో స్థానం లేదు. సీక్రెట్ సర్వీస్ సహా సిబ్బందికి కృతజ్ఞతలు ఇలాంటి హింసకు అమెరికాలో స్థానం లేదు. మనందరం ఈ అసహ్యకరమైన చర్యను ఖండించాలి. ఇది మరింత హింసకు దారితీయకుండా చూసేందుకు మన వంతు కృషి చేయాలని ఉపాధ్యక్షురాలు కమలా హ్యారిస్ అన్నారు. 'తనపై జరిగిన పిరికిపందల దాడి నుంచి ట్రంప్ సురక్షితంగా బయటపడ్డారని తెలిసిన నేను, నా సతీమణి లారా ఊరట చెందాం. వేగంగా స్పందించి ఆయన్ని కాపాడిన సీక్రెట్ సర్వీస్ సిబ్బందిని అభినందిస్తున్నామని మాజీ అధ్యక్షుడు జార్జ్ డబ్ల్యూ బుష్ వ్యాఖ్యానించారు.

'పెన్సిల్వేనియా లో జరిగిన అర్థరహిత హింసలో గాయపడినా నా తండ్రి ట్రంప్ సహా ఇతరుల కోసం ప్రార్థిస్తున్న ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు. సీక్రెట్ సర్వీస్ సహా ఇతర సిబ్బంది వేగంగా స్పందించి తీసుకున్న చర్యలకు వారికి కృతజ్ఞతలు. ఈ దేశ క్షేమం కోసం మేం ఎప్పుడూ ప్రార్థిస్తూనే ఉంటాం. లవ్‌యూడాడీ' అని ట్రంప్ కుమార్తె ఇవాంక ట్రంప్ సోషల్ మీడియాలో పోస్టుచేసారు.

ట్రంప్ త్వరగా కోలుకోవాలని కోరుకుంటున్నా. ఈ సందర్భంగా ఆయన అధ్యక్ష అభ్యర్థిత్వానికి నా పూర్తి మద్దతు ప్రకటిస్తున్నా. అమెరికా ఇలాంటి కఠినమైన సమయాన్ని రూజ్‌వెల్ట్ సమయంలో ఎదుర్కొంది. సీక్రెట్ సర్వీస్ అసమర్థత లేదా ఉద్దేశపూర్వకంగా నిర్లక్ష్యం చేసి ఉండాలి. వారు వెంటనే రాజీనామా చేయాలని టెస్లా అధినేత ఎలాన్ మస్క్ అన్నారు.

'అమెరికా మాజీ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌పై జరిగిన హత్యాయత్నం నన్ను తీవ్రంగా ఆందోళనకు గురిచేసింది. ఇలాంటి చర్యలను అత్యంత కఠినంగా ఖండించాలి. ఆయన త్వరగా సంపూర్ణంగా కోలుకోవాలని ప్రార్థిస్తున్నాని లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ పేర్కొన్నారు.

## చట్టవిరుద్ధ విధానాల వల్లనే ఈ దాడి
### ట్రంప్‌పై దాడిపట్ల రష్యా స్పందన

**మాస్కో, జులై 14:** అమెరికా మాజీ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌పై హత్యాయత్నం జరిగిన నేపథ్యంలో రష్యా స్పందించింది. అమెరికా చట్ట విరుద్ధమైన విధానాలను ప్రేరేపించిన ఫలితమే ఈ దాడి అని విమర్శించింది. విద్వేషాలను రెచ్చగొట్టే చర్యలకు పాల్పడవద్దని అమెరికాకు హితవు పలికింది. ఉక్రెయిన్ సాయిన్ని నిలిపివేసి.. ఆ మొత్తంతో అమెరికా హితవు పలికింది. ఉక్రెయిన్‌కు సాయాన్ని నిలిపివేసి.. ఆ మొత్తంతో అమెరికాకు శాంతి భద్రతలను బలోపేతం చేసుకోవచ్చని రష్యా విదేశాంగ అధికార ప్రతినిధి మారియ జఖరోవా తెలిపారు. అధికారంలోకి వస్తే ఉక్రేయిన్‌కు మద్దతు ఉపసంహరిస్తానని ట్రంప్ పరోక్షంగా చెప్పడంతో ఆయనపై హత్యాయత్నం జరిగిందని ఆరోపించారు. ఈ చర్యను తీవ్రంగా ఖండిస్తున్నట్లు జఖరోవా తెలిపారు. ఉక్రెయిన్ ఆయుధ సహకారం చేసే నాయకులను అమెరికా ప్రజలు ఎన్నుకున్నారని విమర్శించారు. ఈ తరహా చర్యలే రష్యా అధ్యక్షుడిపైనా దాడులకు ప్రేరేపించాయన్నారు. కీవ్‌కు సాయం చేసే బదులు.. ఈ మొత్తాన్ని అమెరికా పోలీస్ వ్యవస్థ బలోపేతానికి వినియోగించుకోవచ్చని సూచించారు. తద్వారా దేశంలో శాంతి భద్రతలు అదుపులో ఉంటాయని చెప్పారు. ప్రస్తుత అధ్యక్షుడు బైడెన్ నేతృత్వంలో ఉక్రె యిన్‌కు అమెరికా అండగా నిలుస్తోంది. రష్యాతో యుద్ధానికి అత్యాధునిక ఆయుధాలను సమకూ రుస్తోంది. అయితే, నవంబర్‌లో జరిగే అధ్యక్ష ఎన్నికల్లో ఒకవేళ ట్రంప్ విజయం సాధిస్తే.. ఉక్రెయిన్‌కు సాయం కొనసాగిస్తారా? లేదా అన్నది ప్రశ్నార్థకంగా మారింది. తాను అధ్యక్షుడిగా ఎన్నికైతే రష్యా-ఉక్రెయిన్ సమస్యను త్వరితి గతిన పరిష్కరిస్తారని ట్రంప్ సంకేతాలిచ్చారు. దీంతో కీవ్ భయపడుతోంది. ఆయుధ సహకారాన్ని నిలిపివేస్తారేమనని అనుమానిస్తోంది. మరోవైపు రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ కూడా ట్రంప్ వ్యాఖ్యలను సీరియస్‌గా తీసుకున్నట్లు వెల్లడించారు.

## బిజెపి గూటికి హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ రోహిత్ ఆర్య



**భోపాల్,జులై 14:** మధ్యప్రదేశ్ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ రోహిత్ ఆర్య భారతీయ జనతా పార్టీలో చేరారు. పదవీ విరమణ చేసిన దాదాపు మూడు నెలల అనంతరం ఆయన ఈ నిర్ణయం తీసుకున్నారు. భోపాల్‌లో జరిగిన కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర విభాగం చీఫ్ డాక్టర్ రాఘవేంద్ర శర్మ ఆధ్వర్యంలో పార్టీ కండువా కప్పుకున్నారు. 1962 ఏప్రిల్ 28న జన్మించిన జస్టిస్ ఆర్య 1984 ఆగస్టులో న్యాయవాదిగా విధుల్లో చేరారు. 2003 ఆగస్టు 26న మధ్యప్రదేశ్ సీనియర్ న్యాయవ్యాదిగా నియమితులయ్యారు. 2013 సెప్టెంబర్ 12న మధ్యప్రదేశ్ న్యాయమూర్తిగా నియమితులైన ఆయన..2015 మార్చి 26న శాశ్వత న్యాయమూర్తిగా బాధ్యతలు స్వీకరించారు. తన వృత్తిజీవితంలో అనేక కేసులను పరిష్కరించి తనకంటూ గుర్తింపు సంపాదించారు. 2021లో ఇండోర్‌లో జరిగిన న్యూ ఇయర్ ఈవెంట్‌లో చెలరేగిన మతరపరమైన ఘర్షనలు, హాస్య నటులు మునావర్ ఫరూకీ, నలిన్ యాదవ్ కోవిడ్ -19 ప్రొటోకాల్‌ను ఉల్లంఘించిన కేసులను విచారించారు. 2020లో మరొక ముఖ్యమైన కేసులో యువతితో అసభ్యంగా ప్రవర్తించిన కేసులో ఓ నిందితుడికి బెయిల్ మంజూరు చేస్తూ..యువతితో అతడికి రాఖీ కట్టించారు. ఇకపై తనను ఓ సోదరిగా భావిం చాలని ఆమెకు ఎటువంటి హాని చేయకుడదని షరతులు విధించారు. కాగా ఈ తీర్పు పలువురు విమర్శించడంతో సుప్రీం కోర్టు రద్దు చేసింది.

## ట్రంప్‌పై కాల్పులు.. భారీగా పెరిగిన విజయావకాశాలు!

**వాషింగ్టన్, జులై 14:** పెన్సిల్వేనియాలో ఎన్నికల ప్రచార కార్యక్రమం సందర్భంగా అమెరికా మాజీ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌పై ఓ దండగుడు కాల్పులు జరిపిన ఘటన ప్రపంచవ్యాప్తంగా చర్చనీయాంశంగా మారింది. ఈ ఘటన తర్వాత ట్రంప్ విజయావకాశాలు భారీగా పెరిగినట్లు తెలుస్తోంది. పోల్‌స్టర్ తాజా నివేదికలో వెల్లడించింది. ఈ దాడి అనంతరం ట్రంప్‌కు ప్రజల్లో మద్దతు ఒక్కసారిగా 8 శాతం పెరిగినట్లు పేర్కొంది. దీంతో ఆయన ప్రస్తుత అధ్యక్షుడు జోబైడెన్ కంటే బాగా ముందంజలో ఉన్నట్లు తెలు స్తోంది. ట్రంప్ అధ్యక్షుడిగా గెలిచేందుకు 70 శాతం అవకాశాలున్నట్లు అంచనా వేసింది. అంతేకాకుండా ప్రచారానికి విరాళాలు పెరిగినట్లు స్థానిక మీడియా కథనాలు పేర్కొన్నాయి.

**ట్రంప్‌పై నెట్టింట ప్రశంసలు**

తనపై బుల్లెట్లు దూసుకొచ్చినా ఆయన భయపడలేదు. పైకి లేచి 'ఫైట్.. ఫైట్' అంటూ నినాదాలు చేశారు. దీనికి సంబంధించిన ఫొటోలు, విడియోలు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. ఆయన ఆత్మస్థైర్యంతో మరింత ప్రజాభిమానాన్ని సొంతం చేసుకున్నట్లు తెలుస్తోంది. ట్రంప్‌కు మద్దతు తెలుపుతూ నెట్టింట కామెంట్లు గుప్పిస్తున్నారు. కాగా అమెరికాలో ఈ యేడాది నవంబరులో అధ్యక్ష ఎన్నికలు జరగనున్న సంగతి తెలిసిందే. రిపబ్లికన్ పార్టీ అభ్యర్థిగా అధ్యక్ష రేసులో దిగిన ట్రంప్ విజయం కోసం తీవ్రంగా యత్నిస్తున్నారు.

ఈ క్రమంలోనే పెన్సిల్వేనియాలోని బట్లర్‌లో ఏర్పాటు చేసిన ప్రచార కార్యక్రమంలో ఆయన మాట్లాడుతుండగా ఓ భవనంపై నక్కిన దుండగుడు కాల్పులు జరిపాడు. ఈ ఘటనలో మాజీ అధ్యక్షుడి కుడి చెవికి గాయమైంది. వేగంగా స్పందించినందుకు అమెరికా సీక్రెట్ సర్వీస్ సిబ్బంది ఆయన్ను కాపాడారు.

## మణిపూర్‌లో కాల్పులు.. సిఆర్‌పిఎఫ్ జవాన్ మృతి

**ఇంఫాల్, జులై 14 :**మణిపూర్‌లో సాయుధ దుండగుల హింసాత్మక దాడులు కొనసాగుతున్నాయి. ఆదివారం మణిపూర్‌లోని జిరి బామ్‌లో సెంట్రల్ రిజర్వుడు పోలీసు ఫోర్స్, రాష్ట్ర పోలీసులు సంయుక్తంగా గాలింపు చర్యలు చేపట్టారు. ఈ క్రమంలో సాయుధ తిరుగుబాటుదారులు కాల్పులు జరిపారు. ఈ



కాల్పుల్లో సిఆర్‌పిఎఫ్ జవాన్‌తో పాటు మరో ముగ్గురు గాయపడ్డారు. ఉదయం 9.40 గంటలకు గుర్తుతెలియని దుండగుడు 20వ సిఆర్‌పిఎఫ్ బెటాలియన్‌పై కాల్పులు జరిపినట్లు పోలీసు అధికారులు తెలిపారు. సిఆర్ పిఎఫ్ బలగాలు, పోలీసులు మాన్‌బంగ్ గ్రామం లో చేపట్టిన సెర్చ్ ఆపరేషన్ సమయంలో జరిగినట్లు పేర్కొన్నారు. ఈ కాల్పుల్లో సిఆర్‌పిఎఫ్ జవాన్ అజయ్‌కుమార్ (43), జిరి బాగ్ ఎస్ఐతోపాటు ముగ్గురికి గాయాలు అయి నట్లు అధికారులు తెలిపారు. ఇక.. ఇటీవల కాలంలో జిరిబామ్ ప్రాం తంలో పలు హింసాత్మక ఘటనలు చోటు చేసుకుంటు న్నాయి. జూన్‌లో కుకీ, మైతేయి వర్గాల మధ్య చోటు చేసుకున్న ఘర్షణల్లో సుమారు 70 ఇళ్లు, పోలీసు పోస్టులకు తిరుగుబాటుదారులు నిప్పంటించారు.

## ఉత్తర, దక్షిణభారత్‌ను వణికిస్తున్న వర్షాలు, వరదలు

**న్యూఢిల్లీ,జులై 14:** ఈశాన్యరాష్ట్రాలనుంచి ఇటు ఉత్తర భారత్‌ను కూడా వర్షాలు, వరదలు వణికిస్తున్నాయి. ఉత్తరాఖండ్‌లో పోటెత్తిన వరదలకు చార్‌ధామ్ యాత్రకూడా తాత్కాలికంగా నిలిచిపోయింది. బీహార్,యుపి రాష్ట్రాలతోపాటు దక్షిణాదిలోని తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు రాష్ట్రాలను వరదలు వర్షాలు వణికిస్తున్నాయి. బీహార్‌లో బాగమతి నది పొంగి ప్రవహిస్తుండటంతో ఇళ్లలోనికి వరదనీరు వచ్చిచేరింది. ముజఫరాపూర్‌లో ఇళ్లు, పాఠశాలల్లోకి వరదనీరుచేరిపోయింది. జిల్లాలోని సుమారు 18 పంచాయతీల్లో ఇదే పరిస్థితి నెలకొన్నది. వరదలకారణంగా అనేక కుటుంబాలకు జిల్లా కేంద్రంతో కనెక్టివిటీ కట్ అయిపోయింది. జిల్లాలోని అనేక గ్రామాల్లో ఉన్న విద్యాసంస్థలన్నీ వరదనీటితో నిండిపోయాయి. సకాలంలో స్కూళ్లకు చేరినా మోకాలిలోతు నీటిలో నిలుచని ఉన్నామని ఉపాధ్యాయలు చెపుతున్నారు. అందుకోసమే చిన్నారులకు శెలవులు ప్రకటించారు. బర్రి, బాస్ఘట్ట పంచాయతీలు వందలాది ఇళ్లలోకి వరదనీరు వచ్చిచేరింది. అలాగే నదీ తీరం వెంబడి గట్టు కోతకు గురవుతుండటంతో మరింత ముంపు పరిస్థితి ఏర్పడింది. బాగమతి నది గాంజియానుంచి బకూచిచౌక్‌వరకూ ఈ నదికి వచ్చిన వరదలతో ఈప్రాంతాలన్నీ సతమతం అయ్యాయి. బాగమతి నదీనీటిమట్టం మరింతపెరిగినట్లు తేలిందని కాత్రా సర్కిల్ అధికారి మధుమిత కుమారి వెల్లడించారు. అందువల్లవెంటనే ఈప్రాంతాలన్నింటికీ పడవ లను పంపించినట్లు ఆమె తెలిపారు. తమిళ నాడులోని తీరప్రాంత జిల్లాలన్నింటికీ భారీ వర్షాల తాకిడి ఎక్కువ ఉంది. అలాగే చెన్నైలో కురుస్తున్న భారీ వర్షాలకు అనేకప్రాంతాల్లో నివాసితులు ఇళ్లు ఖాళీచేసి సురక్షితప్రాంతాలకు తరలివెళ్లారు. ఎప్పటికప్పుడు వరదపరిస్థితిని సమీక్షిస్తున్న వాతావరణశాఖ మరో మూడు రోజుల పాటు ఇవే పరిస్థితులు కొనసాగుతాయని అన్నారు. చెన్నైలో ఈ వారం మొత్తం విభిన్న వాతావరణ సూచనలు వచ్చాయి. ఒకమోసనతరునుంచి భారీ వర్షాలు ఉరుములు మెరుపులతో కూడిన వర్షాలు అక్కడక్కడా ప్రజలను భయాందోళనలకు గురిచేసాయి. చెన్నైనగరంలో ఉన్న 40 లోతట్లు ప్రాంతాల్లో ఉపద్రవ నివారణ చర్యలుచేపట్టామని



చెన్నై కమిషనర్ వెల్లడించారు. మోటార్ల సా యంతో నీటిని బయటకు విడుదల చేస్తున్నట్లు తెలిపారు. ఇదే పరిస్థితి చెన్నై, ఇతర తమిళనాడు కోస్తాప్రాంతానికి మరో నాలుగు రోజులుపాటు కొనసాగుతుందని వాతా వరణశాఖ హెచ్చరికలు జారీ చేసింది.



జ్యోతి వెలిగించి కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న త్రిపుర గవర్నర్ ఇంద్రసేనారెడ్డి

# హోమియోపతి మెడిసిన్‌కు ఎలాంటి సైడ్‌ఎఫెక్టులుండవు

## త్రిపుర గవర్నర్ ఇంద్రసేనారెడ్డి

**హైదరాబాద్ (తార్నాక), జులై 14, ప్రభాతవార్త:** హోమియోపతి మెడిసన్‌కు ఎలాంటి సైడ్ ఎఫెక్ట్ ఉండవని మందులు అతి తక్కువకే లభిస్తాయని త్రిపుర గవర్నర్ ఇంద్రసేనా రెడ్డి పేర్కొన్నారు. దేవ్స్ హుమియోపతి మెడికల్ కాలజ్ అండ్ హాస్పిటల్ ప్రిన్సిపల్ మర్రి రంగా రెడ్డి ఆద్వర్యంలో ఆదివారం నేషనల్ హుూమియోపతి సెమినార్‌ను తార్నాకలోని ఐఐసీటీలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన గవర్నర్ ఇంద్రసేనా రెడ్డి మాట్లాడుతూ ఇలాంటి సదస్సుల వల్ల డాక్టర్లు రీసర్చ్ చేసిన వాటిని విద్యార్థులతో పంచుకోవడానికి ఎంతో ఉపయోగపడుతాయన్నారు. ఆయూష్ కింద ఉన్న మెడిసిన్స్ వల్ల యునాని అలోపతి, ఆయుర్వేదిక్, నేచురోపతి లాంటి మందుల ద్వార ఎలాంటి సైడ్‌ఎఫెక్ట్ లేకుండా తక్కువ ధరల్లో మందులు లభిస్తాయని వీటిని ప్రజలు ఉపయోగించుకోవాలని సూచించారు. కేంద్ర ప్రభుత్వం వైద్యం కోట్లది రూపాయలను ఖర్చుచేస్తుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఇలాంటి అవకాశాలను సద్వినియోగపర్చుకోవాలని పేర్కొన్నారు. అంతకు ముందు ప్రొ.డా. లింగారావు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో పలువురు విధ్యార్థులు, వైద్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# నాన్‌డ్యూటీ పెయిడ్ లిక్కర్‌పై ఎక్సైజ్ శాఖ దృష్టి

## ఫంక్షన్లలో అనుమతి లేకుండా భారీస్థాయిలో వినియోగం

### అక్రమమద్యం తెస్తే చర్యలు తప్పవని హెచ్చరిక

**హైదరాబాద్, జులై 14, ప్రభాతవార్త:** తెలంగాణలో నాన్ డ్యూటీ పెయిడ్ లిక్కర్ (ఎన్‌డిపిఎల్) పై ఎక్సైజ్, ఎన్‌ఫోర్స్‌మెంట్ శాఖ దృష్టి సారించింది. విందులు, ఈవెంట్లలో భారీ స్థాయిలో అక్రమ మద్యం వినియోగిస్తే ఇకపై చర్యలు తప్పవని హెచ్చరించింది. విదేశాల నుంచో ఇతర రాష్ట్రాల నుంచో మద్యం అక్రమంగా తీసుకొచ్చి ప్రైవేటు పార్టీలు చేసుకుంటే ఎంతటి వారినైనా వదిలి పెట్టేది లేదని స్పష్టం చేసింది. రాష్ట్రంలో ఇటీవలి కాలంలో ఎన్‌డిపిఎల్ కేసులు పెరుగుతుండటంతో ఎక్కడికక్కడ స్పెషల్ డ్రైవ్‌లు చేపట్టాలని ఎక్సైజ్ కమిషనర్ శ్రీధర్, ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టర్ విబి కమలాసన్ రెడ్డి ఆ శాఖ అధికారులను ఆదేశించారు. రాష్ట్రంలో ఎక్కడ ఫంక్షన్లు, పార్టీలు జరిగినా అక్కడ సిట్టింగ్ ఆప్షన్ ఉంటే తప్పనిసరిగా మఫ్టీలో నిఘా పెట్టాలనీ స్పష్టం చేశారు. ఇతర రాష్ట్రాల నుంచి వచ్చే కల్తీ మద్యాన్ని అరికట్టేందుకు కఠిన చర్యలు తీసుకోవాలనీ, 100 నుంచి 200 మంది ఆ పై హాజరయ్యే ప్రతీ ఫంక్షన్‌లోనూ తప్పనిసరిగా నిఘా పెట్టాలని సూచించారు. కాగా, ఇప్పటికే ఫంక్షన్లు, పార్టీలలో ఎన్‌డిపిఎల్ వినియోగంపై నిఘా పెట్టిన ఎక్సైజ్, ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు గత 4 నెలల్లో 302 కేసులు నమోదు చేశారు. ఫంక్షన్లలో మద్యం సిట్టింగ్ కావాలంటే తప్పనిసరిగా పర్మిషన్ తీసుకోవాలనీ, దొంగచాటుగా తీసుకొస్తే ఉపేక్షించేది లేదని ఎక్సైజ్ కమిషనర్ శ్రీధర్, ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టర్ విబి కమలాసన్ రెడి స్పష్టం చేశారు. ఈ ఏడాది ఇప్పటి వరకు 302 కేసులు నమోదు చేయడంతో పాటు 165 మందిని అదుపులోకి తీసుకున్నట్లు చెప్పారు. అలాగే, 35 వాహనాలు, రూ.61.13 లక్షల విలువ చేసే మద్యాన్ని సీజ్ చేశామన్నారు. ఇక నుంచి ఫంక్షన్లు, పార్టీలపై స్పెషల్ డ్రైవ్ చేపట్టాలనీ, లేకపోతే అధికారులపై చర్యలు తప్పవని స్పష్టం చేశారు.

# ఉద్యమకారులకు ఇచ్చిన హామీలపై అసెంబ్లీ సమావేశాల్లో బిల్లు ప్రవేశపెట్టాలి

## రాష్ట్ర ఉద్యమకారుల ఫోరం డిమాండ్

**హైదరాబాద్ (అల్వాల్), జులై 14, ప్రభాతవార్త:** ఎన్నికలు సందర్భంగా ఉద్యమకారులకు ఇచ్చిన హామీలు అమలుకు సంబంధించి అసెంబ్లీ సమావేశాలులో బిల్లు ప్రవేశ పెట్టాలని రాష్ట్ర ఉద్యమకారుల ఫోరం డిమాండ్ చేసింది. ఆదివారం అల్వాల్‌లో రాష్ట్ర కమిటీ సమావేశం జరిగింది. ఫోరం చైర్మన్ చీమ శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి పటోళ్ళ సురేందర్ రెడ్డిలు ఆద్వర్యంలో జరిగిన సమావేశానికి రాష్ట్ర నలుమూలలు నుంచి ప్రతినిధులు తరలివచ్చారు. సమావేశంలో పలు డిమాండ్లును ప్రభుత్వం ముందు ఉంచింది. సెప్టెంబరు 1వ తేదీన రవీంద్రభారతిలో ఉద్యమకారులకు ఘన సన్మానం, ప్రతి మండల కేంద్రంలో ఫోరం కోసం భవనం, తెలంగాణా సాధక డాక్యూమెంటరీ ద్వారా ప్రతి ఉద్యమకారుడి చరిత్రను రికార్డు చేయడం, ఆర్ఎంపి, పిఎంపి సమస్యలుపై కమిటీ ఏర్పాటు, ఉద్యమకారులకు 250 గజాలు స్థలం కేటాయింపు అంశాలను తక్షణ అమలు చేయాలని సమావేశంలో తీర్మానించింది. సీఎం రేవంత్‌రెడ్డి ఎన్నికలు సందర్భంగా ఇచ్చిన హామీలుపై అసెంబ్లీ సమావేశాలులో బిల్లు ప్రవేశ పెట్టి స్పష్టమైన ప్రకటన చేయాలని ఫోరం చైర్మన్ చీమ శ్రీనివాస్ కోరారు. ఈ సమావేశంలో నేతలు దయానంద్, కొండస్వామి, సందీప్, కిరణ్, భాస్కర్, ఎం.శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# ఇంటర్, డిగ్రీ, పాలిటెక్నిక్ ఉద్యోగుల బదలీలకు మార్గదర్శకాలెప్పుడు?

## ఐదు రోజుల్లో ముగియనున్న బదలీలపై నిషేధం

## ఇప్పటికీ విడుదల కాని మార్గదర్శకాలు

## ఆందోళనలో బోధన, బోధనేతర సిబ్బంది

**హైదరాబాద్, జులై 14, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని ప్రభుత్వ ఉద్యోగుల బదలీలకి అనుమతిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఈ నెల 3న బదలీలపై బ్యాన్‌ను ఎత్తేసింది. బదలీలపై బ్యాన్ ఎత్తివేయడంతో రాష్ట్రంలోని వివిధ ప్రభుత్వ శాఖలకి చెందిన ఉన్నతాధికారులు ఆయా శాఖల్లో బదలీలకి సంబంధించిన మార్గదర్శకాలను జారీ చేశారు. శాఖల మార్గదర్శకాల ఆధారంగా ఆయా శాఖల్లో బదలీలను చేపడుతున్నారు. అయితే రాష్ట్రంలో ఇంటర్ విద్య, కళాశాల విద్య, సాంకేతిక విద్య శాఖలకి చెందిన బోధన, బోధనేతర సిబ్బందికి సంబంధించిన బదలీల మార్గదర్శకాలను ఇప్పటి వరకు ఉన్నతాధికారులు విడుదల చేయలేదు. రాష్ట్రంలోని సాధారణ బదలీలపై బ్యాన్‌ను ఎత్తేస్తూ ఆర్థిక శాఖ ఈ నెల 3న జీవో ఎంఎస్ నంబర్ 80ని జారీ చేసింది. అందులో రాష్ట్రంలోని ప్రభుత్వ ఉద్యోగులకి బదలీలపై ఉన్న బ్యాన్‌ను ఈ నెల 5 నుంచి 20 వరకు ఎత్తేస్తున్నట్లు ప్రకటించింది. ఈ ఉత్తర్వులు వెలువడి ఇప్పటికే 13 రోజులైంది. ప్రభుత్వం ప్రకటించిన బ్యాన్ ఎత్తివేతలో మరో ఐదు రోజులు మాత్రమే సమయం ఉంది.

ఈ 5 రోజుల్లో ఇంటర్, డిగ్రీ, సాంకేతిక విద్య శాఖల్లోని ఉద్యోగులు, సిబ్బంది బదలీలకి సంబంధించిన మార్గదర్శకాలు జారీ కావాలి.. బదలీల ప్రక్రియ ప్రారంభం కావాలి.. ప్రక్రియ ముగియాల్సి ఉంటుంది. అయితే ఇప్పటి వరకు మార్గదర్శకాలే విడుదల కాకపోవడంతో ఈ మూడు శాఖల్లో బదలీలు జరుగుతాయా? లేదా? అనే ఆందోళనలో బోధన, బోధనేతర సిబ్బంది ఉన్నట్లు తెలుస్తోంది. ఇంటర్ విద్యలో గత ఏడాది రెగ్యులరైజ్ చేసిన సుమారు 3600 మంది కాంట్రాక్ట్ జూనియర్ లెక్చరర్లకి రెండేళ్ల కాలం పూర్తి కాకపోవడంతో.. వారికి బదలీలకి అవకాశం లేనట్లుగా తెలుస్తోంది. కానీ ఇప్పటికే రెగ్యులర్ జేఎల్స్ సుమారు 800 మంది వరకు ఉంటారు.. వారితోపాటు మరికొంత మంది బోధనేతర సిబ్బంది ఉంటారు. ఇక డిగ్రీ కాలేజీల్లో గత ఏడాది రెగ్యులరైజ్ అయిన కాంట్రాక్ట్ డిగ్రీ లెక్చరర్లు సుమారు 400 మంది ఉన్నారు. వారికి రెండేళ్లు పూర్తి కాలేదు.. వారికి బదలీ అవకాశం లేదు. ఇక ఇప్పటికే రెగ్యులర్‌గా ఉన్న సుమారు 1300 మంది డిగ్రీ లెక్చరర్లకి బదలీలకి అవకాశం ఉంది. వారిలో సుమారు 1200 మంది వరకు అయితే తప్పనిసరి బదలీలు చేయాల్సి ఉంటుంది. కారణం 2018లో బదలీలు జరిగాయి. అంటే సుమారు 6 సంవత్సరాలుగా వారు ఒకే ప్రాంతంలో ఉన్నారు. కాబట్టి నిబంధనల మేరకు వారికి బదలీలను చేయాల్సి ఉంటుంది. డిగ్రీ విద్యలో బోధనేతర సిబ్బందికి బదలీలు చేపట్టాల్సి ఉంటుంది. ఇక పాలిటెక్నిక్ కాలేజీల్లో కూడ ఇదే పరిస్థితి గత ఏడాది రెగ్యులరైజ్ అయిన సుమారు 359 మంది పాలిటెక్నిక్ కాంట్రాక్ట్ లెక్చరర్స్ కాకుండా మిగిలిన దాదాపు 1140 మందికి బదలీలు చేపట్టాల్సి ఉంటుంది. ఇంటర్, డిగ్రీ, పాలిటెక్నిక్‌లో రెగ్యులర్‌గా నియమితులైన వారు సుమారు 3300 మంది వరకు బోధనా సిబ్బంది ఉండగా.. మరో 1000 నుంచి 1500 మంది వరకు బోధనేతర సిబ్బంది ఉంటారు. వారందరూ గత 6 ఏళ్లుగా బదలీలకి నోచుకోలేదు. వెంటనే బదలీలకి సంబంధించిన మార్గదర్శకాలను జారీ చేయాలన ఇంటర్, డిగ్రీ, పాలిటెక్నిక్ కాలేజీల అధ్యాపక సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి. మరో 5 రోజుల్లో బదలీలపై బ్యాన్ ముగియనున్న నేపథ్యంలో మార్గదర్శకాలను జారీ చేయాలని డిమాండ్ చేస్తున్నారు. బదలీలకి సంబంధించిన మార్గదర్శకాలను జారీ చేసిన తరువాత బదలీల ప్రక్రియ ముగియడానికి కనీసం మూడు వారాలు పడుతుంది. అంటే ఈ రోజు(జులై15)న మార్గదర్శకాలు జారీ అయిన బదలీల ప్రక్రియ పూర్తి కావడానికి వచ్చేనెల(ఆగస్టు) 5 వరకు కొనసాగే అవకాశం ఉంటుంది. కాబట్టి వెంటనే ఇంటర్, డిగ్రీ, పాలిటెక్నిక్ విద్యలో బదలీలకి అవకాశం కల్పించాలని సంఘాలు డిమాండ్ చేశారు.

# గెజిటెడ్ పర్యవేక్షణాధికారుల ఖాళీలకు పదోన్నతులు కల్పించాలి

## ప్రభుత్వానికి టిఎస్ యుటిఎఫ్ విజ్ఞప్తి

**హైదరాబాద్, జులై 14, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని గెటిటెడ్ పర్యవేక్షణాధికారుల ఖాళీల్లో క్యాడర్ స్ట్రెంగ్త్ ప్రకారం పదోన్నతులు కల్పించాలని టీఎస్ యూటీఎఫ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది. నాన్ గెజిటెడ్ టీచర్ పోస్టులపై మాత్రమే స్టే కొనసాగుతున్నందున గెజిటెడ్ పర్యవేక్షణాధికారుల ఖాళీలకి పదోన్నతులు కల్పించాలని సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఎం జంగయ్య, రాష్ట్ర ప్రధాన కార్య దర్శి చావ రవి ప్రభుత్వానికి విజ్ఞపిన చేశారు. నూతన రాష్ట్రపతి ఉత్తర్వులు 2018 ప్రకారం స్థానిక సంస్థల ఉపాధ్యాయులంటూ ఎవరూ లేరని.. అందరూ పాఠశాల విద్యాశాఖ నియంత్రణలోకి వచ్చారని.. అయితే విద్యా శాఖలోని నాన్ గెజిటెడ్ టీచర్ పోస్టులను ఏకీకృత జిల్లా క్యాడర్‌గా రాష్ట్రపతి ఉత్తర్వుల్లో పేర్కొన్న అంశంపై మాత్రమే హైకోర్టు స్టే కొనసాగుతోందని, అందుకే విద్యాశాఖలోని ఉపాధ్యాయ పోస్టులను మాత్రమే తాత్కాలికంగా వేర్వేరుగా జీవోలు 255, 256, 257ల ద్వారా ఆగస్టు 27, 2021న లోకల్ క్యాడర్‌గా వర్గీకరించారని టీఎస్ యూటీఎఫ్ గుర్తు చేసింది. ఉప విద్యాధికారులు, పర్యవేక్షణాధికారులు, డైట్, బీఈడీ కాలేజీల అధ్యాపకుల పోస్టులను జీవో 158 ద్వారా ఆగస్టు 4, 2021న మల్టీజోనల్ పోస్టులుగా వర్గీకరిం చారని.. ఈ పోస్టులకి ప్రభుత్వ, జిల్లాపరిషత్ పాఠశాలల్లో పనిచేస్తున్న విద్యాశాఖ పరిధిలోని ఉపాధ్యాయులందరూ అర్హులని, ఆయా ఉపాధ్యా యులకి సంఖ్యాబలం ప్రాతిపదికన పదోన్నతులు ఇవ్వాలని టీఎస్ యూటీఎఫ్ డిమాండ్ చేసింది. జిల్లా పరిషత్, మండల పరిషత్ పాఠశాలల ఉపాధ్యాయులను కూడా రాష్ట్రపతి ఉత్తర్వుల్లో చేర్చి లోకల్ క్యాడర్‌గా వర్గీకరించిన పిదప పదోన్నతుల్లో సమాన అవకాశాలు కల్పించే అధికారం రాష్ట్ర ప్రభుత్వానికి ఉంటుందని 2015 సెప్టెంబర్30 సుప్రీంకోర్టులో విస్పష్టమైన తీర్పునిచ్చిందని గుర్తు చేశారు. ఆ తీర్పుకి అనుగుణంగా పీవో 2018 ద్వారా లోకల్ క్యాడర్‌గా వర్గీకరించబడిన ఉపాధ్యాయులం దరూ విద్యాశాఖలోని ఉన్నతస్థాయి పర్యవేక్షణా ధికారుల పదోన్నతులకి అర్హులని తెలిపారు. రాష్ట్రంలో రెండు దశాబ్దాలుగా పర్యవేక్షణా ధికారుల పదవులు భర్తీకాక తీవ్రమైన సంక్షోభం నెలకొందని, ప్రభుత్వం చొరవతీసుకుని వెంటనే ఉప విద్యాధికారులు, మండల విద్యాధికారులు, డైట్, బీఈడీ కళాశాల అధ్యాపకుల పోస్టులను పదోన్నతుల ద్వారా భర్తీ చేయాలని జంగయ్య, చావ రవి ప్రభుత్వాన్ని డిమాండ్



# గల్ఫ్ కార్మికుల వలసలపై మాజీమంత్రి కెటిఆర్ భావోద్వేగ వ్యాఖ్యలు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జులై 14:** గల్ఫ్ దేశాల్లో వలసలపై బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీమంత్రి కల్వకుంట్ల తారక రామారావు భావోద్వేగ వ్యాఖ్యలు చేశారు. ఓ పుస్తకావిష్కరణ సభలో కెటిఆర్ మాట్లాడుతూ... గల్ఫ్‌లో బాధలు, వెతలు తెలుసుకుంటే గుండె తరుక్కుపోతుందన్నారు. స్వయంగా తాను గల్ఫ్ కార్మికులల లేబర్ క్యాంపునకు వెళ్లి పరిశీలించినప్పుడు మొత్తం ఓ డార్మిటరీ మాదిరిగా ఒక్కో రూములో పది మందిని ఇరికిస్తారన్నారు. దుబాయ్ అంటే బుర్జ్ ఖలీఫా, అందమైన భవనాలు మాత్రమే కాదని, వాటి పక్కనే డేరా లాంటి ప్రదేశాల్లో లేబర్ క్యాంపుల్లో అత్యంత అమానీయమైన పరిస్థితులు ఉంటాయన్నారు. లక్ష కోట్లు యేడాదికి ఎన్ఆర్ఐలు ఇండియాకు పంపుతున్నారని, అందులో మూడోవంతు గల్ఫ్ దేశాల నుంచే భారతదేశానికి వస్తున్నాయని పత్రికలు రాశాయని గుర్తు చేశారు. అయితే కార్మికులను కలిసి తాను ఎంత జీతం సంపాదిస్తారని అడిగి షాక్ అయ్యానని అన్నారు. హైదరాబాద్‌లో నిర్మాణ రంగంలో కూడా అంత డబ్బు సంపాదించొచ్చు అన్నారు. అయినా ఇమ్మిగ్రెంట్‌గా మారిన తర్వాత మనలో కష్టపడేతత్వం మరింత పెరుగుతుందన్నారు. అది అమెరికా, అస్ట్రేలియా, దుబాయ్ అయినా సేమ్ మనవాళ్లు అలానే ఆలోచిస్తారన్నారు.

# ఎక్సైజ్ శాఖకు రికార్డు స్థాయిలో ఆదాయం

## లక్ష్యం రూ.45 వేల కోట్లు, ఆరు నెలల్లో సగానికి పైగానే



**హైదరాబాద్, జులై 14, ప్రభాతవార్త:** తెలంగాణలో మద్యం అమ్మకాలు ప్రభుత్వానికి భారీగా ఆదాయాన్ని తెచ్చిపెడుతున్నాయి. గత ఏడాది ఎక్సైజ్ శాఖ ద్వారా ప్రభుత్వ ఖజానాకు రూ.34 వేల కోట్ల ఆదాయం సమకూరింది. ఈ ఆర్థిక సంవత్సరం గతంలో కంటే ఎక్సైజ్ శాఖ ద్వారా రూ.11 వేల కోట్ల అదనపు ఆదాయం అంటే రూ.45 వేల కోట్ల మేర రావాలని ప్రభుత్వం లక్ష్యం నిర్దేశించగా, అందుకు అనుగుణంగా ఖజానా నిండుతున్నది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం 2024 25 తొలి నెల ఏప్రిల్‌లో రాష్ట్రానికి మద్యం అమ్మకాల ద్వారా రూ.1580 కోట్లు, మే నెలలో రూ.3,321 కోట్లు ఆదాయం సమకూరింది. ఇక జూన్ నెలలో దాదాపు రూ.1342 కోట్ల మేర ఆదాయం సాధించడం జరిగింది. మద్యం అమ్మకాల ద్వారా ప్రతీ నెలా సరాసరిగా సుమారు రూ.3 వేల కోట్ల వరకూ ఆదాయం వస్తున్నది. దీంతో గత ఆరు నెలల వ్యవధిలోనే ఎక్సైజ్ శాఖ ద్వారా ప్రభుత్వానికి దాదాపు సగం ఆదాయం సమకూరించింది.

గత ఐదేళ్లలో ఎక్సైజ్ శాఖ ద్వారా ప్రభుత్వానిక వచ్చిన ఆదాయం చూస్తే 2020లో రూ.16 వేల కోట్లు, 2021లో రూ.19 వేల కోట్లు, 2022లో రూ.32 వేల కోట్లు కాగా, రూ.2023లో రూ.34 వేల కోట్లుగా ఉంది. ఈ ఆర్థిక సంవత్సరం రూ.45 వేల కోట్ల ఆదాయం లక్ష్యంగా ప్రభుత్వం నిర్దేశించగా, గత ఆరు నెలల్లో అంతకు దాదాపు సగానికి పైగా ఆదాయం సమకూరింది. దీంతో లక్ష్యానికి మించి ఆదాయాన్ని సాధిస్తామనాన్న విశ్వాసాన్ని ఎక్సైజ్ శాఖ అధికారులు వ్యక్తం చేస్తున్నారు.

# ఎప్‌సెట్-2024 వెబ్‌ఆప్షన్లకు నేటితో గడువు పూర్తి

## కౌన్సెలింగ్‌కు 99,170 మంది దరఖాస్తు

**హైదరాబాద్, జులై 14, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని ప్రభుత్వ, ప్రైవేటు ఇంజనీరింగ్ కాలేజీల్లో బీటెక్ కోర్సుల్లో ప్రవేశాల కోసం నిర్వహించే ఎప్‌సెట్-2024 కౌన్సెలింగ్ ప్రక్రియలో భాగంగా నేటి(సోమవారం జులై 15)తో వెబ్ ఆప్షన్ల గడువు ముగియనుంది. రాష్ట్ర వ్యాప్తంగా శనివారంతో సర్టిఫికెట్ వెరిఫికేషన్ ముగియగా.. హైదరాబాద్‌లో మాత్రం ఆదివారం కూడా కొనసాగించారు. గడువు ముగిసే నాటికి సుమారు 91వేల మందికిపైగా సర్టిఫికెట్ వెరిఫికేషన్ పూర్తయినట్టు తెలుస్తోంది. కౌన్సెలింగ్‌లో భాగంగా ఫీజు చెల్లించి స్లాట్ బుక్ చేసుకోవడానికి శుక్రవారంతో గడువు ముగిసింది. గడువు ముగిసే సమయానికి 99,170 మంది ప్రాసెసింగ్ ఫీజు చెల్లించి స్లాట్ బుక్ చేసుకున్నారు.

ఈ నెల 8 నుంచి వెబ్ ఆప్షన్లకి అవకాశం కల్పించగా.. నేటితో వెబ్ ఆప్షన్ల గడువు ముగియనుంది. ఇప్పటి వరకు 80వేల మందికిపైగా వెబ్ ఆప్షన్లను ఇచ్చినట్టు తెలుస్తోంది. వెబ్ ఆప్షన్లు ఇచ్చిన విద్యార్థులకి ఈ నెల 19న సీట్ల కేటాయింపు చేయనున్నారు.

# గ్రూప్-2, 3 పరీక్షల తేదీలను మార్చాలి

## ప్రభుత్వానికి సిపిఎం విజ్ఞప్తి

**హైదరాబాద్, జులై 14, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని నిరుద్యోగులను దృష్టిలో పెట్టుకొని ఇప్పటికే ప్రకటించిన గ్రూప్-2, గ్రూప్-3 పరీక్షల తేదిలను మార్చాలని సీపీఐఎం తెలంగాణ రాష్ట్ర కమిటీ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది. గ్రూప్-2, 3, డీఎస్సీ అభ్యర్థుల పట్ల పోలీసుల నిర్బంధం ఆపాలని, నిరుద్యోగుల న్యాయమైన సమస్యలను తక్షణమే పరిష్కరించాలని పార్టీ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం డిమాండ్ చేశారు. హైదరాబాద్‌లోని అశోక్‌నగర్ చౌరస్తాలో డీఎస్సీ అభ్యర్థులు వందలాదిగా శనివారం సాయంత్రం నుంచి ఆదివారం తెల్లవారు జాము వరకు భైఠాయించారని గుర్తు చేశారు.

శనివారం రాత్రి డీఎస్సీ అభ్యర్థులు కూడా దిల్‌సుఖ్‌నగర్‌లో ఆందోళన చేశారని తమ్మినేని గుర్తు చేశారు. వారిపై ప్రభుత్వం తీవ్ర నిర్బంధం ప్రయోగించిందన్నారు.

పెద్దఎత్తున అరెస్టులు చేసిందని.. ఈ చర్యలను సీపీఎం తీవ్రంగా ఖండిస్తుందన్నారు. డీఎస్సీ అభ్యర్థులే పెద్ద సంఖ్యలో గ్రూప్-2, 3 పరీక్షలకి కూడా రాయబోతున్నారని.. ఈ నేపథ్యంలో డీఎస్సీ పరీక్షలు ఈ నెల 18 నుంచి ఆగస్టు5 వరకు కొనసాగుతున్నాయని తెలిపారు. ఆ వెంటనే ఆగస్టు 7, 8 తేదిల్లో గ్రూప్ పరీక్షలను నిర్వహించాలని నిర్ణయించారని.. ఈ రెండు పరీక్షల సిలబస్ కూడా వేర్వేరుగా ఉన్నాయన్నారు. రెండు పరీక్షల నిర్వహణలో వ్యవధి కనీసం నెల రోజులైనా ఉండాలని.. అభ్యర్థులు కోరుతున్నారని.. ఈ డిమాండ్ న్యాయమైనదేనని తమ్మినేని అన్నారు. ఈ నేపథనయంలో గ్రూప్ పరీక్షలను వాయిదా వేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం గ్రూప్-2, 3 కలిపి 2171 పోస్టులకి మాత్రమే నోటిఫికేషన్‌ను జారీ చేసిందని.. కానీ నిరుద్యోగులు కోరుతున్నట్టుగా గ్రూప్-2 మరో 2వేల పోస్టులు, గ్రూప్-3 మరో 3వేల పోస్టులు పెంచి తాజా నోటిఫికేషన్‌ను విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

ఎన్నికలకు ముందు మెగా డీఎస్సీ వేస్తామని ప్రకటించిన ప్రభుత్వం.. రాష్ట్రంలో 23వేల ఉపాధ్యాయ పోస్టులు ఖాళీగా ఉండగా.. వాటిలో కేవలం 11,062 పోస్టులకే డీఎస్సీ నోటిఫికేషన్‌ను జారీ చేసిందని గుర్తు చేశారు. ప్రస్తుతం జరగనున్న డీఎస్సీ పరీక్షల అనంతరం మరొక డీఎస్సీని ప్రకటించాలని సీపీఎం తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం డిమాండ్ చేశారు.

# కారులో తరలిస్తున్న బెల్లం పట్టివేత

### ఒకరి అరెస్టు

**హైదరాబాద్, జులై 14, ప్రభాతవార్త :** హైదరాబాద్ తుక్కుగూడ ప్రాంతంలో ఎక్సైజ్ ఎస్టీఎఫ్ టీం కారులో నాటు సారా తయారీకి వినియోగించే బెల్లం అలంను పట్టుకున్నారు. హైదరాబాద్ బేగంబజార్ నుంచి అచ్చంపేట ఆలోని గ్రామానికి బెల్లాన్ని తరలిస్తున్నారనే సమా చారం అందుకున్న ఎక్సైజ్ ఎస్టీఎఫ్ టీం మాటు వేసి పట్టుకున్నారు. ఈ కారులో 960 కేజీల బెల్లం, 100 కేజీల ఆలం, 4.5 లీటర్ల నాటుసారా ఉన్నట్లు గుర్తించారు. కారు డ్రైవర్ బాదావత్ పాండు అనే వ్యక్తిపై కేసు నమోదు చేశారు. ఈ దాడిలో ఎస్టీఎఫ్ ఎస్ఐ ప్రదీప్ రావుతో పాటు సిఐ బిక్ష, ఎస్ఐ బాలరాజు సిబ్బంది కృష్ణ యాదగిరి సతీష్‌లు ఉన్నారు. అచ్చంపేట ఎక్సైజ్ సిఐ కృష్ణయ్యకు అప్పగించారు. కారులో బెల్లాన్ని తరలిస్తున్న సమాచారాన్ని తెలుసుకుని పట్టుకున్న ఎస్టీఎఫ్ సిబ్బందిని ఎక్సైజ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టర్ కమలాసన్ రెడ్డి అభినందించారు.




మీడియా సమావేశంలో మాట్లాడుతున్న ఎసిపి ఎస్వీ రమణమూర్తి

# కట్టుకున్నవాడే కాలయముడు!

## కన్నతండ్రి కర్కశత్వం

## వివాహేతర సంబంధమే ముగ్గురు బలికి కారణం

## మాయమాటలతో భార్యకు కాల్షియం ఇంజక్షన్

## రోడ్డుప్రమాదంగా చిత్రీకరించిన ఘటన

## నిందితుడు డాక్టర్ ప్రవీణ్ అరెస్టు

## కేసును ఛేదించిన సిఐ తుమ్మలపల్లి శ్రీహరి

**రఘునాథపాలెం, జులై 14, ప్రభాతవార్త:** వివాహేతర సంబంధమే కట్టుకున్న భార్యను కడతేర్చిన భర్త కన్నతండ్రే కర్కశత్వంగా వ్యవహరించి కళ్లముందే ముగ్గురుని దారుణంగా హత్యచేసి రోడ్డు ప్రమాదంగా చిత్రీకరించిన ఘటనలో ఆ డాక్టర్ పాపం ఎట్టకేలకు పండింది. మాయమాటలతో భార్యకు కాల్షియం ఇంజక్షన్ పండ్ల రసంలో డ్రగ్స్‌ను వినియోగించి అధిక మోతాదులో భార్యకు కుడిచేతి మణికట్టుపైన ఐవి ఇంజక్షన్ ఇచ్చాడు.స్పృహ కోల్పోయిన తర్వాత ఇద్దరు పిల్లలతో సహా తాను నడుపుతున్న కారును రోడ్డు ప్రమాదంగా చూపుతూ ఏమి ఎరగనట్లుగా పొదల్లోకి తీసుకొని వెళ్లి చిత్రీకరించిన సంఘటన ఉమ్మడి ఖమ్మం జిల్లాలో సంచలనం సృష్టించిన విషయం తెలిసిందే. రఘునాథపాలెం పోలీస్ స్టేషన్‌లో ఆదివారం సాయంత్రం అసిస్టెంట్ కమీషనర్ ఆఫ్ పోలీస్ ఎస్వీ రమణమూర్తి,సిఐ తుమ్మల పల్లి శ్రీహరి,ఎస్సై పోగుల సురేష్ ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వెల్లడించిన వివరాలు ఇల్లా ఉన్నాయి. ఖమ్మం జిల్లా రఘునాథపాలెం మండలం బావోజీ తండాకు చెందిన డాక్టర్ బానోత్ ప్రవీణ్ కొంతకాలం పాటు హైదరాబాద్‌లోని జెర్మంటన్ ఆస్పత్రి నందు మత్తుడాక్టర్‌గా పనిచేసుకుంటూ జీవనం కొనసాగిస్తున్నాడు. అదే ఆస్పత్రిలో కేరళకు చెందిన సోని ప్రాన్సిస్ అనే నర్సు అనే అమ్మాయితో అక్రమ సంబందం కొనసాగిస్తూ గుట్టు చప్పుడు కాకుండా అతని వ్యవహారం కొంత కాలం పాటు కొనసాగింది. ఈ విషయాన్ని పసిగట్టిన భార్య బోడ కుమారి వివాహేతర సంబంధంపై భర్తను నిలదీసిన క్రమంలో తన భార్య పిల్లలు, అడ్డు వస్తున్నారని ఎలాగైనా తొలగించుకోవాలనే ఉద్దేశ్యంతో మట్టుపెట్టాలని పథకం వేశాడు. మే 17వ తేదిన హైద్రాబాద్ నుండి తన సొంత కారు నడుపుకుంటూ భార్య, పిల్లలను తీసుకొని ఖమ్మం చేరుకున్నాడు. మే 28వ తేదిన తనతో పాటు తెచ్చుకున్న డ్రగ్స్ తీసుకొని ఉదయం 10.30గంటల సమయంలో తన భార్యతో ఖమ్మం వచ్చి ఖమ్మంలో పనిముగించుకొని సాయంత్రం నాలుగు గంటలకు తిరిగి తన స్వగ్రామం బావోజీతండాకు బయలుదేరాడు. తన భార్యకు కారు నడుపుతూనే తనకు బాగా వేడి చేసిందని ఇబ్బందిగా ఉందని చెప్పి తాను వెళ్లే దారిలో ఇద్దరం జ్యూస్ తాగుదామని నమ్మించాడు. ఇదే క్రమంలో తన వద్ద ఉన్న కాల్షియం ఇంజక్షన్ తీసుకొంటే తగ్గిపోతుందని నమ్మించి ఖమ్మం నుండి ఇల్లందు వైపు వెళ్లే మార్గంలో చెరుకురసం త్రాగించి ఏమి ఎరగనట్లుగా స్వగ్రామం బయలు దేరాడు. మరల కొద్ది సేపటికి శరీరంలో వేడి ఎక్కువ అవుతుందని భార్యకు మాయమాటలు చెప్పి కొంత దూరం వెళ్లిన తర్వాత ఇంజక్షన్ ఇస్తాను తగ్గిపోతుందని పడుకోమని చెప్పి కారును కోయచలకవైపు మళ్లించి కొంతదూరం వెళ్లాక మట్టిరోడ్డు రాగానే అక్కడ కారు ఆపి తన భార్యకు మరోసారి తన వద్ద కాల్షియం ఇంజక్షన్‌తోపాటు అప్పటికే వెంట తెచ్చుకున్న డ్రగ్స్‌ను కూడా చూపించి ఇది తీసుకుంటే త్వరగా తగ్గుతుందని నమ్మించి అధిక మోతాదులో వినియోగించాడు. భార్య కుడిచేతి మణికట్టుపైన ఐవి ద్వారా ఇంజక్షన్ ఇచ్చిన తర్వాత తన భార్య చనిపోయిందని నిర్ధారించుకొని వెంటనే కారులో ఉన్న ఇద్దరు పిల్లలు నోరుమూసి గొంతు ఆడకుండా చేసి ఒకరి తర్వాత ఒకరిని చంపివేశాడు. దీనిని రోడ్డు ప్రమాదంగా చిత్రీకరించి తనపై ఎలాంటి అనుమానం రాకుండా చేసి కేసును తప్పుదోవ పట్టించి డాక్టర్ ప్రవీణ్ సొంత వాహానం ఏపి39జెఏ1003 మంచుకొండ దాటిన తర్వాత ఎడమవైపుకు ఉన్నపొదల్లోకి తీసుకొని చెట్టుకు గుద్ది ప్రమాదకరంగా చిత్రీకరించారు. ఈ ఘటనలో రఘునాథపాలెం సర్కిల్ ఇన్‌స్పెక్టర్ తుమ్మలపల్లి శ్రీహరి దర్యాప్తు చేపట్టి కేసును ఛేదించడంలో కీలకంగా వ్యవహారించాడు. జిల్లా పోలీస్ కమీషనర్ సునీల్‌దత్ ఆదేశాల మేరకు రఘునాథపాలెం పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేశారు. అనంతరం డాక్టర్ ప్రవీణ్‌ను అరెస్ట్ చేశామని సిఐ శ్రీహరి వెల్లడించాడు.

# విద్యా శాఖకు రూ. 30వేల కోట్లు కేటాయించాలి

## పాఠశాల విద్యకే రూ. 20 వేల కోట్లు

### ప్రభుత్వానికి బడ్జెట్ ప్రతిపాదనలు పంపిన విద్యాశాఖ

**హైదరాబాద్, జులై 14, ప్రభాతవార్త :** రాష్ట్రంలో ఈ నెలలో ప్రవేశపెట్టనున్న బడ్జెట్ కోసం అన్ని శాఖలు తకు శాఖలకి అవసరమైన ప్రతిపాదనలను పంపిస్తున్నారు. అందులో భాగంగా విద్యా శాఖ కూడా తమ ప్రతిపాదనలను పంపించినట్టు తెలుస్తోంది. ఈ ఏడాది విద్యాశాఖకి రూ. 30 వేల కోట్లు అవసరమైనట్టు ప్రతిపాదనలు పంపించినట్టు తెలుస్తోంది. కేవలం పాఠశాల విద్యకే సుమారు రూ. 20వేల కోట్లు అవసరమని ప్రతిపాదనలు పంపినట్టు తెలుస్తోంది. రూ. 20వేల కోట్లలో సుమారు 16వేల కోట్ల వరకు జీత, భత్యాల కోసమే అవసరం కానున్నట్టు తెలుస్తోంది. గత ఏడాది కంటే ఈ ఏడాది అదనంగా నిధులు కావాలని కోరుతూ విద్యా శాఖ తమ ప్రతిపాదనలను పంపించినట్టు తెలిసింది. ఈ ఏడాది సాంకేతిక విద్యా శాఖలో అదనంగా నాలుగు ప్రభుత్వ ఇంజనీరింగ్ కాలేజీలు ప్రారంభించడంతోపాటు కొత్తగా డిగ్రీ, జూనియర్ కాలేజీలను ప్రారంభించిన నేపథ్యంలో వాటిలో అధ్యాపకులతోపాటు.. ఇతర బోధనేతర సిబ్బందికి వేతనాలు ఇతర అవసరాల కోసం అదనంగా నిధులు అవసరం ఉంటాయి కాబట్టి ఈ ఏడాది గతేది కంటే అదనంగా నిధులను కోరుతూ విద్యా శాఖ అధికారులు ప్రతిపాదనలు పంపించినట్టు తెలుస్తోంది. ఈ ఏడాది యూనివర్సిటీలకి కూడా అదనంగా నిధులను కోరినట్టు తెలిసింది.

# భారీ వాహనాల డ్రైవర్లకు కొరవడిన రహదారి భద్రత

## మొన్న ప్రజ్ఞాపూర్, నిన్న కరీంనగర్, తరువాత కొత్తూరులో వరుస దుర్ఘటనలు

## కొత్తూరు దుర్ఘటన కారణంగా బెంగళూరు జాతీయ రహదారిపై రెండుగంటలు స్తంభించిన ట్రాఫిక్

**హైదరాబాద్, జులై 14, ప్రభాతవార్త:** జాతీయ రహదారులపై భారీ లోడ్‌తో ప్రయాణించే భారీ వాహనాలను నడిపే డ్రైవర్లకు రహదారి భద్రతపై కనీస అవగాహన కూడా వుండడం లేదు. చిన్నపాటి వాహనాలతో పోలిస్తే పదుల టన్నుల లోడ్‌తో వెళ్లే భారీ వాహనాల డ్రైవర్లు మరింత అప్రమత్తంగా వుండాల్సిన అవసరం వుంది. భారీ వాహనాలను నడిపే డ్రైవర్లు అనేకసార్లు ట్రాఫిక్ నిబంధనలను పాటించక పోవడం, రహదారి భద్రతను గాలికి వదిలేయడం వల్ల ఘోర ప్రమాదాలు చోటుచేసుకుంటూ అమాయకులు మృత్యువాత పడుతున్నారు. ఈ ప్రమాదాలు కొన్నిసార్లు జాతీయ రహదారులను గంటల తరబడి స్తంభింప చేస్తున్నాయి. శివార్లలోని కొత్తూరులో శుక్రవారం నాడు ఇలాంటి ప్రమాదం జరగగా ఒక మోటారు సైకిలిస్టు మరణించాడు. ఒక లారీ డ్రైవర్ నిర్లక్ష్యంగా వాహనాన్ని నడిపితే అతని వెనుకాల వస్తున్న మరో భారీ వాహన డ్రైవర్ వాహనంపై నియంత్రణ కోల్పోయి పక్క లైన్‌లో ఎదురుగా వెళుతున్న మరో భారీ లారీని ఢీకొన్నాడు. ఈ ఘటనలో భారీ లారీ పల్టీ కొట్టగా దాని పక్కనే వున్న ద్విచక్ర వాహనదారులపై పడింది. ఈ ఘటనలో ఒకరు మరణించగా ఇద్దరు గాయపడ్డారు. ఇదే సమయంలో బెంగళూరు జాతీయ రహదారిపై రెండుగంటలకు పైగా ట్రాఫిక్ జాం ఏర్పడింది.

దేశంలో ఏటా జరుగుతున్న రోడ్డు ప్రమాదాల్లో జాతీయ రహదారుల వాటా 50 శాతానికి పైగా వుంటోంది. రోడ్డు ప్రమాదాలకు మానవ తప్పిదాలు ముఖ్యకారణ ంగా తేలినా వాటిని చక్కదిద్దేందుకు రవాణా, పోలీసు విభాగాలు తీసుకుంటున్న చొరవ శూన్యమని చెప్పాలి. మానవ తప్పిదాలంటే డ్రైవర్ల నిర్లక్ష్యమేనని ముఖ్యంగా భా రీ వాహనాలను నడిపే డ్రైవర్లేనని చెప్పాలి. డ్రైవర్లు విజ్ఞతతో వ్యవహరించి వాహనాలను నడిపితే చాలావరకు ప్రమాదాలను నివారించే వీలున్నా ఈ విషయంలో వారి ని చైతన్యపరిచేందుకు రవాణా, పోలీసు విభాగాలు పెద్దగా శ్రద్ధ వహించడం లేదు. ప్రతీయేటా మార్చి లేదా ఏప్రిల్ నెలలో రోడ్డు భద్రతా వారోత్సవాలు నిర్వహించే ఈ రెండు విభాగాలు తూతూ మంత్రం కార్యక్రమాలతో నెట్టుకొస్తున్నాయనే విమర్శలు వున్నాయి. రోడ్డు భద్రతా వారోత్సవాలకు ప్రభుత్వం ప్రత్యేకంగా నిధులు కూడా ఇస్తున్నా వీటిని సద్వినియోగం చేసి జిల్లాల స్థాయిలో చిన్న వాహనాలతో పాటు భారీ వాహనాల డ్రైవర్లకు రహదారి భద్రతతో పాటు ట్రాఫిక్ నియమాల గురించి పాఠా లు చెబితే బాగుంటుందని నిపుణులు అంటున్నారు. ముఖ్యంగా బస్సులు, లారీల వంటి భారీ వాహనాలను నడిపే డ్రైవర్లకు రహదారి భద్రత, ట్రాఫిక్ నియమాల గురించి సరైన అవగాహన లేక పోవడం వల్లే చాలాసార్లు ప్రమాదాలకు కారకులవుతున్నారు. నాలుగేళ్ల క్రితం ప్రజ్ఞాపూర్ రహదారిపై జరిగిన ప్రమాదంలో 13 మంది మ ృత్యువాతపడ్డా రు. ఈ ప్రమాదానికి ఆర్టీసీ డ్రైవర్, లారీ డ్రైవర్‌లు అతి సమీపం నుంచి మితిమీరిన వేగంగా వెళ్లడం, ఎదురుగా వాహనాలు వస్తున్న విషయాన్ని కూడా గమనించలేక పోవడం వల్ల ఏక కాలంలో నాలుగు వాహనాలు ఒకదానితో మరొకటి ఢీకొనడంతో బస్సులో వున్న వారితో పాటు ఇతర వాహనాల్లో వున్న వారు కూడా దుర్మరణం చెందారు. ఈ ప్రమాదాలకు కారణమైన ఆర్టీసీ, లారీ డ్రైవర్లు సురక్షితంగా బయట పడడం విశేషం. దీని తరువాత కరీంనగర్‌లో జరిగిన ప్రమాదానికి ఓ లా రీ డ్రైవర్ మరో లారీని ఓవర్ టేక్ చేయబోయి ఎదురు గా వసున్న ఆర్టీసీ బస్సుతో పాటు మరికొన్ని వాహనాలను ఢీ కొట్టాడు. ఈ ప్రమాదంలో ఆరుగురు మరణించా రు. మరో 15 మంది తీవ్రంగా గాయపడ్డారు. ఈ ఘటనలో లారీ డ్రైవర్ నిర్లక్ష్యం స్పష్టంగా కనిపిస్తోంది. తనకన్నా ముందు వెళుతున్న లారీని ఓవర్ టేక్ చేయబోయే సమయంలో ఎదురుగా ఏదైనా వాహనం వస్తుందా ....? లేదా...? అన్న విషయాన్ని అతను గమనించలేదు. లారీ డ్రైవర్ ఇలా చేయకుండా వేగంగా దూసుకుపోయి ఆరుగురి మరణానికి కారణమయ్యాడు. ఇక శివార్లలోని కొత్తూరు వై జంక్షన్ వద్ద శుక్రవారం నాడు జరిగిన మరో దుర్ఘటనను పరిశీలిస్తే జాతీయ రహదారులపై వాహ నాలు నడిపే డ్రైవర్ ఇలాకూడా వుంటాడా...? అనిపించకమానదు. మొదట డిసిఎం నడుపుతున్న డ్రైవర్ వున్నట్లుండి కుడివైపుకు వాహనాన్ని మళ్లించాడు. అయితే ఈ విషయాన్ని వెనకాలే వేగంగా వస్తున్న మరో భారీ లారీ డ్రైవర్ గమ నించలేదు. దీంతో వాహనంపై నియంత్రణ కోల్పోయి వై జంక్షన్ వద్ద ఎదురుగా వున్న మార్గంలో దూసుకుపోయి భారీ లోడ్‌తో వెళుతున్న లారీని ఢీకొట్టాడు. దీంతో ఈ లారీకాస్త పల్టీ కొట్టింది. లారీ పల్టీ కొట్టే సమయంలో దానిపక్కన ద్విచక్ర వాహనం పై ఇద్దరు వెళుతున్నారు. లారీ కాస్త వారిపై పడడంతో ఒక వ్యక్తి మరణించగా మరో వ్యక్తి తీవ్రంగా గాయపడ్డాడు. ఇదే సమయంలో ఒక లారీ డ్రైవర్ కూడా గాయపడ్డాడు. ఈ దుర్ఘటనలో మరణాలు తక్కువగానే వున్నా భారీ వాహనాలను నడిపే డ్రైవర్లు జాతీయ రహదారులపై ప్రయాణించే సమయంలో ఇంత నిర్లక్ష్యంగా వుంటే ఎలా అనేది ప్రశ్నగా మారింది. ఈ ప్రమాదం కారణంగా బెంగళూరు జాతీయ రహదారిపై ఇరువైపులా రెండు గంటలకు పైగా ట్రాఫిక్ స్తంభించి పోయింది. రోడ్డుపై పడ్డ లారీలను తొలగించేందుకు పోలీసులు నానాకష్టాలు పడాల్సి వచ్చింది.

**విదేశాల్లో అలా.. భారత్‌లో ఇలా...**

రోడ్డు ప్రమాదాల నివారణ అంశంలో రహదారి భద్రతకు పెద్ద పీట వేస్తామని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పదే పదే ప్రకటిస్తున్నా వాస్తవంలో జరుగుతున్నది మాత్రం దీనికి పూర్తి భిన్నంగా చెప్పాలి. అభివృద్ధి చెందిన దేశాల్లో భారీ వాహనాలు నడిపే డ్రైవర్లకు ఏడాదికి ఒకసారి కచ్చితంగా వారం రోజుల పాటు శిక్షణ ఇస్తారు. ఈ స మయంలో వారి డ్రైవింగ్ నైపుణ్యాలను అధికారులు పరిశీలిస్తారు. ముఖ్యంగా రహదారి భద్రత గురించిన అంశాలపై డ్రైవర్లకున్న పరిజ్ఞానాన్ని ఒకటికి పదిసార్లు పరిశీ లిస్తారు. ఇందులో ఉత్తీర్ణులు కానీ వారి లైసెన్స్‌లను రద్దు చేస్తారు. భారత్ వరకు వస్తే ఒకసారి డ్రైవింగ్ లైసెన్స్ తీసుకుంటే అంతే సంగతులు. లైసెన్స్ వున్న వ్యక్తి త దుపరి ఎలా వుంటున్నాడనే దాని గురించి పట్టించుకోరు. ఈ కారణంగానే చాలా మంది డ్రైవర్లు రహదారి భద్రత గురించి పూర్తిగా మరచిపోతుండగా ఇంకొందరు వీటి ని అసలు పట్టించుకోవడం లేదు.



## సిఎం రేవంత్‌ను కలిసిన సినీనటుడు సాయిధరమ్‌తేజ్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జులై 14:** సినీనటుడు సాయి ధరమ్ తేజ్ ఆదివారం రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని కలిశారు. జూబ్లీ హిల్స్‌లోని నివాసంలో సిఎంను మర్యాదపూర్వకంగా ఆయన కలిశారు.

## కాంగ్రెస్ అంటే అబద్ధపు హామీలు, రాజకీయ మోసం: కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి

**హైదరాబాద్, జులై 14, ప్రభాతవార్త:** కాంగ్రెస్ అంటేనే అబద్దపు హామీలు, అమలు కానీ హామీలు, విఫలమైన గ్యారెంటీలు, రాజకీయ మోసం అని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి అన్నారు. ఈమేరకు ట్వీట్ చేశారు. గ్రూప్స్ పరీక్షలు వాయిదా వేయాలని అశోక్‌నగర్‌లో నిరుద్యోగులు ర్యాలీ చేపట్టిన దానిపై స్పందించారు. ఈ ర్యాలీకి సంబంధించిన వీడియోను పోస్టు చేశారు. యువత గత బిఆర్‌ఎస్ పాలనలో పేపరు లీకేజీలతో ద్రోహానికి గురైతే ఇప్పుడు కాంగ్రెస్ పాలనలో అబద్దపు హామీలు, వీగిపోయిన వాగ్దానాలతో మోసం చేయబడి పూర్తిగా నిర్లక్ష్యానికి గురయ్యారన్నారు. దీంతో యువత వారి భవిష్యత్తు కోసం వీధుల్లోకి వచ్చి పోరాడాల్సి పరిస్థితి ఏర్పడిందన్నారు.

# షిండేతో చంద్రబాబు భేటీ

## ఉభయ రాష్ట్రాల మధ్య పరస్పర సహకారం అవసరమన్న ఎపి సిఎం



ఆదివారం మహారాష్ట్ర సిఎం ఏక్‌నాథ్ షిండేతో భేటీ అయిన ఎపి సిఎం చంద్రబాబు

**విజయవాడ, జులై14,ప్రభాతవార్తప్రతినిధి:** అభివృద్ధి అంశాల్లో రాష్ట్రాల మధ్య పరస్పరం అత్యంత అవసరమని సిఎం నారా చంద్రబాబు నాయుడు వ్యాఖ్యానించారు. పారిశ్రామిక, వ్యవసాయ, ఇరిగేషన్ రంగాల్లో పొరుగు రాష్ట్రాల నడుమ అవగాహన, సమన్వయం ఉండటం వలన ఉభయ ప్రయోజనం ఉంటుందన్నారు. ముంబయి పర్యటనలో భాగంగా ఆదివారం ఎపి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, మహారాష్ట్ర ముఖ్యమంత్రి ఏక్‌నాథ్‌షిండేతో ఆయన అధికారిక నివాసంలో భేటీ అయ్యారు. చంద్రబాబు తమ నివాసమై వర్షకు విచ్చేయడంతో ఏక్‌నాథ్ షిండే ఘన స్వాగతం పలికారు. ఆయన పుష్పగుచ్ఛం అందజేసి శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా ఇద్దరు ముఖ్యమంత్రుల నడుమ తాజా రాజకీయ పరిస్థితులు, పలు రంగాల్లో పరస్పర సహకారం, మౌలిక వసతుల అభివృద్ధి, పలు ఆర్థికంశాలపై చర్చించినట్లు సమాచారం. దాదాపు 40 నిమిషాల పాటు ఇద్దరు ముఖ్యమంత్రుల మధ్య చర్చలు జరిగాయి.

## దేశంలో పెచ్చరిల్లిన దోపిడీ, నిరుద్యోగం

### విప్లవ కవి నిఖిలేశ్వర్ ఆవేదన

**హైదరాబాద్ (సైఫాబాద్), జులై 14, ప్రభాతవార్త:** దేశంలో పెచ్చరిల్లిన దోపిడీ, నిరుద్యోగం కొనసాగుతున్నదని, ప్రభుత్వ విద్య, వైద్యం ప్రజలకు అందక అల్లాడి పోతున్నారని ఆస్తులు అమ్ముకుంటున్నారని ప్రముఖ విప్లవ కవి నిఖిలేశ్వర్ ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ పాఠశాలలు మూత పడుతున్నాయని, ప్రభుత్వ ఆస్పత్రులలో మౌలిక సదుపాయాలు కరవయ్యాయని పాలకులు కార్పొరేట్, ప్రైవేటు సంస్థలకు మొగ్గు చూపుతున్నారని ఆయన ఆరోపించారు.

భారత కమ్యూనిస్టు విప్లవకారుల సమైక్యతా కేంద్రం (మార్క్సిస్టు-లెనినిస్టు) ఆధ్వర్యంలో ఆదివారం బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో జరి గిన భారత విప్లవోద్యమ నిర్మాతలు దేవుల పల్లి వెంకటేశ్వర్‌రావు, తరిమిల నాగిరెడ్డిల సంస్మరణ సభలో ఆయన ముఖ్య అతిధిగా పాల్గొని ప్రసంగిం చారు. వెంకటేశ్వరరావు, నాగిరెడ్డి ప్రజల కోసం ఎన్నో పోరాటాలు, ఉద్యమాలు చేశారని ఆయన కొనియాడారు. వెంకటేశ్వర్‌రావు, నాగిరెడ్డి జీవితాలు ఎంతో ఆదర్శ ప్రాయమై నాయని, వెంకటేశ్వర్‌రావు 3వేల పుటల సాహిత్యాన్ని రచించారని, త్వరలో ఆ సాహిత్యం రాబోతున్నదన్నారు. ఈ సంస్మరణ సభకు వి.ఎస్. వినోద్‌కుమార్ అధ్యక్షత వహించగా, సభలో నవోదయ సాహితీ సాంస్కృతిక సమాఖ్య ప్రతినిధి డా.జతిన్‌కుమార్, కే ంద్రం ప్రతినిధి భాస్కర్, గ్రామీణ పేదల సంఘం నాయకులు జి.వెంకటాద్రి, వి.శ్రీనివాస్‌రెడ్డి, నగర నాయకుడు గోవింద్ తదితరులు పాల్గొన్నారు.



## బిసిల హక్కులు కాపాడాలి

### రాజ్యసభ సభ్యుడు ఆర్.కృష్ణయ్య

**హైదరాబాద్, జులై 14, ప్రభాతవార్త:** రాష్ట్రంలో బీసీలు అధికారంలోకి వస్తేనే వారి సమస్యలు పరిష్కారమై, పరిస్థితులు బాగుపడతాయని రాజ్యసభ సభ్యుడు, బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు ఆర్.కృష్ణయ్య అన్నారు. సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో సోమవారం జరిగిన తెలంగాణ మేధావుల రౌండ్ టేబుల్ కాన్ఫరెన్స్‌లో ఆయన పాల్గొన్నారు. ఈ నేపథ్యంలో ఆయన ప్రసంగిస్తూ, బీసీలు గత 50 యేళ్లుగా తమకు దక్కాల్సిన రాజ్యాంగ బద్ధమైన హక్కులకై పోరాడుతున్నారని తెలిపారు.

ఇక తమ పాలనని సాధిం చేందుకు ప్రతి ఒక్కరూ ప్రతిజ్ఞ తీసుకోవాలని పిలుపునిచ్చారు. అనంతరం కార్యక్రమంలో పాల్గొన్న టీజేఎస్ అధ్యక్షులు కోదండరామ్ మాట్లాడుతూ, విద్య, వైద్యాలను ప్రైవేటు పరం చేయద్దని, గుప్పెడు మంది చేతిలో 80 శాతం మంది భవిష్యత్తు ఉంచడం మంచిది కాదని పేర్కొన్నారు. సభకు అధ్యక్షత వహించిన తెలంగాణ మేధావుల సంఘం చైర్మన్ డాక్టర్ బి.కేశవులు మాట్లాడుతూ, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు బీసీలకు రాజకీయ రిజర్వేషన్లు కల్పించకపోతే, అహింసా మార్గంలో సహాయనిరాకరణ ఉద్యమం చేస్తామని హెచ్చరించారు.

అనంతరం మాజీ ఐఏయస్ అధికారి చిరంజీవులు మాట్లా డుతూ, ప్రభుత్వం బీసీల సబ్ ప్లాన్‌ను అమలు చేసి, మాట ఇచ్చిన ప్రకారం కులగణన జరపాలని, కాంట్రాక్టు పోస్టుల్లో కూడా రిజర్వేషన్లు అమలు చేయాలని చెప్పారు. కార్యక్రమంలో రాజ్యాధికార సమితి అధ్యక్షులు దాసు సురేశ్, కన్వీనర్లు దాసరి కిరణ్, శ్రీనివాసయాదవ్, బండ సురేందర్, సెక్రెటరీలు ఎం.నర్సయ్య, డిఎల్‌ఎన్ చారి, రాహుల్‌దేవ్, వినయ్, బ్రహ్మానందం, శ్యామ్, ప్రొ.ప్రభంజన్‌యాదవ్ తదితరులు పెద్దఎత్తున పాలన్నారు.

# ప్రాజెక్టుల నిర్మాణానికి రూ.19287 కోట్ల నిధులు

## భూసేకరణ కోసం వెయ్యి కోట్లు నిధులు

## కృష్ణానదిపై 10 గోదావరి బేసిన్‌లో 9 ప్రాజెక్టులకు ఎంపిక

## కేటగిరి వారీగా ప్రాజెక్టుల విభజన

**హైదరాబాద్, జులై 14,ప్రభాతవార్త:** తెలంగాణ ప్రభుత్వం సాగునీటి ప్రాజెక్టులను ప్రాధాన్యత క్రమంలో తీసుకొని ఏటా ఐదులక్షల ఎనభై వేల కొత్త ఆయకట్టు సృష్టించాలనే సంకల్పంతో 2024-25ఆర్థిక బడ్జెట్‌లో రూ. 19,287కోట్ల కేటాయించడానికి కార్యాచరణ ప్రణాళిక రూపొందించింది. ప్రాజెక్టుల నిర్మాణంకు అవసరమైన భూసేకరణకు వెయ్యికోట్ల నిధులు వచ్చే బడ్జెట్‌లో కేటాయించాల్సిన అవసరం ఉందని ఇంజనీరు నిపుణులు సూచనలుచేశారు. తెలంగాణలో నిర్మాణంలో ఉన్న వివిధ ప్రాజెక్టుల దశలను బట్టి వాటిని కేటగిరిలుగా విభజించి త్వరితగతిన పూర్తిచేయాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆదేశాలకు అనుగుణంగా బడ్జెట్‌ను రూపొందిస్తున్నట్లు తెలిసింది. తక్కువ ఖర్చుతో స్వల్పకాలంలో ఆయకట్టు కొత్తగా కల్పించే ప్రాజెక్టులను గుర్తించి కేటగిరి వారిగా వాటిని విభజించారు. 2025నాటికి వందశాతం పనులు పూర్తి చేయాలనుకొనే ప్రాజెక్టులను గోదావరి బేసిన్‌లో ఆరు ప్రాజెక్టులను ఎంపిక చేసినారు. వాటి నిర్మాణం పూర్తి చేయడానికి రూ.241కోట్లు వ్యయంచేయాలని నిర్ణయించారు. నీల్వాయి ప్రాజెక్టుకు రూ. 18.47కోట్లు వ్యయంచేసి పూర్తిచేస్తే మంచిర్యాలజిల్లాలో 2,632 ఎకరాలకు సాగు నీరు వస్తుంది. పాలెంవాగు ప్రాజెక్టుకు రూ.17.02 కోట్లు ఖర్చుచేస్తే జయశంకర్ భూపాలపల్లిలో 2,632 ఎకరాలకు నీరు అందుతుంది. పింప్రీ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టుకు నిర్మల్, మత్తడివాగు ఆదిలాబాద్, వరంగల్, మహబూబాబాద్ ఖమ్మం, జనగాం సూర్యాపేట్ జిల్లాలకు సాగుతాగు నీరు అవసరాలు తీర్చే ఎస్సారెస్పీ స్టేజి -2 ,నిర్మల్ జిల్లాలోని సదర్మట్ ప్రాజెక్టు వెంటనే పూర్తిచేసి వెంటనే ఫలితాలు అందించవచ్చని ముఖ్యమంత్రి సూచనల మేరకు ఈ బడ్జెట్‌లో వాటికి నిధులు కేటాయించడానిక ప్రాధన్యత ఇచ్చారు. మరోవైపు కేటగిరి బిలో 19 ప్రాజెక్టులు అవి కృష్ణా బెసిన్‌లో 10 ప్రాజెక్టులు గోదావరి బేసిన్‌లో 8 ప్రాజెక్టునలు తీసుకున్నారు వీటిని 2026 ఆర్థిక సంవత్సరం ముగిసేలోగా పూర్తిచేయాలని నిర్ణయించారు. ఈ ఆర్థిక సంవత్సరం వాటికి 7400 కోట్లు కేటాయించాలని నిర్ణయించారు. ఈ ప్రాజెక్టుల నిర్మాణం కోసం అవసరమైన భూసేకరణ, ముంపుకారణంగా నిర్వాసితులైన వారికి పునరావాసం కోసం కూడా నిధులు కేటాయింపు ఇందులో ఉంటుంది. 2026లో పూర్తి చేయబడే ప్రాజెక్టులతో 6.83లక్షల ఎకరాకలు సాగునీరు అందించాలని నిర్ణయం చేశారు. మహాత్మాగాంధీ కల్వకుర్తి ఎత్తిపోథల పథకంకు రూ.630కోట్లు వ్యయం అవుతందని అంచనావేయడంతో అంత మొత్తం కేటాయింపులు జరిపేందుకు ఆర్థిక శాఖచర్యలు తీసుకొంటున్నది. డిసెంబర్ 2025వరకు పూర్తి చేయాలనే లక్ష్యం పెట్టుకొన్నారు. కల్వకుర్తి ఎత్తిపోతల పరిధిలో ప్రతినియోజకవర్గానికి 4లేదా ఐదు టిఎంసిల సామర్థ్యంలో రిజర్వాయర్ల ఏర్పాటు చేయడానికి ప్రతిపాదనలు తయారు చేస్తున్నారు. గ్రీన్‌ఛానల్ ద్వారానిధులు విడుదల చేయబోతున్నారు. డిండి, ఎస్ ఎల్‌బిసి, పాలమూరు రంగారెడ్డి, గట్టు, తుమ్మిళ్ళ, నారాయణపేట్ కొండగల్, కోయిల్ సాగర్, సీతారామ ఎత్తిపోతల పథకం, కోట్‌పల్లి, చనాకా కొరటా, మోడీకుంటవాగు, చిన్నకాళేశ్వరం ఎఎమ్మార్పీ ఎస్‌ఎల్‌బిసి ప్రాధాన్యతగా తీసుకోనున్నారు. సత్తుపల్లి ట్రంక్‌కెనాల్ పూర్తిచేయడానికి వంద కోట్ల నిధులు కేటాయించబోతున్నారు. 2027 ఆర్థిక సంత్సరంలో పూర్తిచేయాల్సిన ప్రాజెక్టులను కేటగిరి సిలో వుంచారు. వాటికి కూడా నిధులు ప్రతి సంవత్సరం కేటాయింపులుచేయడమే కాకుండా నెలవారిగా ప్రగతి పనులను సమీక్ష చేస్తూ నిధులు అదే నెలలోనే విడుదల చేసేందుకు చర్యలు తీసుకుంటున్నారు. నిధులు విడుదలలో జాప్యం లేకుండా నెలనెలవారిగా 340కోట్లకు తగ్గకుండా చెల్లింపులు చేయాలని గ్రీన్‌ఛానల్ ప్రాతిపదికన నిధుల ప్రవాహం వుండేలా చర్యలు తీసుకొంటూ నీటి పారుదల రంగంలో ప్రాజెక్టులను పరుగులు పెట్టించేందుకు వ్యూహ రచన చేశారు. కేటగిరి సిలో జూరాల నుంచి కోయిల్‌కొండ వరకు 20టిఎంసిల నీటిని పంపింగ్ చేయడానికి ప్రతిపాదనలు తయారు చేయడం డిపిఆర్‌కు నిర్మాణ వ్యయంకు నిధులు సమకూర్చడం చేయబోతున్నారు.

# ప్రజాభవన్‌లో బోనాల సందడి

## నల్లపోచమ్మ ఉత్సవాల్లో సిఎం రేవంత్‌రెడ్డి

## బోనమెత్తిన కొండా సురేఖ, భట్టి సతీమణి నందిని

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జులై 14:** ఆషాడ మాసం సందర్భంగా ప్రజాభవన్‌లోని నల్ల పోచమ్మ దేవాలయంలో బోనాల ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క మల్లు సతీమణి నందిని ప్రజాభవన్‌లో ఆదివారం నల్లపోచమ్మ అమ్మవారికి నిర్వహించిన బోనాల ఉత్సవాలు అంగరంగ వైభవంగా జరిగాయి. ఈ బోనాల ఉత్సవాలకు ముఖ్య అతిథిగా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, రాష్ట్ర మంత్రులు కొండా సురేఖ, ఉద్దిళ్ల శ్రీధర్‌బాబు, పొన్నం ప్రభాకర్, ప్రభుత్వ సలహాదారు వేంరెడ్డి నరేందర్‌రెడ్డి, ఎంపీ చామల కిరణ్‌కుమార్‌రెడ్డి, ఖైరతాబాద్ డిసిసి అధ్యక్షులు రోహిణిరెడ్డిలు హాజరయ్యారు. బోనాల ఉత్సవాలలో పాల్గొనేందుకు ప్రజాభవన్‌కు వచ్చిన సిఎం రేవంత్ రెడ్డి, మంత్రులకు భట్టివిక్రమార్క దంపతులు పుష్ప గుచ్ఛాలు అందించి ఘనంగా స్వాగతం పలికారు. ఆలయ పండితులు బోనాలకు, మహంకాళి అమ్మవారి ఘటానికి ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం మంత్రి కొండా సురేఖ, డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క సతీమణి నందిని, ఎమ్మెల్యే ఎన్.పద్మావతి ఉత్తమ్, తదితర మహిళా ప్రజాప్రతినిధులు బోనం ఎత్తుకోగా సిఎం రేవంత్‌రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కలు మహంకాళి అమ్మవారి ఘటాన్ని ఇంట్లో నుంచి బయటకు తీసుకువచ్చి జోగిని తలపై పెట్టారు. డిప్యూటీ సిఎం నివాసం నుంచి ప్రజాభవన్ ఆవరణలో ఉన్న నల్లపోచమ్మ దేవాలయం వరకు డబ్బు చప్పుళ్లు, పోతురాజుల విన్యాసాల మధ్యన బోనాలను ఎత్తుకెళ్లారు. అనంతరం అమ్మవారికి డిప్యూటీ సిఎం భట్టి దంపతులు బోనంలో ఉన్న నైవేద్యాన్ని సమర్పించారు. ప్రత్యేక పూజలు అనంతరం ఆలయ పండితులు సిఎంకు, రాష్ట్ర మంత్రులకు వేద ఆశీర్వచనం అందజేశారు.



# ఇక జనసేన మరింత పటిష్టం

## 18 నుంచి 10 రోజులు భారీగా సభ్యత్వ నమోదు: ఎపి డి.సిఎం పవన్



**విజయవాడ. జులై14, ప్రభాత వార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్‌లో అత్యంత శక్తివంత మైన దిశలో జనసేనపార్టీని పటిష్టం చేసుకోవాలని ఆ పార్టీ అధినేత, ఉప ముఖ్య మంత్రి పవన్ కల్యాణ్ వ్యాఖ్యా నించారు. పార్టీ ఎన్డీఏ కూటమిలో భాగంగా అధి కారంలోకి వస్తేనే సరిపోదని, ప్రజల్లో మరింతగా బలపడాలన్నారు. దీని వలన మనం ప్రజలకు అత్యంత దగ్గరగా వెళ్లి సేవలు అందించకలుగుతామన్నారు. ఈ నేపథ్యంలో జనసేన పార్టీ పరంగా కొన్ని కీలకనిర్ణయాలు తీసుకుంది. జనసేన ఇప్పుడు క్రియాశీలక సభ్యత్వ నమోదు కార్యక్రమానికి సిద్ధం అవుతోంది. ఈ నెల 18 నుంచి జనసేన క్రియాశీలక సభ్యత్వ మహాయజ్ఞం ఉంటుందని 10 రోజులపాటు ఈ నాల్గో విడత సభ్యత్వ నమోదు ప్రక్రియ కొనసాగుతుందని ఆ పార్టీ ప్రకటించింది. ఆ దిశలో పవన్ కల్యాణ్ జిల్లాలవారిగా పార్టీక్యాడర్‌తో వర్చువల్‌గా మాట్లా డుతున్నారు. ఈనేపథ్యంలోఒక్కో నియోజకవర్గంలో 50 మంది వాలంటీర్లతో నమోదు ప్రక్రియ చేపట్ట నున్నట్లు ఆ పార్టీ రాష్ట్ర కేంద్ర కార్యాలయం విడుదల చేసిన ప్రకటనలో పేర్కొంది. ఈ నేపథ్యంలో సమష్టిగా పవన్ కల్యాణ్ ఆశయ సాధనకోసం పనిచేద్దాం అంటూ సభ్యత్వ నమోదు కార్యక్రమంపై నాయకులతో జనసేన పార్టీ పిఎసి ఛైర్మన్, రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ టెలీకాన్ఫరెన్స్‌లో స్పష్టం చేశారు. గత ఎన్నికల్లో 100 శాతం స్ట్రయిక్‌రేటుతో జాతీయ స్థాయిలో చర్చించుకునే విధంగా పార్టీ విజయం సాధించడానికి అంతాసమిష్టిగా కష్టపడ్డాం అన్నారు. ఈ నెల 18 నుంచి ప్రారంభంకానున్న సభ్యత్వ నమోదులో 9 లక్షల సభ్యత్వాలు నమోదు చేయాలనేది లక్ష్యం అన్నారు.

# పంచాయతీ కార్యదర్శులకు ఐదు నెలలుగా అందని వేతనాలు

## గ్రామాల్లో అత్యవసర పనులకు అప్పుచేసి వెచ్చిస్తున్నాం

## సర్వేలు, ఇతర పనులు చెప్తున్నారంటూ ఆవేదన

**హైదరాబాద్, జులై 14, ప్రభాతవార్త:** రాష్ట్రవ్యాప్తంగా పంచాయతీలలో విధులు నిర్వహించే గ్రామ కార్యదర్శుల పరిస్థితి అధ్వాన్నంగా మారింది. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల సమన్వయం లోపించి, నిధులు విడుదల చేయక పోవడంతో తీవ్రఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. గ్రామపంచాయతీలకు నిధులు అందక ఐదు నెలలు అవుతుంది. కనీసం జీతాలు అందక తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని కార్యదర్శులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అంతేకాకుండా చిన్న పనులకు తమ సొంత నిధులను వెచ్చించాల్సి వస్తుందని అంటున్నారు. దీనికి తోడు జిల్లా ఉన్నతాధికారులు వివిధ రకాల సర్వేల పేరుతో తమను ఇబ్బందులు పడుతున్నారని అంటున్నారు. నగ్రామపంచాయతీల పాలక వర్గాల పదవీకాలం ముగిసి దాదాపు ఐదు నెలలు గడిచిపోయింది. అప్పటి నుంచి గ్రామాలలో ప్రత్యేకాధికారుల పాలన కొనసాగుతుంది. అయితే ప్రత్యేకాధికారులు ఉన్నా లేనట్లుగా కనిపిస్తోంది. ప్రత్యేకాధికారులు గ్రామ పంచాయతీలను వైపు కన్నెత్తి చూసిన దాఖలాలు కనిపించడం లేదన్నారు. గెజిటెడ్ స్థాయిలో సదరు అధికారులు తమ సొంత శాఖలకు ఇచ్చినంత ప్రాధాన్యత గ్రామాలకు ఇవ్వడం లేదు. ప్రధానంగా గ్రామపంచాయతీలకు సొంత ఆదాయం చాలా తక్కువగా ఉంటుంది. అందుకే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అభివృద్ధి కోసం నిధులను కేటాయిస్తుంటారు. గడిచిన ఐదు నెలలుగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుంచి నిధులు రావడం లేదు. దీంతో ఏ పనికైనా నిధులు కావాలంటే తామే సొంతంగా వెచ్చించాల్సిన దుస్థితి ఏర్పడిందని అంటున్నారు. పాలన పరమైన బాధ్యతలు అన్ని తమమీదనే పడుతున్నాయన్నాని వాపోతున్నారు. అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలతో పాటు మరమత్తు పనులు, ఇతర నిర్వహణ, బాధ్యత, సిబ్బంది జీతభత్యాలు, పన్నుల వసూళ్లు, ఆదాయం, వ్యయం, లావాదేవీలు, నెలవారి చెల్లింపులు ఇలా పలు విషయాలను గ్రామపంచాయతీ కార్యదర్శులు పర్యవేక్షించాల్సి వస్తోంది. దీంతో బాధ్యతంతా కార్యదర్శులపై ఉండడంతో అప్పులు చేసి వివిద రకాల కార్యక్రమాలు చేపట్టాల్సి వస్తుందని అంటున్నారు. ఈ విషయంలో ఉన్నతాధికారులకు ఎన్నిసార్లు విన్నవించిన ఫలితం లేకుండాపోయిందని అంటున్నారు. పంచాయతీలలో ఉన్న విధులకే సతమతం అవుతున్నామంటే తమను సర్వేలు చేయాలంటూ ఒత్తిడి తెస్తున్నారని అంటున్నారు. ఈ సర్వేల కారణంగా గ్రామాల విధులు, సర్వే విధులతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని అంటున్నారు. ఇంటింటా మిసన్ భగీరథ వివరాలు నమోదు చేయాలని అంటున్నారని అంటున్నారు. అదేవిధంగా ప్రభుత్వానికి సంబంధించిన ఏ కార్యక్రమం అయినా తమనే చేయాలంటూ ఒత్తిడి తెస్తున్నారని అంటున్నారు. ప్రభుత్వం నిర్వహించే సర్వేల నుంచి తమను మినహాయింపు ఇవ్వాలని గత కొంత కాలంగా తాము కోరుతున్నప్పటికీ ప్రభుత్వను పట్టించుకోవడం లేదన్నారు. గ్రామాలలో అత్యవసర పనులకు తాము ఖర్చు చేస్తున్నప్పటికీ ప్రభుత్వం తమను ఏ మాత్రం పట్టించుకోవడం లేదని, పాలక వర్గం పాలన ముగిసినప్పటి నుంచి తమ పరిస్థితి పెనం మీద నుంచి పొయ్యిలో పడ్డట్లు అయిందని అంటున్నారు.

## సింగరేణి బొగ్గుగని మూసివేయాలి

### ఫారెస్ట్ అధికారుల నోటీస్

**హైదరాబాద్, జులై 14, ప్రభాతవార్త:** సింగరేణికి చెందిన మంచిర్యాల జిల్లాలోని ఆర్కే-7 బొగ్గు గనిలోని నార్త్ సైడ్ సెక్షన్ మూసివేయాలని ఫారెస్ట్ అధికారులు నోటీసులు జారీ చేశారు. అటవీ శాఖ నుండి అనుమతులు లేవని, అటువంటి గనుల్లో మైనింగ్ పనులు చేపట్టవద్దని స్పష్టం చేసింది. ప్రస్తుతం ఈ గనిలో నార్త్, సౌత్ సైడ్‌లల బొగ్గు వెలికితీత పనులు సాగుతున్నాయి. ఈ నోటీస్‌లో నార్త్ సెక్షన్ మూసివేయడం వల్ల ఉపాధి కోల్పోనున్న సుమారు 500 మంది కార్మికులలను శ్రీరాంపూర్ ఏరియాలోని ఆర్కే-5, ఎస్సార్పీ-3, ఇందారం-1ఏ గనుల్లోకి డిప్యూటేషన్‌పై పంపేందుకు సింగరేణి యాజమాన్యం ఏర్పాట్లు చేస్తోంది. నార్త్ సైడ్‌లో పనులు ఎక్స్‌టెన్షన్ రెన్యువల్‌కు సంబంధించిన లీజు కోసం 2018లోనే సింగరేణి అటవీ శాఖ అనుమతి కోసం దరఖాస్తు చేసుకుంది. అయితే ఇప్పటి వరకూ ఎలాంటి అనుమతులు రాలేదు.

# 'కల్కి' తో కొత్త రికార్డ్ సృష్టించిన ప్రభాస్



**ఇండియన్** బాక్సాఫీస్ వద్ద రెబెల్ స్టార్ ప్రభాస్ కొత్త చరిత్ర సృష్టించారు. ఆయన హీరోగా నటించిన లేటెస్ట్ మూవీ 'కల్కి' వరల్డ్ వైడ్‌గా 1000 కోట్ల రూపాయల గ్రాస్ కలెక్షన్స్ దక్కించుకుంది. దీంతో బాహుబలి తర్వాత మరోసారి వెయ్యికోట్ల మూవీ చేసిన ఇండియన్ స్టార్‌గా ప్రభాస్ రికార్డ్ క్రియేట్ చేశారు. జూన్ 27న రిలీజైన కల్కి సినిమా కేవలం 14 రోజుల్లో బాక్సాఫీస్ వద్ద వరల్డ్‌వైడ్‌గా 1002 కోట్ల రూపాయలు రాబట్టింది. ఇండియన్ ఫిల్మ్ హిస్టరీలో వెయ్యికోట్లు ఆర్జించిన అతి కొద్ది సినిమాల్లో ఒకటిగా రికార్డ్ క్రియేట్ చేసింది కల్కి.ఓవర్సీస్‌లో 17 మిలియన్ డాలర్స్‌పైగా వసూళ్లు అందుకున్న 'కల్కి' బాలీవుడ్‌లోనూ భారీ వసూళ్లు అందుకుంది. ఈ సినిమాకు తెలుగు రాష్ట్రాల్లో రికార్డ్ స్థాయి వసూళ్లు దక్కాయి. కల్కి సినిమాతో తన స్టార్‌డమ్ సత్తా చాటారు ప్రభాస్. భారీ పాన్ ఇండియా మూవీస్‌తో వరల్డ్ బాక్సాఫీస్ షేక్ చేయగల స్టామినా ప్రభాస్‌కే సొంతమని చెప్పేందుకు కల్కి లేటెస్ట్ ఎగ్జాంపుల్‌గా నిలుస్తోంది. కల్కి సాధించిన హిస్టారికల్ సక్సెస్‌తో ప్రభాస్ అప్ కమింగ్ ప్రాజెక్ట్‌పై మరింత హైప్ క్రియేట్ అవుతోంది. ప్రభాస్ ప్రస్తుతం మారుతి దర్శకత్వంలో రాజా సాబ్, ప్రశాంత్ నీల్‌తో సలార్2, సందీప్ రెడ్డి వంగా డైరెక్షన్‌లో స్పిరిట్, హను రాఘవపూడితో ఓ క్రేజీ మూవీ చేస్తున్నారు.

# 'ది బర్త్‌డే బాయ్'

## అందర్నీ అలరిస్తుందనే నమ్మకం ఉంది: రవికృష్ణ



నటుడిగా అన్ని తరహా పాత్రలు చేస్తూ నాకంటూ ఓ గుర్తింపు పొందాలి. సినిమా అంటే పిచ్చి, ప్రేమతో మంచి అవకాశాల కోసం వెయిట్ చేస్తున్నాను. ఇప్పుడు నటుడిగా మంచి సినిమాలు చేస్తున్నందుకు హ్యాపీగా వుంది అన్నారు. బిగ్‌బాస్ ఫేం నటుడు రవికృష్ణ. విరూపాక్షతో మంచి గుర్తింపు పొందిన రవికృష్ణ నటిస్తున్న తాజా చిత్రం 'ది బర్త్‌డే బాయ్". రవికృష్ణ, సమీర్ మల్లీ, రాజీవ్‌కనకాల ముఖ్యపాత్రల్లో నటిస్తున్న ఈ చిత్రంలో పలువురు నూతన నటీనటులు నటిస్తున్నారు. ఈ చిత్రాన్ని బొమ్మబొరుసా పతాకంపై ఐ.భరత్ నిర్మిస్తున్నారు. ఈ చిత్రానికి విస్కి దర్శకుడు, జులై 19న ఈ చిత్రం ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ సందర్భంగా రవికృష్ణ ఆదివారం పాత్రికేయులతో ముచ్చటించారు.

**ఈ చిత్రంలో మీకు అవకాశం ఎలా వచ్చింది?**

విరూపాక్ష సమయంలో ఈ ఆఫర్ వచ్చింది. ఎన్‌ఆర్ఐ నిర్మాతలు ఒక ట్రూ ఇన్‌సిడెండ్‌తో ఈ సినిమా చేస్తున్నామని చెప్పారు. సాధారణంగా రియల్ ఇన్‌సిడెంట్‌తో రూపొందే కథలంటే నాకు చాలా ఇష్టం. అందుకే ఈ కథ విన్నాను. నచ్చింది. వెంటనే ఒకే చెప్పాను.

**ది బర్త్‌డే బాయ్ ఎలాంటి కథ?**

పుట్టినరోజునాడు జరిగిన ఓ ఇన్‌సిడెంట్‌లో ఓ స్నేహితుడు చనిపోతాడు. అప్పటి నుండి ఈ సిట్యుయేషన్ వాళ్లు హ్యాండిల్ చేశారు. వాళ్లు పోలీసుల నుండి ఎలా తప్పించుకున్నారు? ఒకవేళ అరెస్టు అయితే వాళ్లు ఈ కేసు నుండి ఎలా బయటపడ్డారు అనేదికథ, చాలా ఆసక్తికరంగా వుంటుంది.

**ఈ చిత్రంలో మీ పాత్ర ఏమిటి?**

ఈ సినిమాలో ఐదుగురు స్నేహితులు వుంటారు. అందులో ఒకతను చనిపోతాడు. అందులో ఒకతనికి సోదరుడు పాత్రలో నటిస్తున్నాను. నాది ఫుల్‌లెంగ్ పాత్ర ఇది.

**ఈ సినిమాలో వున్న కొత్తదనం ఏమిటి?**

ఇది కల్పిత కథ కాదు. రియల్ ఇన్‌సిడెంట్. ఇదొక ట్రూ ఎమోషన్, ట్రూ డ్రామా తప్పని సరిగా ఇలాంటి కథలు ఆడియన్స్‌కు థ్రిల్లింగ్‌గా వుంటాయి. సినిమా మొదలు నుంచి చివరి వరకు చాలా గ్రిప్పింగ్‌గా వుంటుంది.

**ఇంతకు ముందు బుల్లితెరకు పరిమితమైన మీరు ఇప్పుడు వెండితెరపై బిజీ అవ్వడం పట్ల మీ ఫీలింగ్?**

సినిమా నటించడం అనేది నా గోల్. మిడిల్ క్లాస్ ఫ్యామిలీ అవ్వడం వల్ల, ఏ అవకాశం వస్తే చేస్తూ వచ్చాను. ఎలా చేసినా.. ఏమీ చేసినా నా ఫైనల్ గోల్ సినిమాల్లో నటించడమే. విరూపాక్ష తరువాత సినిమాల్లో మంచి అవకాశాలు వస్తున్నాయి.

**విరూపాక్ష మీకు ఎలాంటి పేరు తెచ్చిపెట్టింది?**

ఇంత పేరు వస్తుందని అనుకోలేదు. 100కోట్ల సినిమాలో నేను ఓ ముఖ్యపాత్రను చేయడం లక్కీగానే భావిస్తాను. విరూపాక్ష అవకాశం ఇచ్చిన దర్శకుడికి, హీరో సాయిదుర్గా తేజ్, సుకుమార్‌కి ప్రత్యేక కృతజ్ఞతలు చెప్పాలి. విరూపాక్ష సినిమా నటిస్తున్న సమయంలో వచ్చిన ఆఫర్ ఇది . అడిషన్ ద్వారా ది బర్త్‌డే బాయ్ నన్ను సెలెక్ట్ చేసుకున్నారు.

**నటుడిగా మీ గోల్ ఏమిటి?**

సినిమా ప్రాసెస్‌అనేది అంతా ఈజీకాదు. సినిమా అంటే పిచ్చి, కాబట్టే చావైనా, బ్రతుకైనా ఇక్కడేకాబట్టి అవకాశాల కోసం వెయిట్ చేస్తాను. విరూపాక్షతో నటుడిగా ఒక మెట్టు ఎక్కాను అనుకుంటున్నాను. ఇలాగే నెమ్మదిగా మంచి పాత్రలుచేస్తూ గుర్తింపు పొందాలి. నేను చాలా నేర్చుకోవాలి.

**హీరోసాయిధరమ్ తేజ్ నటిస్తున్న కొత్తసినిమాలో నటిస్తున్నారని తెలిసింది?**

అందులో ఓముఖ్యపాత్రలో నటిస్తున్నాను.ఈ సినిమాలో కొత్త ప్రపంచంలా వుంటుంది. నా కెరీర్ తేజ్ అన్న లక్కీ .. విరూపాక్షతో తరువాత ఆయనతో మళ్లీ కలిసి నటించడం హ్యాపీగా వుంది.

**ప్రస్తుతం మీరు నటిస్తున్న సినిమాలు?**

ఏ1 ఏ2 ఏ3 అనే సినిమాలో హీరోగా చేస్తున్నాను. విజయ్‌దేవరకొండ సినిమాతో పాటు సాయిధరమ్ తేజ సినిమాలో నటిస్తున్నాను.






# 'అలనాటి రామచంద్రుడు'

## ఆగస్ట్ 2న వరల్డ్ వైడ్ రిలీజ్

**యంగ్** అండ్ ట్యాలెంటెడ్ కృష్ణవంశీ హీరోగా పరిచయం అవుతున్న సరికొత్త ప్రేమ కథా చిత్రం 'అలనాటి రామచంద్రుడు' చిలుకూరి ఆకాష్ రెడ్డి దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రాన్ని హైనివా క్రియేషన్స్ బ్యానర్‌పై హైమావతి, శ్రీరామ్ జడపోలు నిర్మిస్తున్నారు. మోక్ష హీరోయిన్‌గా నటిస్తున్నారు. ఈ సినిమా ప్రమోషనల్ కంటెంట్‌కి మంచి రెస్పాన్స్ వచ్చింది.

తాజాగా మేకర్స్ మూవీ రిలీజ్ డేట్ అనౌన్స్ చేశారు. 'అలనాటి రామచంద్రుడు' ఆగస్ట్ 2న వరల్డ్ వైడ్ గ్రాండ్‌గా రిలీజ్ కానుంది. టాప్ ప్రొడక్షన్ అండ్ డిస్ట్రిబ్యూషన్ సంస్థ ఎస్‌విసి (శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్) ఈ చిత్రాన్ని గ్రాండ్‌గా విడుదల చేయనుంది.ఇప్పటికే విడుదలైన పాటలు, టీజర్ సినిమాపై మంచి బజ్‌ని క్రియేట్ చేశాయి. ఈ మూవీలో సీనియర్ నటుడు బ్రహ్మాజీ, సీనియర్ నటి సుధ, ప్రమోదిని, వెంకటేష్ కాకమును, చైతన్య గరికపాటి ఇతర ముఖ్యమైన పాత్రలో నటిస్తున్నారు. శశాంక్ తిరుపతి మ్యూజిక్ అందిస్తున్న ఈ చిత్రానికి ప్రేమ్ సాగర్ కెమెరామెన్, జేసి శ్రీకర్ ఎడిటర్.

# వైభవంగా 'యజ్ఞ' ట్రైలర్ లాంచ్



**సుభాష్ రావ్** దేశ్‌పాండే సమర్పణలో ప్రదీప్ రెడ్డి, శివనాయుడు, గోవా జ్యోతి హీరోహీరోయిన్లుగా నటిస్తున్న సినిమా 'యజ్ఞ'. ఈ చిత్రం సుమన్ శెట్టి, జబర్దస్త్ అప్పారావు, చిట్టిబాబు, చెన్నకేశవనాయుడు, ఆవిష్ తదితరులు కీలక పాత్రల్లో నటిస్తున్నారు. ఈ చిత్రాన్ని ఆర్.ఆర్.మూవీ క్రియేషన్స్, రేణుక ఎల్లమ్మ ఫిలింస్ బ్యానర్స్‌పై చిలుకోటి రఘురాం, చీలపల్లి విఠల్ గౌడ్ నిర్మిస్తున్నారు. హారర్ కామెడీ కథతో దర్శకుడు చిత్తజల్లు ప్రసాద్ యజ్ఞ సినిమాను రూపొందిస్తున్నారు. త్వరలో ఈ సినిమా గ్రాండ్‌గా పిఆర్‌కె ఫిలింస్ ద్వారా రిలీజ్‌కు రెడీ అవుతోంది. తాజాగా యజ్ఞ సినిమా ట్రైలర్ రిలీజ్ కార్యక్రమం హైదరాబాద్ ల్యాబ్స్‌లో జరిగింది. ఈ కార్యక్రమంలో.. నిర్మాత ఆర్కే గౌడ్ మాట్లాడుతూ, 'యజ్ఞ' సినిమా ప్రారంభోత్సవం కూడా మా చేతుల మీదుగానే జరిగింది. హారర్ కామెడీతో రూపొందించిన ఈ సినిమా ట్రైలర్ ఆకట్టుకునేలా ఉంది. పాటలు బాగున్నాయి. సినిమా రిలీజ్ టైమ్‌లో కూడా ఏ హెల్ప్ కావాలన్నా నా వంతు సహకారం అందిస్తాను. యజ్ఞ సినిమా హిట్ కావాలని కోరుకుంటున్నానని అన్నారు. నిర్మాత లయన్ సాయి వెంకట్ మాట్లాడుతూ, యజ్ఞ సినిమా ట్రైలర్ చాలా బాగుంది. మంచి క్వాలిటీతో సినిమా చేసినట్లు ట్రైలర్‌తో తెలుస్తోంది.నిర్మాతలు రఘురాం, విఠల్ గౌడ్‌లకు యజ్ఞ సినిమా మంచి విజయాన్ని సాధించాలి అన్నారు. దర్శకుడు చిత్తజల్లు ప్రసాద్ మాట్లాడుతూ, యజ్ఞ సినిమాను కంప్లీట్ చేసేందుకు పెద్ద యజ్ఞమే చేశాం. మొదటి సినిమా ప్రారంభించినప్పుడు ఉన్న ప్రొడ్యూసర్ షూటింగ్ టైమ్‌కు వెళ్లిపోయాడు. ఆ తర్వాత నేను బాధపడుతుంటే నా స్నేహితుడు రఘురామ్, విఠల్, సుభాష్, నిర్మాణ బాధ్యతలు తీసుకున్నారు. ఎన్నో అవాంతరాలు ఎదుర్కొన్నాం. సినిమా హిట్ అయ్యి మా ప్రొడ్యూసర్‌కు డబ్బులు తీసుకురావాలి అన్నారు. నిర్మాత విఠల్ గౌడ్ మాట్లాడుతూ, మా సినిమాకు మొదటి నుంచి ప్రతాని రామకృష్ణ గౌడ్,లయన్ సాయివెంకట్ సపోర్ట్‌గా ఉన్నారు. మా డైరెక్టర్ చిత్త జల్లు ప్రసాద్ పట్టుదలగా మూవీ కంప్లీట్ చేశారు. నేను రఘురాం నిర్మాతలం అయినా మమ్మల్ని నడిపించేది సుభాష్ రావు, ఆయనకు కృతజ్ఞతలు చెబుతున్నా అన్నారు.

# 'జస్ట్ ఎ మినిట్' మూవీ ట్రైలర్ లాంచ్

**ఏడు** చేపల కథ ద్వారా పరిచయమైన అభిషేక్ పచ్చిపాల హీరోగా నజియా ఖాన్, వినీషా జ్ఞానేశ్వర్ హీరోయిన్లుగా రెడ్ స్వాన్ ఎంటర్టైన్మెంట్ సుధర్మ మూవీ మేకర్స్ సంయుక్తంగా తన్వీర్, ప్రకాష్ నిర్మాతలుగా యశ్వంత్ దర్శకత్వంలో వస్తున్న సినిమా జస్ట్ ఎ మినిట్. కామెడీ లవ్ ఎంటర్టైనర్‌గా వస్తున్న ఈ సినిమా ట్రైలర్ విడుదలైంది. ఈ నెల 19న సినిమా గ్రాండ్‌గా విడుదల చేయడానికి సన్నాహాలు చేస్తున్నారు.

ఈ సందర్భంగా నిర్మాత తన్వీర్ మాట్లా డుతూ, ఈ సినిమా కోసం ప్రతి ఒక్కరూ చాలా కష్టపడి పని చేసాం. ఈ నెల 19న రిలీజ్ చేస్తున్నాం. ప్రేక్షకులు సినిమా చూసి ఆద రించి మంచి సక్సెస్ చేయాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను అన్నారు.

నిర్మాత ప్రకాష్ మాట్లాడుతూ, ఈ సినిమా కోసం కష్టపడి పనిచేసిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు. ఈ సినిమా అందరూ చూసి సక్సెస్ చేసి మమ్మల్ని ఆశీర్వదించాలని కోరుకుంటున్నాను అన్నారు.

హీరోయిన్ నజియా ఖాన్ మాట్లాడుతూ, ఈ సినిమాలో నాకు ఈ అవకాశం ఇచ్చిన మా డైరెక్టర్ ప్రొడ్యూసర్స్‌కి ధన్యవాదాలు. ఈ సినిమాలో మంచి ఎంటర్టైన్మెంట్ అండ్ లవ్ ఉంటాయి. కచ్చితంగా ఈ సినిమా అందరికీ నచ్చుతుంది అని ఆశిస్తున్నాను అన్నారు.

హీరో అభిషేక్ పచ్చిపాల మాట్లాడుతూ, ఈ సినిమా మొత్తం మంచి ఫన్ ఉంటుంది. డైరెక్టర్ అభిషేక్ ఈ సినిమా కోసం చాలా కష్టపడ్డాడు. మ్యూజిక్ డైరెక్టర్ బాజీ ఇచ్చిన మ్యూజిక్ సినిమాకి హైలెట్. నిర్మాతలు చాలా బాగా సపోర్ట్ చేశారు. సినిమా ఎవరిని డిసప్పాయింట్ చేయదు. ప్రేక్షకులు ఈ సినిమా చూసి సక్సెస్ చేయాలని కోరుకుంటున్నాను అన్నారు.



హీరోయిన్ వినీషా జ్ఞానేశ్వర్ మాట్లాడుతూ, ఈ సినిమాలో నాకు మంచి పాత్ర ఇచ్చారు. అభిషేక్,ఫణి గారితో పని చేయడం చాలా బాగా అని పించింది. మీడియా, ప్రేక్షకులే సినిమా చూసి సక్సెస్ చేయాలని కోరుకుం టున్నాను అన్నారు.

దర్శకుడు యశ్వంత్ మాట్లాడుతూ, నేను ముందు ఈ సినిమాకి కో డైరెక్టర్‌గా వచ్చాను అనుకోని కారణాల వల్ల నిర్మాత తన్వీర్ నాకు దర్శకుడుగా అవకాశం ఇచ్చారు. ఆయనకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేసుకుంటున్నాను. అభిషేకం ఫణి ఈ కథ వినగానే ఒప్పుకొని నాకు అవకాశాన్ని ఇవ్వడం చాలా ఆనం దంగా ఉంది. సినిమాని చూసి ఆదరించి ఆశీర్వదించాలని కోరు కుంటు న్నాను అన్నారు.


# 'డబుల్ ఇస్మార్ట్' సెకండ్ సింగిల్ 16న రిలీజ్



ఉస్తాద్ రామ్ పోతినేని, డాషింగ్ డైరెక్టర్ పూరి జగన్నాధ్‌ల డెడ్లీ కాంబినేషన్ మోస్ట్ - వెయిటెడ్ పాన్ ఇండియా మూవీ డబుల్ ఇస్మార్ట్ మ్యూజిక్ ప్రమోషన్‌లు బ్లాక్ బస్టర్ నోట్‌లో ప్రారంభమయ్యాయి. ఫస్ట్ సింగిల్ స్టెప్పా మార్ సెన్సేషనల్ హిట్‌గా మారింది. మేకర్స్ ఇప్పుడు మూవీ సెకండ్ సింగిల్ -మార్ ముంత చోడ్ చింత అప్‌డేట్ ఇచ్చారు.

మార్ ముంత చోడ్ చింత అనేది ఈ సిరిస్‌లో హీరో పాపులర్ డైలాగ్. పోస్టర్ సూచించినట్లు ఈ పాట మాస్ బ్లాస్టను అందించబోతోంది. రామ్ రెండు బాటిళ్ల కల్లును అస్వాదిస్తూ కనిపించారు. సెట్ వైబ్రెంట్‌గా కనిపిస్తోంది. ఈ చిత్రానికి మణిశర్మ సంగీతం అందించారు. పూరికనెక్ట్స్ బ్యానర్‌లో పూరి జగన్నాధ్, ఛార్మికౌర్ నిర్మించిన ఈ చిత్రంలో సంజయ్ దత్ పవర్ ఫుల్ పాత్రలో నటించగా, రామ్ సరసన కావ్యథాపర్ హీరోయిన్‌గా కనిపించనుంది. ఈ చిత్రానికి సామ్ కె నాయుడు, జియాని గియాన్నెలి సినిమాటోగ్రఫీ అందించారు. 'డబుల్ ఇస్మార్ట్" ఆగస్ట్ 15న గ్రాండ్‌గా విడుదల కానుంది.

# 'డార్లింగ్' నా డ్రీమ్ రోల్: నభానటేష్



ప్రియదర్శి, నభానటేష్ లీడ్ రోల్స్‌లో నటిస్తున్న యూనిక్ రోమాంటిక్ కామెడీ ఎంటర్‌టైనర్ 'డార్లింగ్'. అశ్విన్ రామ్ దర్శకత్వం వహిస్తున్నారు.ప్రైమ్‌షో ఎంటర్‌టైన్‌మెంట్ కె. నిరంజన్ రెడ్డి, శ్రీమతి చైతన్య నిర్మించిన ఈ చిత్రం ఎంటర్టైనింగ్ ప్రమోషనల్ కంటెంట్‌తో హ్యూజ్ బజ్‌ని క్రియేట్ చేస్తోంది. డార్లింగ్ జులై 19న ప్రపంచ వ్యాప్తంగా విడుదలకానుంది. ఈ నేపథ్యంలో హీరోయిన్ నభానటేష్ విలేకరుల సమావేశంలో సినిమా విశేషాలను పంచుకున్నారు.

**మళ్లీ మూవీస్‌లోకి కమ్ బ్యాక్ ఇచ్చారు. మీ నుంచి వరుస ఎనౌన్స్‌మెంట్‌న వస్తున్నాయి. ఈ జోష్‌లో డార్లింగ్ వస్తోంది. ఎలా ఫీలవుతున్నారు?**

దాదాపు రెండేళ్లుగా నా నుంచి సినిమా రిలీజ్ లేదు. థియేటర్స్‌లో ప్రేక్షకులు నన్ను చూడడానికి, నేను నన్ను థియేటర్స్‌లో చూసుకోవడానికి ఈగర్‌గా వెయిట్ చేస్తున్నాను.

**డైరెక్టర్ అశ్విన్ రామ్ ఈ కథ చెప్పినపుడు ఎలా అనిపించింది?**

స్క్రిప్ట్ చాలా నచ్చింది. నా క్యారెక్టర్ ఇంకా నచ్చింది. ఇది చాలా ఛాలెంజింగ్ రోల్ ఇప్పటివరకూ ఇలాంటి రోల్ చేయలేదు. స్ప్లిట్ పర్సనాలిటీ వున్న ఈ పాత్రని పెర్ఫార్మ్ చేయడం చాలా ఛాలెంజింగ్‌గా అనిపించింది. మంచి కథకోసం ఎదురు చూస్తున్నపుడు వచ్చిన అద్భుతమైన స్క్రిప్ట్ డార్లింగ్.

**డార్లింగ్‌లో ఫన్, ఎమోషనల్ ఎలిమెంట్స్ ఎలా వుంటాయి?**

డార్లింగ్ ఫన్, లవ్, ఫ్యామిలీ డ్రామా, థ్రిల్లర్ ఎలిమెంట్స్ ఇలా అన్నీ వున్న కంప్లీట్ ఎంటర్‌టైనర్.

**ప్రియదర్శితో వర్క్ చేయడం ఎలా అనిపించింది?**

ప్రియదర్శితో కలిసి వర్క్ చేయడం చాలా బావుంది. మా ఇద్దరి మధ్య నడిచే కథ. నా యాక్షన్‌కి ఆయన రియాక్షన్ చాలా ఇంపార్టెంట్. మా కెమిస్ట్రీ అద్భుతంగా వర్క్ అయింది. తను చిల్ పర్సన్. తన కామెడీ టైమింగ్ చాలా నేచురల్‌గా వచ్చేస్తుంది.

**డైరెక్టర్ అశ్విన్ రామ్ గురించి?**

అశ్విన్ చాలా క్లారిటీ వున్న దర్శకుడు. చాలా అద్భుతమైన స్క్రిప్ట్ రాశారు. తను ఈ సబ్జెక్ట్‌ని హ్యాండిల్ చేసిన విధానం అద్భుతం అనిపించింది. తను కథ చెప్పినప్పుడే సినిమాని విజువలైజ్ చేయగలిగాను.

**ప్రైమ్‌షో ఎంటర్‌టైన్‌మెంట్ నిర్మాతల గురించి?**

వెరీ నైస్ ప్రొడ్యూసర్స్. సినిమాకి కావాల్సిన ప్రతిదీ ఎక్కడా కాంప్రమైజ్ కాకుండా సమకూర్చారు. యూనిక్ స్క్రిప్ట్‌పై నమ్మకం పెడతారు. అలాంటి పాషన్ వున్న నిర్మాతతో పని చేయడం ఆనందంగా వుంది.

**మీకు డ్రీమ్ రోల్స్ ఉన్నాయా?**

డార్లింగ్‌లో చేసిన రోల్ నా డ్రీమ్ రోల్

**కొత్తగా చేస్తున్న సినిమాలు?**

'స్వయంభూ'తో పాటు మరో రెండు సినిమాలు డిస్కర్షన్‌లో వున్నాయి. ప్రస్తుతం డార్లింగ్ రిలీజ్ కోసం వెయిట్ చేస్తున్నాను.

# మోడీ మెచ్చిన బిజియ చేనేత..



పూలు ఎంత కోమలంగా ఉంటాయో కదా.. వాటితో నేసే దుస్తులూ అంతే మృదువుగా ఉంటాయి. అంటూ పర్యావరణహితంగా కలువకాడల నారను ఉపయోగించి దారపుపోగులు తీసి, వస్త్రాలను తయారుచేస్తోంది బిజియశాంతి టోంగ్బ్రామ్. నాణ్యమైన దుస్తులు అందించడమే కొఆదు కొంతమంది ఆడవారికి ఉపాధిని కల్పించి యువ పారిశ్రామికురాలిగా నిలిచిన ఈమె కథ తెలుసుకుందాం..

బాల్యంలో తను పెరిగిన వాతావరణమే ఇప్పుడు పర్యావరణం గురించి ఆలోచించేలా చేసింది. అంటోంది బిజియశాంతి. ఈమెది మణిపుర్లోని కుగ్రామం. తండ్రి జై కుమార్ మత్స్య శాఖలో స్థిరపడానదరు. తల్లి చనాహల్ గృహిణి. చిన్నతనం నుంచి మొక్కలు, పర్యావరణంపై ఇష్టంతోనే పెద్దయ్యాక వృక్షశాస్త్రంలో గ్రాడ్యుయేషన్ పూర్తిచేసింది. తరవాత సొంతూరులో అగ్రిటూరిజం చేయాలనుకుంది. కానీ కొన్ని కారణాల వల్ల చేయలేకపోయింది. అయితే అక్కడ సమీపంలో ఉండే సరస్సులో కలువకాడలను తెచ్చి వాటిని మధ్యకు విరిచి, దానినుంచి వచ్చే ఫైబర్తో వస్త్రాలను తయారుచేసే కొందరు రైతులను చూసి నేనెందుకు ఈ రంగంలోకి **అడుగుపెట్టకూడదంటూ..** దానిపై శిక్షణ తీసుకుంది. కుటుంబం ప్రోత్సాహం ఉండటంతో సనాజింగ్ సనా తంబల్ పేరుతో చిన్న కుటీర పరిశ్రమను ప్రారంభించింది. దానికోసం స్టార్టప్ మణిపుర్ అనే పథకం ద్వారా రూ.1.5 లక్షల రుణం తీసుకున్నా.. ఉదయాన్నే సరస్సుకు వెళ్లి పూలు తెచ్చేదాన్ని. మామూలు రోజులు కన్నా మే నుంచి డిసెంబర్లో ఇవి ఎక్కువగా పూస్తాయి. అలా వాటి కాడల నడుమ ఉండే నారను చేతితో తీసి ఎండలో ఉంచితే దాని నుంచి దారం వస్తుంది. ఆ తరవాత స్పిన్నింగ్ వీల్ లేదా మగ్గంపై దుస్తులు నేస్తాం అని చెబుతోంది బిజియ. అలా వాటితో శాలువాలు, మఫ్లర్స్, స్కార్ఫ్లు, ఫేస్ మాస్కులు తయారు చేస్తూ ముంబయి, కోల్కతా వంటి మెట్రోపాలిటన్ నగరాలకు పంపిస్తోంది. దాదాపు 40 మంది మహిళలకు ఉపాధినీ కల్పించింది బిజియ. నీటి మొక్కల వల్ల ఉపయోగాలను అందరికీ చెబుతూ వ్యర్థాల వాడకం తగ్గించి పర్యావరణహితంగా చేయాలన్నదే బిజియ కల. అలా మన్ కీ బాత్ కార్యక్రమంలో ప్రధాని నరేంద్ర మోడీ, ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎన్.బిరెన్ సింగ్ ప్రశంసల్నీ అందుకున్న బిజియ వినూత్న ప్రయత్నం మీకూ నచ్చిందా?

# నిరుపేద రోగులకు సాయం చేస్తూ..



**30 ఎముకలు విరిగి. 25 సర్జరీలు అయ్యాక .. ! చదువులో ఆటపాటల్లో మహా చురుకు.. వైద్యురాలు కావాలని కలలు కంది..ఎంబిబిఎస్ సీటూ సంపాదించుకుంది. హాయిగా సాగిపోతోన్న ప్రయాణంలో అతి పెద్ద కుదుపు. ఒ ప్రమాదంలో తలకు బలమైన గాయాలు.. ముప్పైకి పైగా విరిగిన ఎముకలు.. వాటిని బాగు చేయడానికి 25 శస్త్ర చికిత్సలు.. ఇంకొకరెవైనా జీవితంపై ఆశల్ని వదిలేసుకునేవారే. కానీ, అహ్మదాబాద్ కి చెందిన సాక్షి మహేశ్వరి సంకల్పం మాత్రం చెక్కు చెదరలేదు. బాధల్ని పంటిబిగువునే భరించింది.**

ఆర్థోపెడిక్ డాక్టర్గా స్థిరపడి లక్ష్యాన్ని నెరవేర్చుకుంది. అది 2016 డిసెంబరు 30..కర్ణాటకలోని మణిపాల్లోని కస్తూర్బా మెడికల్ కాలేజీలో ఎంబిబిఎస్ రెండో ఏడాది చదువుతున్న సాక్షి రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా



గాయపడిన రోజు. పరీక్షలు అయిపోయాయన్న సంతోసంతో పార్టీ చేసుకుని తిరిగి వస్తోన్న ఆమె వాహనానికి యాక్సిడెంట్ అయ్యింది. కాళ్లూ, చేతులూ, వేళ్లూ, కీళ్లు.. ఇల్లా ఒంట్లో ముప్పైకి పైగా ఎముకలు విరిగిపోయాయి. తలకూ బలమైన గాయాలయ్యాయి. అందుకే, సర్జరీ చేసినా బతికే అవకాశం కేవలం పదిశాతమే అన్నారు వైద్యులు. ఇరవై రోజు పాటు లోకం తెలియకుండా ఐసియూలోనే ఉంది. ఆపై గదికి మార్చారు. అసలు తనకేం జరిగిందో అమెకే మాత్రం గుర్తు లేదు. ఆరునెలలు వైద్యుల పర్యవేక్షణలోనే ఉండాలన్నారు. కాస్త కోలుకున్నాక మరిన్ని సర్జరీలు చేయాల్సి ఉంటుందని చెప్పారు.

**ఆశ వదులుకోకూడదనుకుంది..** ఒక దశలో నా పని ఇక అయిపోయిందని అనుకున్నా. కానీ,అదే తలుచుకుంటూ బాధపడటం వల్ల ఎలాంటి లాభం ఉండదు కదా! అందుకే నా తలరాతను నేనే మార్చుకోవాలనుకున్నా. అందరూ చదువుకి కొంత విరామం ఇస్తే మేలన్నారు. కానీ నేను మాత్రం కాలేజీకి వెళ్లడమే సరైన మార్గం అనుకున్నా అని చెప్పుకొచ్చింది సాక్షి. నాలుగడుగులు కూడా వేయలేని స్థితిలో వాకర్తోనే కళాశాలకు వెళ్లేది. పట్టుకుని గంట కూడా కూర్చోలేకపోయినా బాధని పంటిబిగువున భరిస్తూ పాఠాలు వినడం ఆరంభించింది. ఆ మధ్యలోనే ఆర్థోపెడిక్, ప్లాస్టిక్, న్యూరో.. ఇలా పలు రకాల సర్జలూ చేయించుకుంటూ ఉండేది. కాలం గడిచింది. పరీక్షల సమయం వచ్చింది. కానీ, తనేమో కనీసం వేల్లనూ కదపలేకపోతోంది. మూడు గంటలపాటు పరీక్ష హాలులో కూర్చోవడమూ సాక్షికీ కష్టమే. అయినా వెనక్కి తగ్గలేదు. నాలుగు దిండ్లను ఒత్తుగా పెట్టుకుని స్క్రైబర్ సాయంతో ఎగ్జామ్స్ రాసింది డిస్టింక్షన్లో పాసై అందరితో ఔరా అనిపించింది.

**ఆర్థోపెడిక్ డాక్టరుగా...** మూడో ఏడాదికొచ్చేసరికి నెమ్మదిగా అడుగులు వేయడం ఆరంభించింది సాక్షి. మెడిటేషన్, ఫిజియోథెరపీ క్లాసులకు హాజరవుతూనే క్రమంగా శక్తిని పుంజుకోవడం మొదలుపెట్టింది. అడుగులు వేగాన్ని పెంచుకోవడంతో పాటు మెటల్ ప్లేట్లూ, స్క్రూలు ఉన్న మారథాన్లకూ హాజరైంది. ఇది గెలుపోటముల కోసంకాదు.. నన్ను నేను ఉత్సాహ పరచుకోవడానికి మాత్రమే. నాకు మద్ధతుగా నాకుటుంబమూ మారథాన్లో పాల్గొంది. అంటుంది. సాక్షి. మనిపాల్లో ఎంబిబిఎస్ అయ్యాక అహ్మదాబాద్ లోని బిజె మెడకల్ కాలేజీ నుంచి ఎంఎస్ ఆర్థోపెడిక్ సర్జరీని అభ్యసించింది. ప్రస్తుత్తం ఆమె అహ్మదాబాద్ లోని సివిల్ ఆసుపత్రిలో సీనియర్ రెసిడెంట్ డాక్టర్గా విధులు నిర్వర్తిస్తోంది. నిరుపేద రోగులకు శస్త్రచికిత్సలు ఆలస్యం కాకుండా ఉండేందుకు అవసమైన ఆర్థిక సాయాన్ని అందిసూత్త తన వంతు కృషి చేస్తోంది.

# తేనీటితో బరువు తగ్గొచ్చా?

సాధారణంగా బరువు తగ్గడానికి భోజనాన్ని తగ్గించడమో, వ్యాయామం చేయడమో



చేస్తుంటాం. కానీ, ఈ మధ్య కొన్నిరకాల టీలు తాగితే కూడా వెయిట్ తగ్గొచ్చనే ప్రచారం పెరిగింది. అయితే ఇది పూర్తిగా నిజం కాదంటారు నిపుణులు. సాధారణంగా భోజనానికి ముందో, తరవాతో నరదవ పదార్థాలను తీసుకోవడం వల్ల కడుపు నిండిన భావన కలుగుతుంది. దీనివల్ల మనం తినాలనుకున్న ఆహార పరిమానం తగ్గుతుంది. ఇలా కొన్ని రోజులు చేస్తే కొంత బరువు తగ్గినట్లే కనిపిస్తుంది. కానీ, శరీరంలోని కొవ్వు నిల్వవలు కలిగినట్లు కాదట. అలానే, కౌచ్ గ్రాస్, బుచు, డాండలైన్, ఉవాఉర్సి, బ్రూమ్ వంటి కొన్ని రకాల టీలలోని పోషకాలు.. ఒంట్లోని అదనపు నీటిని మూత్రం రూపంలో బయటకుపంపిస్తాయి. దీనివల్లా సన్నబడ్డామేమో అనిపిస్తుంది. అయితే, గ్రీన్, బ్లాక్, ఉలాంగ్ టీలలో ఉండేకొన్నిరకాల సమ్మేళనాలు శరీరాన్ని ఆరోగ్యంగా ఉంచేందుకు సాయపడతాయి. అయితే, తక్కువ కాలంలో బరువు తగ్గడానికి మాత్రం పనికిరావు. సమతులాహారాన్ని తీసుకోవడం, తగినంత నిద్రపోవడం, కనీసం రోజూ ఓ గంటైనా వ్యాయామం చేయడం వంటివి చేసూన తనే ఈ టీలు తాగితే ఆరోగ్యకరంగా బరువుని తగ్గించుకోవచ్చుట.

# సౌకర్యంగా ఉన్నాయా?



ట్రెండ్ అంటూ కోరి కోరి షూ, చెప్పులను ఎంచుకుంటాం. తీరా వేసుకున్నాక ఇబ్బందిపడే సందర్భాలెన్నో. ఒక్కోసారి పాదాల నొప్పులూ మొదలవుతాయి. అలాగని పట్టించుకోకపోతే ఆర్థరైటిస్ సహా ఎన్నో సమస్యలు ఇబ్బంది పెడతాయి కాబట్టి... చెప్పుల విషయంలో ఆకర్షణీయంగా ఉండటం ఒక్కటే ప్రామాణికం కాకూడదు. డిజైన్ బాగుంటే చాలని ఎప్పుడూ తీసుకోకూడదు. వాటి నాణ్యత కూడా గమనించు కోవాలి. కాలికి సరిపోయిందా లేదా అనేకాదు. నడిచేప్పుడు సౌకర్యంగా ఉన్నాయా అన్నదీ గమనించు కోవాలి. ఏమాత్రం అసౌకర్యం కలిగించినా, ఇబ్బంది పెట్టినా 'తర్వాత సర్దుకుంటాయి' అని కూర్చోక దూరం పెట్టడమే మేలు. ఎక్కువసేపు నిలబడడం, వాకింగ్, షాపింగు.. ఇలా బోలెడు అవసరాలు ఉంటాయి. వాటికీ సౌకర్యంగా ఉండాలి. కాబట్టి, ఫ్యాషన్ని మాత్రమే కాకుండా సౌకర్యంగా ఉందా అనేదీ చూసుకోండి. నాలుగు అడుగులు అలా వేసి కాక, కొద్దిసేపు గమనించి చూడండి. అప్పుడే అవెంతవరకూ మీకు సరిపోతాయో తెలుస్తుంది. ఒక్కో డ్రెస్ మీదకి ఒక్కో పాదరక్షలు కొంటూ పోతే ఎలా? మ్యాచింగ్ కావాలి కానీ ఇలా అన్నీ కొనుక్కుంటూ పోయినా వృథానే. కాబట్టి కాస్త క్లాస్గా ఉండే రంగులను ఎంచుకునే ప్రయత్నం చేయండి. ఇవి ఎటువంటి డ్రెస్సులు, చీరలు, కుర్తీల మీదకు అయినా ఇట్టే నప్పుతాయి. ఇక వెస్ట్రన్ మేర్కు షూస్ అయితే మేలు. ఈ రోజుల్లో చీరల మీదకీ షూ వాడుతున్న వారూ ఉన్నారు. మీదీ అదే కోవ అయితే వైట్, బ్లాక్, క్రీమ్ వంటి ఈ దుస్తుల మీదకు నప్పుతాయి. ఇది కొత్త

# పిల్లల కోసం..



ఇంట్లో పసిపిల్లలున్నారా? అయితే మీకు బాగా అర్థమవుతుంది. వాళ్లకోసం పెట్టే కొద్దిపాటి ఆహారాన్ని మళ్లీ మళ్లీ వేడి చేయడం ఎంత కష్టమో! ఆ చిన్న పొట్టకి కావాల్సిన ఆహారాన్ని పెద్ద గిన్నెల్లో వేడిచేయలేం. వేడిచేసినా అందులోని పోషకాలు తరిగిపోయే ప్రమాదమే ఎక్కువ. ఇలా కాకుండా ఉండటానికే మార్కెట్లో 'లిల్లీపాట్స్' పేరుతో ప్రత్యేకమైన పాత్రలు దొరుకుతున్నాయి. చూడ్డానికి ఇడ్లీ పాత్రలా ఉండే వీటిల్లో ఫ్రిజ్లోంచి తీసిన క్యారెట్ గుజ్జు, బంగాళాదుంప గుజ్జు వంటివాటిని వేడిచేసుకోవడం తేలిక. ఇవి ఆవిరిమీద ఉడుకుతాయి. కాబట్టి పోషకాలు పోయే ప్రమాదం తక్కువ.

# బడికెళ్లేటప్పుడు క్లిప్పులు..







బడులు తెరిచారు. బుజ్జాయిలు బడికెళ్లడం మొదలుపెట్టారు. స్కూల్ అంటే చక్కగా ఆడుకునే చోటు అనే భావన నుంచి తరవాతి తరగతిలోకి అడుగుపెట్టే చిన్నారుల కోసం ప్రత్యేకంగా మార్కెట్లోకి వచ్చాయి. ఈ 'బ్యాక్ టు స్కూల్ హెయిర్ క్లిప్స్' అవేంటో చూద్దామా!

అక్షరాలు, అంకెలతో... బొమ్మలతో ఆడటంతోపాటు అక్షరాలు దిద్దే వయసులోకి అడుగుపెడుతుననవారికి ఈ హెయిర్ క్లిప్పులు ప్రత్యేకం. అక్షరాల డిజైన్తో రంగురంగుల రిబ్బన్, మధ్యలో పలకా బలపం, దానిపై ఎబిసిలుండటంతో వీటిని అలంకరించుకోవడానికి చిన్నారులు ముచ్చటపడటం ఖాయం. క్లిప్పులు మధ్యలో వారి మనసుకు నచ్చే కార్టూన్ బొమ్మ, చివరలో అలకరణగా వారి పేరు, అలాగే క్లిప్ మధ్యలో పెన్సిళ్లు, స్కూల్ బస్సువంటి బొమ్మల డిజైన్లు చిన్నారుల మనసును దోచేస్తాయి.

**బొమ్మలతో...** ఈ క్లిప్పులకు రిబ్బన్తో తయారుచేసిన అందమైన బొమ్మలు ఒద్దికగా అంటుకుని ఉంటాయి. రాకుమారి, ఫైటర్, నర్సు సహా కార్టూన్ బొమ్మలవంటి పలురకాల డిజైన్లతో ఆకర్షణీయంగా కనిపిస్తాయి. కొనిననంటికైతే బార్బీడాల్స్లాంటి ముద్దుగా చిన్నచిన్న బొమ్మలు అటాచ్ చేసి ఉండటంతో చిన్నారులు తెగ ముచ్చటపడతారు. వాటిని అలంకరించుకుని మరీ స్కూల్కు బయలుదేరతారు. చూడటానికి భలేగున్న ఈ క్లిప్పులు మీ బుజ్జాయిలకూ కావాలి కదూ..













# అనుమతి

ఆధ్యాత్మికం

**సీతాపరహరణం తర్వాత** రామలక్ష్మణులు దండకారణ్యంలో సంచరిస్తుంటే.. వాళ్లకో మనోహరమైన ప్రాంతం కనిపించింది. సీతమ్మ వారి జాడ తెలిసేవరకూ అక్కడే నివసించాలనుకున్నాడు శ్రీరాముడు. అతడి సంకల్పాన్ని బలపరిచాడు లక్ష్మణుడు. సోదరా! నాతో ఏకీభవించినందుకు సంతోషం. అయితే ఇదెవరిదో తెలుసుకోవాలి. వారి అనుమతి లేకండా ఉండటం భావ్యం కాదు కదా! కనుక చుట్టుపక్కల ఎవరైన ఉన్నారేమో చూడు, వారితో మాట్లాడుదాం అన్నాడు రాముడు. వెంటనే లక్ష్మణుడు పరిసరాలను పరిశీలిస్తూ కొంత దూరం వెళ్లగా.. ఉసిరి మారేడు చెట్ల మధ్యన శివాలయం కనిపించింది. కాని అక్కడెవరు లేదు. తిరిగొచ్చి సంగతి తెలియజేశాడు. అయితే ఈ ప్రాంతానికి పరమ శివుడే అధిపతి అయ్యాండు. అనుమతి తీసుకో లక్షణా అన్నాడు రాముడు. లక్ష్మణుడు శివాలయం వద్దకు వెళ్లి, శివుడి ఆజ్ఞకై అర్థించాడు. వెంటనే శివలింగం నుంచి ఉజ్వలంగా ఉన్న మూర్తి వెలువడి, అద్భుతంగా నృత్యం చేసి అదృశ్యమైంది. అలా ఎందుకు జరిగిందో దాని భావం ఏమిటో లక్ష్మణుడికి అర్థం కాలేదు. సోదరుడి వద్ద వచ్చి విషయం చెప్పాడు. రాముడు చిన్నగా నవ్వి. సోదరా శివుడి ఆజ్ఞ లభించింది. కుటీరం నిర్మించు అన్నారు. ఆజ్ఞ ఎప్పుడు లభించింది ఆశ్చర్యంగా అడిగాడు లక్ష్మణుడు. లక్ష్మణా మితిమీరిన స్వార్థం, జివ్హా చాపల్యం, కామ వికారాలే కష్టాలకు మూలం. వీటిని గనుక నియంనరతించుకోగలిగితే.. ఇక్కడే కాదు ఎక్కడైనా సుఖంగా జీవించవచ్చు. ఈ మూడింటినీ మనం నిగ్రహించు కోగలమని పరమశివుడు గ్రహించాడు. కనుకనే నృత్యభంగిమలో దర్శనమిచ్చి తన అంగీకారాన్ని తెలియజేశాడు అంటూ వివరించాడు శ్రీరాముడు.

# ఆర్థరైటిస్.. ఉపశమనమిలా ..

**మహిళలకు వేధించే సమస్యల్లో ఆర్థరైటిస్ ఒకటి. ఆటోఇమ్యూన్ కండిషన్ కారణంగా ఏర్పడే ఈ వ్యాధి వల్ల జాయింట్లు, ఎముకల్లో వాపులు సహా పలు సమస్యలు తలెత్తుతాయి. వాతావరన మార్పు కారణంగా ముఖ్యంగా చల్లగా ఉన్నప్పుడు ఆ సమస్య మరింత** తీవ్రమవుతుంది. అలాంటప్పుడు ఎలాంటి జీవనశైలి అనుసరించాలో నిపుణులు ఇచ్చే సలహాలివే.



**ఆహారంతో...** బ్రొకలీ, క్యాబేజీ, క్యాలీఫ్లవర్ లెట్యూస్, పాలకూర, క్యారెట్, గుమ్మడికాయ వంటి రంగురంగుల కూరగాయల్ని ఆహారంలో భాగం చేసుకోవాలి. చెర్రీ, బెర్రీ, ఆరెంజ్ ద్రాక్ష, దానిమ్మ లాంటి పళ్లూ తినాలి. వీటిలో ఉండే యాంటీ ఆక్సిడెంట్లు ఒత్తిడిని తగ్గించి శరీరంటని పిహెచ్ స్థాయుల్ని సమతుల్యం చేస్తాయి. దాంతోపాటు అవిసెగింజలు, చేపలు..వంటివాటిని ఆహారంలో భాగం చేసుకుంటే వాటిల్లోని ఫ్యాటీ ఆమ్లాలు శరీరంలోని ఇన్ఫ్లమేషన్నీ, నొప్పినీ తగ్గిస్తాయి.

**రాగి చెంబుతో....** రాత్రంతా ఈ చెంబులో ఉంచిన నీటిని రోజుకొక గ్లాసు తగాలి. దాన్లోని కాపర్ ఎముకలని దృఢపరుస్తుంది. దాంతోపాటు పాదాలను ఎప్సమ్ స్టాల్ వేసిన నీళ్లలో కాసేపు ఉంచండి. అదేవిధంగా ఈ సాల్ట్ను నీళ్లలో వేసుకుని స్నానం చేయండి. దానిలోని మెగ్నీషియంను చర్మం పీల్చుకోవడంతో నొప్పులు తగ్గుతాయి. దానివల్ల నరాల పనితీరూ మెరుగుపడుతుంది.

**మంచినిద్రతో..** సరైన నిద్ర ఎంతో అవసరం. నిద్రపోయే సమయంలో శరీరం పునరుత్తేజితం అవుతుంది. బరువూ తగ్గుతాం. మన గాఢ నిద్రలో ఉన్నప్పుడు శరీరం కణాల ఉత్పత్తికి సంబంధించిన హార్మోన్లను విడుదల చేస్తుంది. అవి దెబ్బతిన్న కణజాలాన్ని బాగుచేసి, ఇన్ఫ్లమేషన్నూ తగ్గిస్తాయి. దాంతోపాటు శరీరానికి కదలికా అవసరం. చిన్న చిన్న వ్యాయామాలు, స్ట్రెచెస్ వల్ల జాయింట్ల చుట్టూ ఉండే కండరాలు గట్టిపడతాయి. అలానే, గోరువెచ్చని నువ్వుల నూనెలను రాత్రి నిద్రపోయే ముందు నొప్పి ఉన్న భాగాల్లో మరద్న చేయండి. దానివల్ల రక్తప్రసరణ మెరుగుపడి, బిగుసుకున్న కండరాలు వదులువతాయి. వీటనిననంటితోపాటు వాపు, నొప్పులను కలిగించే ఆహారాన్నీ, ఆయా పనుల్నీ గమనించుకుని వాటికి దూరంగా ఉంటే ఈ లోనాల నుంచి ఉపశమన పొందొచ్చు.

# తరిగేద్దాం.. తేలిగ్గా !

ఞాయహారలు శరోపేసఆలు పెఉలివీ చినవీవీ కాకుండా ఒక పద్ధతిలో కొస్తే కూర చూడ్డానికి బాగుంటుంది. అలా చేయాలంటే మన కటింగ్ స్కిల్స్ బాగుండాలి. అంత తీరిక కూడా ఉండాలి. మనలో చాలా మందికి ఆఫీసు టైం అవుతోంది అనే తొందర లోనే పని చేస్తాం. అందుకే తక్కువ సమయంలో పని తేలిగ్గా అయ్యేందుకు ఉపకరించే పరికరమే ఈ రొటేటింగ్ వెజిట బుల్ కట్టర్.



క్యారట్, బీట్రూట్ వంటి ఎక్కువ సమయం పట్టే కాయగూరల్ని కూడా ఇందులో తేలిగ్గా తరిగేయొచ్చు. నాలుగు రకాల బ్లేడులు మార్చుకొనే అవకాశం ఉంది. దీన్నికున్న ప్రత్యేకమైన ఆకృతివల్ల చేతివేళ్లకి గాయం అవుతుందన్న భయం లేకుండా వేగంగా పని పూర్తిచేసుకోవచ్చు.

# వింబుల్డన్ ఛాంపియన్‌గా క్రిచికోవా



**ఢిల్లీ:** వింబుల్డన్ మహిళల సింగిల్స్ విభాగంలో కొత్త ఛాంపియన్ అవతరించింది చెక్ రిపబ్లిక్‌కు చెందిన టెన్నిస్ ప్లేయర్ బార్బరా క్రిచికోవా వింబుల్డన్-2024 టైటిల్ సాధించింది. లండన్ వేదికగా జరిగని ఫైనల్లో క్రిచికోవా ఇటలీకి చెందిన జాస్మిన్ పావోలిపై గెలుపొందింది. 6-2, 2-6, 6-4 తేడాతో జాస్మినను ఓడించి ట్రోఫీని కైవసం చేసుకుంది. ఈ మ్యాచ్‌లో తొలి సెట్‌లో పూర్తి ఆధిపత్యం కనపరచిన ప్రపంచ 31వ ర్యాంకర్ క్రిచికోవా వరల్డ్ 7వ ర్యాంకర్ జాస్మిన్‌కు చెమటలు పట్టించింది. అయితే రెండో సెట్‌లో మాత్రం క్రిచికోవాను సమర్థవంతంగా జాస్మిన్ ఎదుర్కొంది. ఈ క్రమంలో కీలకమైన మూడో సెట్‌లోనూ దూకుడుగా ఆడిన జాస్మిన్ తన ప్రత్యర్థిని ఒత్తిడిలోకి నెట్టగలిగింది. కానీ వెంటనే దాని నుండి తిరిగి కోరుకున్న క్రిచికోవా ఇక ఎంత మాత్రం ఆలస్యం చేయకుండా దూకుడును ప్రదర్శించి, జాస్మిన్‌కు మరో అవకాశం ఇవ్వకుండా దూసుకుపోయింది. కాగా 28 ఏళ్ల క్రిచికోవా 2021లో ఫ్రెంచ్ ఓపెన్ గ్రాండ్‌స్లామ్ సింగిల్స్ ట్రోఫీని గెలిచింది. మరోవైపు 28ఏళ్ల జాస్మిన్ గతనెలలోఫ్రెంచ్‌ఓపెన్ ఫైనల్లో ఇగా స్వియాటెక్ చేతిలో ఓడిరన్నరప్‌తో సరిపెట్టుకుంది. తాజాగా మహిళావింబుల్టన్ సింగిల్స్ ఫైనల్లోనూ ఆమెకు ఇలా చేదు అనుభవమే ఎదురైంది.

## ఢిల్లీ క్యాపిటల్ హెడ్ కోచ్ రికీ పాంటింగ్ ఔట్

### కొత్త కోచ్‌గా సౌరభ్ గంగూలీ!





**ఢిల్లీ:** ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్)-2025కు సంబంధించి త్వరలో మెగా వేలం జరగనున్న నేపథ్యంలో ఢిల్లీ క్యాపిటల్స్ ఫ్రాంచైజీ కీలక నిర్ణయం తీసుకుంది. ఢిల్లీ క్యాపిటల్ జట్టు హెడ్ కోచ్‌గా వ్యవహరిస్తున్న రికీ పాంటింగ్‌ను ఆ బాధ్యతల నుండి తొలగించింది. ఈ మేరకు ఢిల్లీ ఫ్రాంచైజీ ఒక ప్రకటన విడుదల చేసింది. 'ఢిల్లీ క్యాపిటల్ ఫ్రాంచైజీ 7 సీజన్ల తర్వాత రికీ పాంటింగ్‌ను వదులుకుంటుంది. పాంటింగ్‌తో జర్నీ అద్భుతం. థ్యాంక్యూ కోచ్' అంటూ ట్విట్టర్‌లో పోస్ట్ చేసింది. దీంతో ఢిల్లీతో పాంటింగ్‌కు ఉన్న అనుబంధం ముగిసినట్లయింది. కాగా 2018లో రికీ పాంటింగ్ ఢిల్లీ క్యాపిటల్స్ ఫ్రాంచైజీలో చేరాడు. అప్పటి నుండి ఢిల్లీ టీమ్‌కు హెడ్ కోచ్‌గా బాధ్యతలు స్వీకరించిన రికీ ఇండియన్ ప్రీమియర్ లీగ్-2024 వరకూ ఆ పదవిలో కొనసాగాడు. అయితే ఈ సీజన్‌లో ఢిల్లీ క్యాపిటల్స్‌ను ఛాంపియన్‌గా నిలపడంలో పాంటింగ్ విఫలమయ్యాడు. కోచ్‌గా బాధ్యతలు చేపట్టిన తొలి సీజన్‌లోనే ఢిల్లీ క్యాపిటల్ జట్టు ఆఖరి స్థానంలో నిలవగా, 2019 సంవత్సరంలో ప్లే ఆఫ్స్, 2020లో ఫైనల్‌కు చేరింది. ఆ తర్వాత 2021లో ప్లే ఆఫ్స్‌కు చేరిన ఢిల్లీ క్యాపిటల్స్ 2022, 2023, 2024 సీజన్‌లలో టాప్-4లో నిలవలేకపోయింది. కాగా ప్రస్తుతం ఢిల్లీ క్యాపిటల్స్‌కు డైరెక్టర్‌గా ఉన్న సౌరభ్ గంగూలీకి హెడ్ కోచ్ పదవి దక్కే అవకాశం ఉంది. ఈ మేరకు దీనికి సంబంధించి ఢిల్లీ క్యాపిటల్ ఫ్రాంచైజీ ఆ దిశగా ఆలోచన చేస్తున్నట్లు సమాచారం. ఈ పదవి పై సౌరభ్ కూడా ఆసక్తి కనపరుస్తున్నాడు. కొత్త కోచ్ గురించి ఫ్రాంచైజీ త్వరలోనే ఒక ప్రకటన చేయనుంది. ఈ విషయమై సౌరభ్ స్పందిస్తూ 2025 ఇండియన్ ప్రీమియర్ లీగ్ కోసం ప్లాన్ చేస్తున్నట్లు తెలిపాడు. ఈ సారి ఢిల్లీ క్యాపిటల్స్ ఛాంపియన్స్‌గా నిలవాలని కోరుకుంటున్నట్లు పేర్కొన్నాడు. భారత్‌కు చెందిన వారిని హెడ్ కోచ్‌గా నియమించాలని మేనేజ్‌మెంట్‌తో మాట్లాడతానని చెప్పాడు. ముఖ్యంగా తాను హెడ్ కోచ్ అవ్వాలని అనుకుంటున్నట్లు వెల్లడించాడు. ఈ సారి వేలంలో చురుగ్గా పాల్గొనాలని, కొత్త ప్లేయర్లను జట్టులోకి తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని గంగూలీ అభిప్రాయపడ్డాడు.

# వరల్డ్ ఛాంపియన్స్‌గా భారత్ లెజెండ్స్

### ఫైనల్లో చిత్తయిన ప్రత్యర్థి పాకిస్థాన్

### 5 వికెట్ల తేడాతో టోర్నీ కైవసం చేసుకున్న టీమిండియా



**ఢిల్లీ:** వరల్డ్‌ఛాంపియన్‌షిప్ ఆఫ్ లెజెండ్స్ టోర్నీ విజేతగా టీమిండియా నిలిచింది. ఫైనల్ మ్యాచ్‌లో చిరకాల ప్రత్యర్థి పాకిస్థాన్ ఛాపియన్స్‌పై 5 వికెట్ల తేడాతో టీమిండియా ఛాంపియన్ ఘన విజయం సాధించింది. బర్మింగ్‌హామ్‌లోని ఎడ్జ్‌బాస్టన్ క్రికెట్ గ్రౌండ్‌లో జరిగిన ఈ ఫైనల్ మ్యాచ్‌లో యువరాజ్ సింగ్ నాయకత్వంలో భారత్ ఆటగాళ్లు ఆకాశమే హద్దుగా చెలరేగిపోయారు. దాయాది పాక్‌పై భారత్ సత్తా ఏమిటో చూపించి చిత్తుగా ఓడించారు. ఈ గెలుపుతో భారత్ ఛాంపియన్స్ల ట్రోఫీపై తమ పేరును నిలబెట్టుకున్నారు. ఈ ఫైనల్ పోరులో తొలుత పాకిస్థాన్ బ్యాటింగ్ ఎంచుకుని భారత్‌కు 157 పరుగుల టార్గెట్‌ను విధించింది. టీమిండియా 19.1 ఓవర్లలో కేవలం 5 వికెట్లు కోల్పోయి ఈ లక్ష్యాన్ని అందుకుంది. ఈ ఛాంపియన్‌షిప్ ఆఫ్ లెజెండ్స్ టోర్నీలో భాగంగా లీగ్ రౌండ్‌లో పాక్ చేతిలో ఎదురైన ఓటమికి ప్రతీకారం తీర్చుకోవడంతో పాటు, ఛాంపియన్‌షిప్ టైటిల్‌ను టీమిండియా సొంతం చేసుకుంది. భారత్ తరపున అంబటి రాయుడు మెరుపు హాఫ్ సెంచరీతో మెరిశాడు. 30 బంతుల్లో 5 ఫోర్లు, 2 సిక్సర్ల సాయంతో 50 పరుగులు చేసిన రాయుడు తదుపరి ఔటయ్యాడు. రాబిన్ ఊతప్ప 10 పరుగులు చేశాడు. సురేష్ రైనా 4 పరుగులతో వెనుదిరిగాడు. గురుకీరత్ మాన్ 34 పరుగులు చేశాడు. కెప్టెన్ యువరాజ్ సింగ్, ఇర్ఫాన్ పఠాన్‌లు భారత్‌కు విజయాన్ని అందించారు. ఇర్ఫాన్ విన్నింగ్ షాట్ కొట్టాడు యువరాజ్ 15 పరుగులు, ఇర్ఫాన్ 5 పరుగులు చేశారు. ఆఖర్లో యూసుఫ్ పఠాన్ 16 బంతుల్లో 30 పరుగులు, 1 ఫోర్, 3 సిక్స్‌లతో మరోసారి కీలక ఇన్నింగ్స్ ఆడి భారత్‌ను విజయానికి చేరువ చేశాడు. పాకిస్థాన్ బౌలర్లలో అమిరాన్ యమీన్ 2 వికెట్లు తీశాడు. సయీత్ అజ్మల్, వాహబ్ రియజ్, షోయబ్ మాలిక్ తలో వికెట్ తీశారు. ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్‌గా అంబటి రాయుడు నిలవగా, ప్లేయర్ ఆఫ్ ది సిరీస్ అవార్డు యూసఫ్ పఠాన్‌ను వరించింది. కాగా అంతకు ముందు టాస్ గెలిచిన పాకిస్థాన్ బ్యాటింగ్ ప్రారంభించింది. పాక్ బ్యాటర్లలో షోయబ్ మాలిక్ అత్యధికంగా 41 పరుగులు చేసి టాప్ స్కోరర్‌గా నిలిచాడు. అతడితో పాటు, క్రమాన్ అక్మల్ 24 పరుగులు, మక్సూద్ 21 పరుగులతో రాణించారు. ఇక మిస్బా ఉల్ హక్ 18 పరుగులు, సోహైల్ తన్వీర్ 19 పరుగులు, షర్జీల్ ఖాన్ 12 పరుగులు చేశారు. దీంతో పాకిస్థాన్ నిర్ణీత 20 ఓవర్లలో 6 వికెట్ల నష్టానికి 156 పరుగులు చేసింది. భారత్ తరపున అనురీత్ సింగ్ 3 వికెట్లు తీశాడు. అలాగే ఆర్ వినయ్ కుమార్, నేగి, ఇర్ఫాన్ పఠాన్ చెరో వికెట్ తీశారు.

## చెస్ ఒలింపియాడ్‌లో గ్రాండ్ మాస్టర్ అర్జున్

ఢిల్లీ: ప్రతిష్టాత్మక చెస్ ఒలింపియాడ్‌లో భారత్ యువ గ్రాండ్ మాస్టర్ ఇరిగేసి అర్జున్ పోటీ పడనున్నాడు. సెప్టెంబరులో హంగేరీలోని బుడాపెస్ట్‌లో జరిగే ఈ టోర్నీలో పోటీపడే భారత్ పురుషుల, మహిళల జట్లు ఖరారయ్యాయి. దీనికి సంబంధించి ఆల్ ఇండియా చెస్ ఫెడరేషన్ (ఏఐసీఎఫ్) చెస్ ఒలింపియాడ్‌లో పోటీ పడే ప్లేయర్లను ప్రకటించింది. పురుషుల విభాగంలో ఇరిగేసి అర్జున్‌తో పాటు, హరికృష్ణ, గుకేశ్, ప్రజ్ఞానంద, విదిత్ సంతోష్ ఉన్నారు.

## తుదిపోరులోనూ భారత్ భేరి

### 42 పరుగుల తేడాతో జింబాబ్వే ఓటమి

### 4-1తో ముగిసిన టీమిండియా పర్యటన



**ఢిల్లీ:** టీ 20 సిరీస్‌ను కైవసం చేసుకుని 5వ, చివరి మ్యాచ్‌లోనూ భారత్ జట్టు పంజా విసిరింది. నామమాత్రమైన ఈ మ్యాచ్‌లో అతిధ్య జట్టుపై 42 పరుగుల తేడాతో జయభేరి మోగించింది. మొత్తంగా జింబాబ్వేపై 4-1తో దిగ్విజయంగా టీ 20 టోర్నీని టీమిండియా ముగించింది. భారత్ బౌలర్ ముకేశ్ కుమార్ (4/22) విజృంభణకు జింబాబ్వే బ్యాటర్లు విలవిల్లాడారు. భారత్ నిర్దేశించిన 168 పరుగుల లక్ష్య ఛేదనలో జింబాబ్వే జట్టు 18.3 ఓవర్లలో 125 పరుగులకే ఆలౌట్ అయింది. టాస్ ఓడి తొలుత బ్యాటింగ్ ప్రారంభించిన టీమిండియాను జింబాబ్వే కెప్టెన్ సికిందర్ రజా ఆదిలోనే దెబ్బకొట్టాడు. గత మ్యాచ్ హీరో యశస్వీ జైస్వాల్‌ను 12 పరుగుల వద్ద బౌల్డ్ చేసి అతిధ్య జట్టుకు బ్రేక్ ఇచ్చాడు. దాంతో శుభమన్ గిల్ 13 పరుగులు, ఆ తర్వాత వచ్చిన అభిషేక్ శర్మ 14 పరుగులతో ఇన్నింగ్స్ నిర్మించే ప్రయత్నం చేసినా ఫలించ లేదు. ముబర్‌బని ఓవర్లో అభిషేక్ ఔటైన కాసేపటికే గిల్‌ను గరవ బోల్తా కొట్టించాడు. దాంతో 40 పరుగులకే 3 కీలక వికెట్లు పడిన దశలో సంజు శాంసన్ పట్టుదలగా ఆడాడు. టాపార్డర్ విఫమైనా సంజూ శాంసన్ 58 పరుగులతో హాఫ్ సెంచరీ చేసి ఆదుకున్నాడు. పవర్ ప్లేలోనే కష్టాల్లో పడిన జట్టును రియాన్ పరాగ్ 22 పరుగులతో కలిసి వికెట్ల పతనాన్ని అడ్డుకుని స్కోర్ బోర్డును ఉరికించాడు. నాలుగో వికెట్‌కు పరాగ్‌తో కలిసి 65 పరుగులు జోడించి జట్టు స్కోర్‌ను 100 పరుగులు దాటించాడు. హాఫ్ సెంచరీ కొట్టాక భారీ షాట్ ఆడబోయిన శాంసన్ ఔటైనా అఖర్లో శివం దూబే 26 పరుగుల మెరుపు ఇన్నింగ్స్‌తో విరుచుకుపడ్డాడు. గరవ వేసిన 19వ ఓవర్లో వరుసగా 4, 6, 4 కొట్టాడు. చివరి ఓవర్లో దూబే రనౌట్ అయ్యాక రింకూ సింగ్ 11 పరుగులతో నాటౌట్‌గా సిక్సర్, ఫోర్ బాదడంతో భారత్ నిర్ణీత ఓవర్లలో 6 వికెట్ల నష్టానికి 167 పరుగులు చేసింది. దీంతో 168 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన జింబాబ్వే ఏ దశలోనూ గెలుపు దిశగా సాగలేకపోయింది. తొలి ఓవర్‌లోనే వికెట్ కోల్పోయిన ఆ జట్టు క్రమ అంతరాల్లో వికెట్లు కోల్పోయి భారత్ నిర్దేశించిన స్కోరును అధిగమించ లేకపోయింది. జింబాబ్వే ఇన్నింగ్స్‌లో డియాన్ మయర్స్ టాప్ స్కోరర్ కాగా, మరుమణి, బ్రియాన్ బెన్నెట్, ఫరక్ అక్రమమ్ మాత్రమ రెండంకెల స్కోరు చేయగలిగారు. డియాన్ మయర్స్ 34 పరుగులు, తడివనశె మరుమని 27 పరుగులతో పోరాడినా మిగిలిన బ్యాటర్లు చేతెలెత్తేయడంతో అతిధ్య జట్టు ఓటమి నుండి తప్పించుకోలేకపోయింది. భారత్ బౌలర్లలో ముకేశ్‌తో పాటు శివమ్ దూబే, (4-0-25-2), తుషార్ దేశ్‌పాండే (3-0-26-1), వాషింగ్టన్ సుందర్ (2-0-7-1), అభిషేక్ శర్మ (3-0-20-1) వికెట్లు పడగొట్టారు.

# బీమా రంగానికి భారీ రాయితీలు!

**న్యూఢిల్లీ, జులై 14:** కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ జులై 23న పార్లమెంట్‌లో బడ్జెట్‌ను ప్రవేశపెట్టనున్నారు. దీని కోసం దేశంలో ప్రజలందరూ ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. బడ్జెట్‌లో లభించే రాయితీలు, మినహాయింపులు, ప్రోత్సాహకాలపై లెక్కలు వేసుకుంటున్నారు. బీమా రంగ నిపుణులు కూడా బడ్జెట్‌పై ఎన్నో ఆశలు పెట్టుకున్నారు. బీమా రంగానికి ఇచ్చే రాయితీల కోసం ఎదురు చూస్తున్నారు. జీవిత బీమాపై జిఎస్‌టి తగ్గించడం, ఆరోగ్య పథకాలపై పన్ను మినహాయింపు కోసం బీమా రంగ నిపుణులు ఎదురు చూస్తున్నారు. దీనివల్ల



దేశంలో బీమా రంగం మరింత ముందుకు వెళ్లడంతో పాటు ప్రజలకు ఆరోగ్య సంరక్షణ లభిస్తుందని చెబుతున్నారు. బీమా ఉత్పత్తులను మరింత ఆకర్షణీయంగా, విస్తృతంగా ప్రజలకు అందుబాటులోకి వస్తాయని, అనేక ప్రయోజనాలు కలుగుతాయని వివరిస్తున్నారు. దేశంలో బీమా రంగం ఇటీవల క్రమంగా ముందుకు సాగుతోంది. ఆరోగ్యంపై ప్రజలు అనేక జాగ్రత్తలు తీసుకోవడం వల్ల బీమా పాలసీలకు ఆదరణ కూడా పెరిగింది. గతంలో పట్టణలు, నగరవాసులకే వీటిపై అవగాహన ఉండేది. ఇప్పుడు గ్రామీణులు కూడా పాలసీలు కడుతున్నారు. కేంద్ర బడ్జెట్లో బీమారంగానికి ప్రోత్సాహకాలు పెంచితే మరింత ఊతం లభిస్తుందని ఆ రంగ నిపుణులు భావిస్తున్నారు. కేంద్రబడ్జెట్‌లో తాము ఆశిస్తున్న ప్రయోజనాలను దేశంలోని ప్రముఖ బీమా సంస్థల నిపుణులు తెలిపారు. ఆరోగ్య బీమాకు జిఎస్‌టి తగ్గించడం వారి ప్రధాన అంచనాలలో ఒకటి. అలాగే ప్రజలు, వారిపై ఆధారపడిన వారికి, సీనియర్ సిటిజన్లలైన తల్లిదండ్రులకు చెల్లించే ఆరోగ్య బీమా ప్రీమియాల కోసం సెక్షన్ 80డి కింద మినహాయింపు పరిమితి పెరుగుదల ఆశిస్తున్నారు. యూనియన్ బడ్జెట్‌లో రిస్క్ మేనేజ్‌మెంట్, రక్షణకు ప్రాధాన్యత ఇవ్వడం ద్వారా స్థిరమైన అభివృద్ధి లక్ష్యాలను ప్రోత్సహించే అవకాశం ఉందన్నారు. ఆరోగ్య బీమా ప్రీమియాలపై పన్ను మినహాయింపు గరిష్ట పరిమితిని రూ.75 వేలకు పెంచారు. ఎలక్ట్రిక్ వాహనాలపై బీమా కోసం ఆర్థిక మద్దతు, పన్ను ప్రయోజనాలను కల్పించాలి. సైబర్ రిస్క్, డేటా ఉల్లంఘనలను తట్టుకునే సామర్థ్యాన్ని పెంపొందించడానికి సైబర్ బీమా కోసం, అలాగే చిన్న, మధ్య తరహా వ్యాపారాలకు పన్ను ప్రయోజనాలను అందించాలి. కార్మికుల ఆరోగ్య రక్షణలో భాగంగా వారికి ఆరోగ్య బీమాలను ఆయా యజమానులు తప్పనిసరిగా చేయించాలి. జీవితబీమా ఉత్పత్తులపై జిఎస్‌టిని తగ్గించాలి. జీవిత బీమా యాన్యుటీ, పెన్షన్ ఉత్పత్తులను నేషనల్ పెన్షన్ స్కీమ్‌తో అనుసంధానం చేయాలి. అధిక విలువ కలిగిన సాంప్రదాయ జీవిత బీమా ప్లాన్‌లకు దీర్ఘకాలిక మూలధనం లాభం పన్ను విధానాన్ని ప్రవేశపెట్టాలి. బీమా ఉత్పత్తుల స్థోమత, యాక్సెసిబిలిటీని పెంపొందించే కార్యక్రమాలుచేపట్టాలి. పన్ను ప్రోత్సాహకాలను పెంచడం వల్ల ఎక్కువ మంది బీమా చేయించుకునే అవకాశం కలుగుతుంది.

## రెండు మూడేళ్లలో 10 లక్షల కొలువులు!

**న్యూఢిల్లీ, జులై 14:** భారతదేశ సాంకేతిక రంగంలో రానున్న 2-3 యేళ్లకుగాను 10 లక్షల మంది టెక్నాలజీ ఇంజినీర్ల అవసరం ఉందని నేషనల్ అసోసియేషన్ ఆఫ్ సాఫ్ట్‌వేర్ అండ్ సర్వీస్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ అంచనా వేశారు. విద్యార్థుల్లో కంపెనీలకు అవసరమయ్యే నైపుణ్యాలను పెంచితే తప్పా ఈ డిమాండ్‌ను పూడ్చలేమని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా సంగీతా గుప్తా మాట్లాడుతూ, రాబోయే 2-3 యేళ్లలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్‌తోపాటు ఇతర రంగాల్లో అధునాతన నైపుణ్యాలు కలిగిన దాదాపు 10 లక్షల మంది టెక్ ఇంజినీర్ల అవస రం ఉంది. దురదృష్టవశాత్తు కళా శాలలు విద్యార్థులకు తగినంత ప్రాక్టికల్ నైపుణ్యాలను అందించడం లేదు. దేశవ్యాప్తంగా నెలకొనే ఇంజినీర్ల కొరతను తీర్చాలంటే విద్యార్థుల్లో పెంపొందించేలాప్రభుత్వం శిక్షణ అందించాలి. ఏఐ, బిగ్ డేటా అనలిటిక్స్, సైబర్-సెక్యూరిటీ వంటి రంగాల్లో భారీ ఉద్యోగాలు రానున్నా యి. ప్రస్తుతం ఆయా రంగాల్లో పని చేస్తున్నవారు కూడా అధునాతన నైపుణ్యాలు పెంచుకోవాలి. వేగంగా మారుతున్న డిజిటల్ టెక్నాలజీలో కొలువులు సాధించాలంటే నిత్యం కొత్త సాంకేతికతనే నేర్చుకోవాల్సిందేనని చెప్పారు. కంపెనీ అవసరాలకు తగిన నైపుణ్యాలు లేకపోవడం వల్ల 80వేల ఉద్యోగాలను భర్తీ చేయలేకపోయామని గతనెలలో టిసిఎస్ తెలిపింది. మార్చితో ముగిసిన ఆర్థిక సంవత్సరంలో ఏఐపై శిక్షణ పొందిన ఉద్యోగుల సంఖ్యను కూడా రెట్టింపు చేసినట్లు చెప్పింది. ప్రముఖ ఇంజినీరింగ్, నిర్మాణ సంస్థగా పేరున్న లార్సెన్ అండ్ టూబ్రో లిమిటెడ్ జూన్‌లో తమ ఐటి, ఐటి ఆధారిత సేవల యూనిట్‌లో 20వేల ఇంజినీర్ల కొరత ఉందని పేర్కొంది. 2028లో డిజిటల్ నైపుణ్యాలకు సంబంధించిన డిమాండ్ సరఫరా అంతరం 25శాతం నుంచి 29శాతానికి పెరుగుతుందని నాస్కామ్ అంచనా వేసింది. మార్కెట్లో ఉద్యోగ ఖాళీలు ఉన్నప్పటికీ సరైన నైపుణ్యాలు లేక కంపెనీలు కొంత ఇబ్బందులు పడుతున్నట్లు తెలుస్తోంది. దేశ టెక్నాలజీ రంగ ఆర్థిక వ్యవస్థ 250 బిలియన్ డాలర్లుగా ఉంటుందని అంచనా. ప్రస్తుతం ఈ రంగంలో దాదాపు 5.4 మిలియన్ల మంది ప్రత్యక్షంగా, పరోక్షంగా ఉపాధి పొందుతున్నారు. దేశ స్థూల జాతీయోత్పత్తిలో టెక్నాలజీ సేవలు 7.5శాతంగా నమోదవుతున్నాయి.






# వాణిజ్యం

## బ్యాంకులో డబ్బులేకున్నా యుపిఐ చెల్లింపులు!

**ముంబై, జులై 14:** దేశంలో యుపిఐ చెల్లింపుల విధానం ఎంత వేగంగా వృద్ధి చెందిందో మనం దరికీ తెలిసిందే. ఇప్పటి వరకు బ్యాంకు ఖాతాలో డబ్బులు ఉంటేనే యుపిఐ చెల్లింపులు చేసేందుకు వీలు ఉండేది. అయితే త్వరలో డబ్బులు లేకున్నా చెల్లింపులు చేయడానికి అవకాశం రాబోతోంది. రానున్న రోజుల్లో యూజర్లు తమ బ్యాంకు ఖాతాలో డబ్బు లేకపోయినా సులభంగా యుపిఐచెల్లింపులు చేయగలుగుతారు. యుపిఐ ఉపయోగించే కస్టమర్ల కోసం నేషనల్ పేమెంట్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా త్వరలో క్రెడిట్ లైన్ సౌకర్యాన్ని ప్రారంభించబోతోంది. వాస్తవానికి యుపిఐపై క్రెడిట్ లైన్ 9నెలల క్రితమే ప్రకటించబడింది. ఈ సదుపాయం ప్రారంభించిన తర్వాత వినియోగదారుల యుపిఐ ఖాతా క్రెడిట్ కార్డు లాగా పని చేస్తుంది. వాస్తవానికి యుపిఐపై క్రెడిట్ లైన్ అనేది బ్యాంకు ఖాతాలను ఉపయోగించే కస్టమర్‌ను ముందస్తుగా ఆమోదించ బడిన రుణం. ప్రతి కస్టమర్ తన సిబిల్ స్కోర్ ప్రకారం క్రెడిట్ లైన్ పొందుతారని కార్పొరేషన్ చెబుతోంది. దీని ద్వారా బిజినెస్ ఖాతాలకు మాత్రమే చెల్లింపులు చేయడం కుదురుతుంది. అయితే ఈ క్రెడిట్ లైన్ వినియోగించుకున్నందుకు బ్యాంకులు నిర్దిష్ట వడ్డీని వసూలు చేస్తాయి. ఈ విషయమై ఇప్పటికే పలు ప్రైవేట్, ప్రభుత్వ బ్యాంకులతో కార్పొరేషన్ చర్చలు జరిపింది. ఇప్పటివరకు ఐసిఐసిఐ బ్యాంకు, హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు, పంజాబ్ నేషనల్ బ్యాంకు, ఇండియన్ బ్యాంకు, యాక్సిస్ బ్యాంకు చేరడానికి అంగీకరించాయి. ఈ సౌకర్యం వినియోగదారులకే కాకుండా దుకాణదారులకు కూడా ప్రయోజనం చేకూరుస్తుంది. ప్రస్తుతం క్రెడిట్ కార్డు ద్వారా రూ.2వేల కంటే ఎక్కువ చెల్లింపు చేస్తే దుకాణదారులు దాదాపు రెండు శాతం ఛార్జీని చెల్లించాలి. యుపిఐలో క్రెడిట్ లైన్ పొందిన తర్వాత అటువంటి ఫీజులు చెల్లించాల్సిన అవసరం





ఉండదని తెలుస్తోంది. క్రెడిట్‌కార్డు ద్వారా రూపే కార్డుయూజర్లు తన బిల్లింగ్ సైకిల్ కాలంలో చేసే చెల్లింపులకు ఎలాంటి వడ్డీని చెల్లించనక్కర్లేదని మనందరికీ తెలిసిందే. అయితే యుపిఐ క్రెడిట్ సింపుల్‌గా చెప్పాలంటే ఇది ఓవర్ డ్రాఫ్ట్ సౌకర్యం లాగా పని చేస్తుంది.

## సిఎఫ్ఒను మార్చేసిన ఫండ్స్

**ముంబై, జులై 14:** ఇటీవలి కాలంలో మార్కెట్ రెగ్యులేటర్ సెబి ప్రముఖ ఫండ్ హౌస్ క్వాంట్ మ్యూచువల్ ఫండ్ కార్యాలయాల్లో ఫ్రంట్ రన్నింగ్ ఆరోపణలతో సోదాలు చేపట్టడం మార్కెట్లో పెద్ద కుదుపుకు దారి తీసిన విషయం విదితమే. ఈ క్రమంలో కంపెనీ తాజాగా కొన్ని చర్యలకు దిగింది. కేపిటల్ మార్కెట్ రెగ్యులేటర్ సెబి క్వాంట్ మ్యూచువల్ ఫండ్‌పై అనుమానిత ఫ్రంట్ రన్నింగ్‌పై సెర్చ్ అండ్ సీజర్ ఆపరేషన్ నిర్వహించిందని జూన్23న తర్వాత గార్డు మార్పు జరిగింది. మునుపటి సిఎఫ్ఒ రాజీనామా చేసిన ఫిబ్రవరి 2024 నుంచి కొత్త సిఎఫ్ఒ నియామకం పనిలో కంపెనీ ఉన్నట్లు సిఇఒ, వ్యవస్థాపకుడు సందీప్‌టాండన్ వెల్లడించారు. మాజీ సిఎఫ్ఒ హర్షల్ పటేల్ జనవరి 2024లో రాజీనామా చేసి, మే 19న తన చివరి రోజున పనిచేశారని కంపెనీ పేర్కొంది. కొత్త సిఎఫ్ఒ జూన్10న కంపెనీలో చేరగా, జులై 1న బోర్డు సమావేశం తర్వాత సిఎఫ్ఒగా నియమితులయ్యారు. పటేల్ 2015లో ఆర్టికల్‌షిప్ పూర్తి చేసిన తర్వాత 2016లో క్వాంట్ మ్యూచువల్ ఫండ్‌లో చేరారు. గత 8యేళ్లలో ఆయన ప్రయాణాన్ని పరిశీలిస్తే, 2016లో ఫైనాన్స్ అండ్ అకౌంట్స్ ఎగ్జిక్యూటివ్‌గా ప్రయాణాన్ని ప్రారంభించి, ఫైనాన్స్‌అండ్ అకౌంట్స్ కోసం మేనేజర్, సీనియర్‌మేనేజర్‌గా పదోన్నతులు పొందుతూ ప్రస్తుత స్థాయికి చేరుకున్నారు. అయితే గతనెలలో అనుమానాస్పద ఫ్రంట్ రన్నింగ్ మధ్య క్వాంట్ మ్యూచువల్ ఫండ్‌పై సెర్చ్ అండ్ సీజర్ ఆపరేషన్‌ను సెబి నిర్వహించినట్లు తెలియడం చాలామంది ఇన్వెస్టర్లు తమ డబ్బును విత్‌డ్రాచేసుకున్న విషయంవిదితమే. కంపెనీ ప్రస్తుతం దేశంలో అత్యంతవేగంగా అభివృద్ధి చెందుతున్న అసెట్ మేనేజ్‌మెంట్ కంపెనీ అయిన క్వాంట్ మ్యూచువల్ ఫండ్ ఒక ఇ-మెయిల్ ఎఫ్ఎక్యూలో డేటాను సేకరించి విశ్లేషించడానికి రెగ్యులేటర్ ద్వారా సెబి దర్యాప్తు ఒక సాధారణ ప్రక్రియ అని పేర్కొంది.

## ఖాతాదారుల భద్రతకు 'సేఫ్టీ రింగ్'..

**ముంబై, జులై 14:** పెరుగుతున్న సైబర్ మోసాల నుంచి రక్షణకోసం ప్రభుత్వ యాజమాన్యంలోని పంజాబ్ నేషనల్ బ్యాంకు ఇటీవల తన ఇంటర్నెట్ బ్యాంకింగ్ సిస్టమ్, మొబైల్ బ్యాంకింగ్ సిస్టమ్‌లో కొత్త భద్రతా ఫీచర్ 'సేఫ్టీ రింగ్'ని ప్రవేశపెట్టింది. మోసగాళ్లు అనధికారికంగా యాక్సెస్ చేసే సంభావ్య నష్టాలను తగ్గించడానికి ఈ మెకానిజం అదనపు భద్రతను అందిస్తుందని పిఎన్‌బి ఒక ప్రకటనలో తెలిపింది. సేఫ్టీ రింగ్ అనేది ఐచ్ఛిక ఫీచర్. ఇది ఆన్‌లైన్ మూసివేతపై టర్మ్ డిపాజిట్లకు సంబంధించిన రోజువారీ లావాదేవీల పరిమితిని సెట్ చేయడానికి కస్టమర్‌లను అనుమతిస్తుంది. సెట్ పరిమితి మొత్తం వరకు టీడీలపై ఓవర్‌డ్రాఫ్ట్ సౌకర్యాన్ని పొందుతుంది. కస్టమర్ నిర్ణయించిన పరిమితి కన్సాలిడేటెడ్ డిజిటల్ ఛానెల్‌ల పరిమితిగా ఉండాలి. దాని వరకు కస్టమర్ టీడీని మూసివేయవచ్చు. లేదా టీడీలో ఓవర్‌డ్రాఫ్ట్ సదుపాయాన్ని పొందవచ్చు. సెట్ చేసిన తర్వాత భద్రతా ఫీచర్ 'సేఫ్టీ రింగ్' ఏ డిజిటల్ ఛానెల్‌ల ద్వారా కస్టమర్ నిర్వచించిన పరిమితిని





మించి టీడీని మూసివేయడం, ఉపసంహరించుకోవడం, రుణాల కోసం (ఓవర్‌డ్రాఫ్ట్) ఉపయోగించడం కుదరదు. అదేవిధంగా ఇటీవల ప్రైవేట్ రుణదాత ఐసిఐసిఐ బ్యాంకు తన కస్టమర్లు ఫోన్ లేదా ఇ-మెయిల్ ద్వారా కస్టమర్ కేర్ ఎగ్జిక్యూటివ్ నుంచి సహాయం తీసుకోకుండా తక్షణమే బహుళ బ్యాంకింగ్ సేవలను లాక్/అన్‌లాక్ చేయడానికి వీలుగా 'స్మార్ట్‌లాక్' అనే ప్రత్యేకమైన భద్రతా చర్యను ప్రారంభించినట్లు ప్రకటించింది. ఈ ఫీచర్ ఐ మొబైల్ పేలో అందుబాటులో ఉంది. ఇది ఇంటర్నెట్ బ్యాంకింగ్, యుపిఐ, క్రెడిట్, డెబిట్ కార్డులకు యాక్సెస్‌ను లాక్/అన్‌లాక్ చేయడానికి వినియోగదారులకు అధికారం ఇస్తుంది. కేవలం ఒక బటన్‌పై క్లిక్ చేయడం ద్వారా వారి భద్రతను నిర్ధారిస్తుంది. స్మార్ట్ లాక్ కస్టమర్‌లు మొత్తం ఐమొబైల్ పేలాక్/అన్‌లాక్ చేయడానికి కూడా అనుమతిస్తుంది.

Printed and Published by GireeshSanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *DamerlaSai Baba, *responsible for selection of news under the PRB Act. Regd.: No.HSD/337/21-22 Air Surcharge: Delhi : 40 Ps.